ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

22-3-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 51 పేజీలు: 10+4 వెల: 6.50

తొమ్మిది మందితో బిజెపి మూడో జాబితా 2లో

ఈసారి అమర్‌నాథ్ యాత్ర 45 రోజులే 5లో



## 'లిక్కర్‌స్కాం' ప్రకంపనలు:
# ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అరెస్టు

### రాజధానిలో టెన్షన్.. టెన్షన్

రెండున్నరగంటలపాటు విచారణ అనంతరం అదుపులోకి తీసుకున్న ఇడి

రేపు కోర్టులో హాజరుపరచనున్న అధికారులు

లిక్కర్ వ్యాపారులకు అనుకూలమైన పాలసీ తయారుచేసినట్లు కేజ్రీవాల్‌పై ఆరోపణ

కేసులో ఇప్పటికే సిసోసిడియా, కవిత సహా పలువురి అరెస్టు

**న్యూఢిల్లీ, మార్చి 21:** మద్యంపాలసీ కేసులో ఇప్పటివరకూ తొమ్మిదిసార్లు సమన్లు అందుకున్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్‌ను ఎట్టకేలకు ఈడీ అధికారులు అరెస్టుచేసారు. గురువారం మధ్యాహ్నామే సెర్చ్‌వారంట్‌తో కేజ్రీవాల్ నివాసానికి చేరుకున్న ఈడీ అధికారులు కేజ్రీవాల్ ఆయనసతీమణి ఫోన్లను స్వాధీనంచేసకుని మొత్తం సోదాలు నిర్వహించారు. రెండున్నర గంటలపాటు విచారించిన తర్వాత కేజ్రీవాల్‌ను అరెస్టుచేస్తున్నట్లుప్రకటించారు. దేశ చరిత్రలో సిట్టింగ్ ముఖ్యమంత్రుల్లో రెండో సీఎంను అరెస్టుచేసారు. అయితే ఆమ్ ఆద్మీపార్టీ మాత్రం కేజ్రీవాల్ ముఖ్యమంత్రిగాకొనసాగుతారని ప్రకటించింది. అంతకుముందు ఢిల్లీ హైకోర్టులో దాఖలుచేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. కేసు పురోగతిలో ఉన్నందున ఈ దశలో రక్షణ ఇవ్వడం వీలుపడదని పేర్కొంటూ కేజ్రీవాల్‌పిటిషన్‌ను తిరస్కరించింది. వెంటనే సుప్రీంకోర్టులో హైకోర్టు ఉత్తర్వులను సవాల్‌చేసినప్పటికీ కేజ్రీవాల్‌కు ఊరటలభించలేదు. ఈలోపే సెర్చ్‌వారంట్‌తో సీఎం నివాసానికి చేరుకున్న ఈడీ అధికారులు పటిష్టమైన బందోబస్తుమధ్య >>2



**న్యూఢిల్లీ,మార్చి 21:** ఢిల్లీ లిక్కర్‌పాలసీలో అవకతవకలు, అవినీతికి కుట్రదారు ఢిల్లీముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీపార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అని ఈడీ అధికారులు ప్రకటించారు. బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఆప్ నాయకులు మనీష్ సిసోడియా, సంజయమ్‌సింగ్ వంటివారితో కేజ్రీవాల్ >>2

### లిక్కర్‌పాలసీలో కుట్రదారు కేజ్రీవాల్: ఇడి



మల్లు రవి, దానం నాగేందర్, సునీతా మహేందర్‌రెడ్డి, రంజిత్‌రెడ్డి, గడ్డం వంశీ

## కాంగ్రెస్ అభ్యర్థులు మరో
# ఐదుగురు

**నాగర్‌కర్నూల్:** మల్లురవి, **సికింద్రాబాద్:** దానం నాగేందర్, **మల్కాజ్‌గిరి:** సునీతా మహేందర్‌రెడ్డి, **చేవెళ్ల:** రంజిత్‌రెడ్డి, **పెద్దపల్లి:** గడ్డం వంశీ

ఖమ్మంపై దీపాదాస్‌తో ముగ్గురు మంత్రుల చర్చలు

57 మందితో ఎఐసిసి మూడో జాబితా విడుదల

బ్యాంకు అకౌంట్ల సీజ్‌తో జాబితా ప్రకటనకు జాప్యం

**హైదరాబాద్, మార్చి21,ప్రభాతవార్త:** ఏఐసిసి ఎట్టకేలకు లోక్‌సభ ఎన్నికల బరిలో నిలిపే అభ్యర్థుల మూడో జాబితాను గురువారం రాత్రి57 మందితో విడుదల చేసింది. తెలంగాణకు చెందిన ఐదులోక్‌సభ నియోజకవర్గాల నుంచి ఎన్నికల బరిలోనిలిపే అభ్యర్థుల పేర్లను కూడా ప్రకటించింది. ఐదుగురితో ఏర్చికూర్చిన తెలంగాణ రెండో జాబితాలో పెద్దపల్లి గడ్డం వంశీ, సికిందరాబాద్ దానం నాగేందర్,నాగర్‌కర్నూల్ మల్లురవి, చేవెళ్ళ రంజిత్‌రెడద్డి, మల్కాజ్‌నుంచి సునీత మహేందర్‌రెడ్డి పేర్లు ప్రకటించారు. లోక్‌సభ ఎన్నికలో బరిలో నిలిపే కాంగ్రెస్ అభ్యర్థుల మూడో జాబితా ప్రకట నకు అన్ని అండ్డంకులు ఏర్పడుతున్నాయి. తెలంగాణ నుంచి లోక్‌సభ >>2

## మల్కాజిగిరిపై కాంగ్రెస్
# జెండా ఎగరాల్సిందే!

రాష్ట్రమంతా అనుసరించేలా ప్రచారం

నియోజకవర్గ నేతలతో సిఎం రేవంత్ సమీక్ష


**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి21:** ఎట్టి పరిస్థితుల్లో మల్కాజిగిరి పార్లమెంట్‌లో కాంగ్రెస్ జెండా ఎగరాల్సిందేనని కార్యకర్తలకు తెలంగాణ పిసిసి అధ్యక్షుడు,ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. తాను సిఎం కుర్చీలో కూర్చోవడానికి మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలే కారణమని స్పష్టం చేశారు. నాడు కొందరు నాయకులు అమ్ముడుపోయినా కార్యకర్తలు భుజాలపై జెండా మోసీ తనను ఎంపీగా గెలిపించి ఢిల్లీకి పంపించారని గుర్తు చేశారు. మల్కాజ్‌గిరి నేతలతో సిఎం రేవంత్‌రెడ్డి గురువారం జూబ్లిహిల్స్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద పార్లమెంట్ స్థానం మల్కాజిగిరి, నాటి గెలుపు ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగేలా చేసిందన్నారు. 2,964 బూత్‌లలో ప్రతీ బూత్‌లో ఒక సైనికుడిగా కార్యకర్తలు పనిచేశారని పేర్కొన్నారు. దేశంలోనే అతిపెద్ద లోక్‌సభ స్థానం మల్కాజిగిరి అని..మల్కాజిగిరి గెలుపు తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగేలా చేసిందని తెలిపారు. కెసిఆర్ పతనం 2019లో మల్కాజిగిరి పార్లమెంట్‌నుంచే మొదలైందని, తెలంగాణ రాష్ట్రమంతా కాంగ్రెస్ గాలి వీచినా మల్కాజిగిరిలో పరిధిలో మాత్రం ఆశించిన ఫలితాలు రాలేదని గుర్తు చేశారు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కనీసం నాలుగు స్థానాలు గెలిస్తే అభివృద్ధి చేసేందుకు >>2



గురువారం మల్కాజ్‌గిరి నియోజకవర్గంపై నిర్వహించిన సమీక్షలో మాట్లాడుతున్న సిఎం రేవంత్

## 'వికసిత్ భారత్' మెసేజ్‌లు ఆపేయండి: ఇసి

**న్యూఢిల్లీ, మార్చి 21:** లోక్‌సభ ఎన్నికల ముందు కేంద్ర ప్రభుత్వానికి భారత ఎన్నికల సంఘం షాక్ ఇచ్చింది. వికసిత్ భారత్ పేరుతో బిజెపి ప్రభుత్వం నిర్వహిసునతన్న క్యాంపెయిన్ వెంటనేనిలిపివేయాలని ఇసి ఆదేశాలిచ్చింది.ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో పౌరుల వాట్సాప్‌కు వికసిత్ భారత్ మెసేజ్‌లు పంపడం తక్షణమే ఆపేయాలని కేంద్రఐటి శాఖకు ఇసినోటీసులు జారీ చేసింది. ఇకనుంచి ఎలాంటి మెసేజ్‌లు డెలివరీ చేయవద్దని ఆదేశించింది. అయితే కోడ్‌అమల్లోకి వచ్చినప్పటికీ కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాల సందేశాలు పౌరుల ఫోన్‌లకు వస్తుండటంతో అనేక ఫిర్యాదులు అందినట్లు ఇసి పేర్కొంది. తమకు వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. ఇసి ఆదేశాలపైస్పందించిన ఐటిశాఖ ఎన్నికలకోడ్‌కు ముందుగానేమెసేజ్‌లు పంపినప్పటికీ వాటిలో కొన్నినెట్‌వర్క్ కారణంగా ఆలస్యంగాడెలివరీ అవుతున్నట్లు తెలిపింది. కాగా వచ్చే లోక్‌సభ ఎన్నికలకు ఇసి షెడ్యూల్ ప్రకటించడంతో మార్చి 17 నుంచి దేశవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది.






ఉన్నతాధికారులతో గురువారం సమీక్ష చేస్తున్న సిఎస్ శాంతి కుమారి

# రూ.10 కోట్లు సీజ్

రాష్ట్రమంతా విస్తృత తనిఖీలు

50 లక్షల విలువైన మద్యం స్వాధీనం

పకడ్బందీగా నియమావళి అమలు

సిఎస్ శాంతికుమారి ఉన్నత స్థాయి సమీక్ష

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి21:** లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి సమర్థవంతంగా అమలు చేయడానికి వివిధ శాఖలు సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుపై గురువారం సచివాలయంలో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. పోలీస్,ఎక్సైజ్,వాణిజ్య పన్నులు, అటవీ, రెవెన్యూ,రవాణా తదితర శాఖల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఏ విధంగానైతే పని చేశారో అదే స్ఫూర్తితో రానున్న లోక్‌సభ ఎన్నికల నిర్వహణలోనూ మరింత సమర్థవంతంగా పని చేయాలని సూచించారు. రాష్ట్రంలో సరిహద్దు రాష్ట్రాలైన మహారాష్ట్ర,కర్ణాటక,ఆంధ్రప్రదేశ్,చత్తీస్‌గఢ్ సరిహద్దులలో ప్రత్యేకంగా చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. చెక్‌పోస్టుల వద్ద పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల నిర్వహణ, ప్రవర్తనా నియమావళి అమలుపై అన్ని ప్రధాన శాఖల్లో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేశామని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికీ వివిధ శాఖల ద్వారా చెక్ పోస్టులను ఏర్పాటు చేశామన వెల్లడించారు. వీటిలో పోలీస్ శాఖ ద్వారా 444 చెక్ పోస్టులుండగా, 9 అంతర్ రాష్ట్ర చెక్‌పోస్టులున్నాయని తెలిపారు. ఇప్పటి వరకు >>2

## ఎన్నికల తర్వాతే
# టెట్?

సమగ్ర నోటిఫికేషన్‌కు జీఓ 36లో సవరణ అవసరం!

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్)-2024కి సంబంధించిన సమగ్ర నోటిఫికేషన్ సార్వత్రిక ఎన్నికల అనంతరం వెలువడే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. సమగ్ర టెట్ నోటిఫికేషన్‌ను జారీ చేయాలంటే ప్రభుత్వం గతంలో జారీ చేసిన జీవో 36ను సవరణ చేయాల్సి ఉంటుంది. జీవోల 1-8వ తరగతులకు బోధించేందుకు కాబోయే టీచర్లకు మాత్రమే టెట్‌ను న్విహిస్తామని జీవోలో విద్యాశాఖ పేర్కొంది. స్కూల్ అసిస్టెంట్, హెచ్ ఎంలుగా పదోన్నతులకు టెట్‌ను తప్పనిసరి చేస్తూ ఇటీవలేనే రాష్ట్ర హైకోర్టు తీర్పునిచ్చింది. దీంతో పదోన్నతులు కల్పించాలంటే టెట్ అర్హత అడ్డంకిగా మారింది. ఇప్పుడు జారీ చేయనునున్న టెట్‌లో తమకు కూడాఅవకాశం కల్పించాలని ఇప్పటికే ఉపాధ్యాయులుగా ఉన్నవారు విద్యాశాఖ అధికారులను కోరుతున్నారు. దీంతో పాటు ఈ ఏడాది నుంచి టెట్‌ను ఏడాదిలో రెండుసార్లు నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ నేపథ్యంలో జీవోలో సవరణలు చేయాల్సి ఉంటుంది. జీవోల సవరణలు చేసి కొత్త జీవోను జారీ చేయాల్సి ఉంటుంది. అయితే జీవోలో సవరణలు చేసిన తరువాత జీవో జారీకి ఎలక్షన్ కమిషన్ అనుమతి తీసుకోవాలా?వద్దా? అనేది స్పష్టత లేదు. ఒకవేళ ప్రభుత్వం జీవో జారీకి ప్రభుత్వ అనుమతి తీసుకోవాల్సి వస్తే ఈసీ >>2

# ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ అరెస్టు

>> సోదాలు నిర్వహించారు. ఆ తర్వాత కేజ్రీవాల్‌ను విచారించిన అధికారులు అరెస్టుచేస్తున్నట్లుప్రకటించారు. అరెస్టు కు ఉన్న ఆధారాలతో ఉన్న అభియోగపత్రాన్ని కేజ్రీవాల్‌కు అందచేసారు. మద్యంకేసులో మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద అరెస్టుచేస్తున్నట్లు ఈడీ వెల్లడించింది. రద్దుచేసిన ఎక్సైజ్‌పాలసీ కేసుకు సంబంధించి ఈడీ అధికారులు ఆధారాలతోసహా వచ్చి కేజ్రీవాల్‌ను విచారించారు. మనీలాండరింగ్ నిరోధక చట్టంసెక్షన్ 50 కింద కేజ్రీవాల్‌ను విచారిస్తున్నట్లు కరెప్పారు. కేజ్రీవాల్‌నివాసంలో రెండు ట్యాబ్లెట్లు, నాలుగు ఫోన్లను ఈడీ అధికారులు స్వాధీనంచేసుకున్నారు. మొత్తం 12 మందికిపైగా సీనియర్ అధికారులు జాయింట్‌డైరెక్టర్ నేతృత్వంలో కేజ్రీవాల్ నివాసానికి చేరుకుంది. మద్యంకేసులో 100 కోట్లు వరకూ సేకరించిన సొమ్ము ఎవరికి వెళ్లింది? ఎక్కడికి వెళ్లింది? ఏంచేసారన్న అంశాలపైనే కేజ్రీవాల్‌ను విచారణలో పదేపదే ప్రశ్నించినట్లు తెలిసింది. ఈకేసుకు సంబంధించి విచారణకు రావాలని ఈడీ ఇప్పటికే తొమ్మిదిసార్లు సమన్లు ఇచ్చినా కేజ్రీవాల్ హాజరయ్యేందుకు నిరాకరించారు. మరోవైపు ఈకేసులో కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టులో ఊరటకూడా లభించకపోవడంతో అరెస్టునుంచి మినహాయింపు లభించలేదు. పైగా ఈకేసులో వివరణ ఇవ్వాలని ఈడీ అధికారులకు నోటీసు ఇచ్చిన హైకోర్టు వచ్చేనెల 22నాటికి నివేదిక ఇవ్వాలనికోరింది. హైకోర్టు చెప్పిన కొన్ని గంటల వ్యవధిలోనే ఈడీ అధికారులు ఇంటికి చేరుకుని ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. అరెస్టుచేసిన కేజ్రీవాల్‌ను ఈడీకార్యాలయానికితరలించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.సార్వత్రిక ఎన్నికల వేళ కేజ్రీవాల్‌అరెస్టు ఆపార్టీకి ఢిల్లీ, పంజాబ్‌పరంగా భారీ షాక్ అనే చెప్పాలి. ఇప్పటికే ఈకేసులో తెలంగాణ ఎమ్మెల్యే కల్వకుంట్ల కవిత, ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా ఇతరప్రముఖులందరినీఅరెస్టులుచేసారు. కొందరు అప్రూవర్లుగా మారి బెయిల్‌పై ఉన్నారు. కేజ్రీవాల్ నివాసంలో సోదాలు జరుగుతున్న సందర్భంగా సీఎం నివాసం వద్ద 144వ సెక్షన్ విధించారు. ఆప్ మంత్రులు ఎవ్వరినీ కూడా లోనికిఅనుమతించలేదు. ఆప్ నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున అక్కడకు చేరుకుని నిరసనప్రదర్శనలు నిర్వహించారు. ఢిల్లీపోలీసులతోపాటు సిఆర్‌పిఎఫ్ వంటి కేంద్ర బలగాలను కూడా రప్పించారు. వందలాది మంది ఢిల్లీపోలీసులు, ర్యాపిడ్ యాక్షన్‌ఫోర్స్ బృందాలు సీఎం కేజ్రీవాల్ నివాసం వద్ద బందోబస్తు విధులకు మోహరించారు. ఢిల్లీ ఉత్తర డిసిపి స్థాయిలో మొత్తం కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లుజరిగాయి. ఇదిలా ఉంటే ఆప్ మంత్రి అతిషి మాట్లాడుతూ తమ నాయకుడు జైలునుంచే పాలన సాగిస్తారని, ఇప్పటివరకూ ఈకేసులో ఒక్కరూపాయికూడా రికవరీచేయలేకపోయారని వాదించారు. ఈ పోరాటం ఆగదని, సుప్రీంకోర్టులో సైతం సవాల్‌చేస్తున్నట్లు వెల్లడించారు. అత్యవసర విచారణకింద మా న్యాయవాదులబృందం విచారణచేస్తోందని ప్రకటించిన అతిషి తమ నాయకుడిని ఏచట్టం కూడా ప్రభుత్వం నడపకుండా అడ్డుకోలేదని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్నికల సమయంలో ఇదంతా ఓటుబ్యాంకు రాజకీయాలకోసమేనని, ప్రతిపక్షాలను అణగదొక్కేందుకే ఈడీ, సిబిఐ వంటి దర్యాప్తుసంస్థలను ఎన్డీయే బిజెపిలుప్రయోగిస్తున్నాయని మోడీ, అమిత్‌షాలే ఇందుకు బాధ్యత వహించాలని అతిషి పేర్కొన్నారు.


గురువారం ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ నివాసం వద్ద భారీగా మొహరించిన పోలీసు బలగాలు


ఢిల్లీలో ఆందోళన చేస్తున్న ఆప్ కార్యకర్తలు


వారణాసిలోని మణికర్ణిక ఘాట్‌లో గురువారం నిర్వహించిన హోలీ సంబరాల్లో భారీగా పాల్గొన్న భక్తులు

## కుట్రదారు కేజ్రీవాల్: ఇడి

>> పథకంప్రకారం అక్రమాలు, అవినీతికి పాల్పడ్డారని, ఈకేసులో కేజ్రీవాల్ కుట్రదారుడుగా ఈడీ అధికారులు ఆరోపించారు. దక్షిణాది లిక్కర్ లాబీకి ప్రయోజనాలు కలిగించేవిధంగా మద్యం పాలసీని రూపొందించారని, ఈడీ అధికారులు ఈకేసును సౌత్ లాబీగా వర్ణించారు. అందుకు ప్రతిగా దక్షిణాది లాబీ ఆప్‌కు 100 కోట్లు ముడుపులు ఇచ్చేటట్లు ఒప్పందం జరిగిందని ఆరోపించింది. సాక్షులుగా వచ్చిన వారి కొందరినోట కేజ్రీవాల్‌పేరు కూడా వచ్చిందని, ఈడీ తన రిమాండ్ నోట్‌లోను, ఛార్జిషీట్లలో కూడా నరపకటించింది. ఈకేసులో ప్రధానంగా విజయ్‌నాయర్ అనే నిందితుడు పదేపదే ఎక్కువసార్లు కేజ్రీవాల్ కార్యాలయంలోనే తిష్టవేసారని, లిక్కర్ వానయపారులకు ఢిల్లీ లిక్కర్‌పాలసీ గురించి ఎప్పటికప్పుడు సమాచారం ఇచ్చారని ఆరోపించారు. ఇండోస్పిరిట్ ఓనర్ సమీర్ మహేంద్రుకూడా కేజ్రీవాల్‌ను కలిసారని ఈడీ తన ఛార్జిషీటులో వెల్లడించింది. దక్షిణాది లాబీలో మాగుంట రాఘవ మొదటి నిందితుడని, ఇపుడు సాక్షిగా ఉన్నారని, లిక్కర్‌పాలసీ గురించి మరింతగా తెలుసుకునేందుకు ఆయన తండ్రి వైఎస్‌ఆర్‌పార్టీఏత కేజ్రీవాల్‌ను కూడా కలిసారని ఈడీ ఆరోపణలుచేసింది. ఈకేసులో సిసోడియా మాజీ కార్యదర్శి సి అరవింద్‌తన సాక్ష్యం ఇస్తూ ఒక మంత్రుల బృందం ముసాయిదాను తనకు ఇచ్చిందని సిసోడియానుంచి తనకు వచ్చినట్లు చెప్పారు. తనకు ఇచ్చిన పత్రాల ఆధారంగా తనను గ్రూప్‌ఆఫ్ మినిస్టర్స్ నివేదికగా రూపొందించి ఇవ్వాలని కోరారని ఈడీ అధికారులు తమ అభియోగపత్రంలో వివరించారు.

## కాంగ్రెస్ అభ్యర్థులు మరో ఐదుగురు

>> ఎన్నికల బరిలో నిలిపేందుకు ఇప్పటి వరకు నలుగురు అభ్యర్థులపేర్లను మొదటిజాబితాలో వెల్లడించారు. మిగితా 8నియోజకవర్గాలలలో పేర్ల ప్రకటనకు టిపిసిసికి స్థానిక నేతలమధ్య అభిప్రాయ బేధాలు రావడంతో వాయిదాపడుతూ వచ్చింది. ఏఐసిసి రెండో జాబితాను ప్రకటించినా అందులో తెలంగాణ అభ్యర్థుల పేర్లు వెల్లడికాలేదు .మార్చి 19 న సిఇసి మరోమారు సమావేశమైంది. అందులో దాదాపు ఐదు స్థానాలకు అతికష్టంమీద ఏకాభిప్రాయం కుదిరినప్పటికి ఆ అభ్యర్థుల పేర్లుకూడా ప్రకటించకుండా నిలిపిపెట్టినారు. గత మూడు రోజులుగా తెలంగాణ అభ్యర్థుల పేర్లు ప్రకటించేందుకు కసరత్తు జరుగుతున్నది.అయితే గురువారం నాగర్‌కర్నూల్ నుంచి మల్లురవి, చేవెళ్ళ నుంచి రంజిత్‌రెడ్డి పెద్దపల్లి నుంచి గడ్డం వంశీ, మల్కాజిగిరి నుంచి సునీత మహేందర్‌రెడద్ది నిజామాబాద్ నుంచి జీవన్‌రెడ్డి కరీంనగర్ నుంచి ప్రవీణ్‌రెడ్డి పేర్లు ప్రకిస్తారని ఊహాగానాలు వెలువడినాయి.కాంగ్రెస్ బ్యాంక్ ఖాతాలు ఫ్రీజ్ చేయడంతో ఏఐసిసి నేతలు ఆ అంశపై దృష్టి కేంద్రీకరించడంతో ఇక పేర్ల ప్రకటన ఆలస్యమైంది.ఖమ్మం టికెట్ కోసం డిప్యూటీ సిఎం భట్టీవిక్రమార్క గట్టి ప్రయత్నం చేస్తున్నారు,. భట్టీ భార్య నందికోసం ఆయన గట్టిగా ప్రయత్నిస్తే మరోవైపు తుమ్మల నాగేశ్వర్‌రావు తన కుమారుడ యుగేందర్ కోసం పట్టుబడుతున్నారు. పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తన తమ్ముడు ప్రసాద్‌రెడ్డిని కోసం ప్రయత్నం చేస్తున్నారు ఈ క్రమంలోనే గురువారం సాయంత్రం తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జీ దీపాదాస్ మున్షీతో సమావేశమైనారు.భువనగిరి పార్లమెంట్‌నియోజవర్గం సీటు కోసం కొమటిరెడ్డి బ్రదర్స్ రేవంత్‌రెడ్డి మధ్య పోటీ నడుస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శిష్యుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి కి టికెట్లు ఇప్పించుకోవాలని చూస్తుంటే కొమటిరెడ్డి బ్రదర్స్ వారి కుటుంబ సభ్యుల కోసం కోరుతున్నారు. అయితే కొమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి లోక్‌సభ స్థానం వదులుకోవడానికి మంత్రి పదవిబేరం పెట్టారు. వరంగల్,ఆదిలాబాద్, నిజామామాద్,కరీంనగర్ నియోజకవర్గాలపై క్లారిటీ రాలేదు. నాగర్‌కర్నూల్ టికెట్ మదిగ సామాజిక వర్గంకు చెందిన సంపత్‌కుమార్‌కు ఆశించి భంగపడ్డారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఏదైతే జోష్ కొనసాగించారో అదే జోష్ కొనసాగించడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అదిష్ఠానంనుంచి ఫ్రీహాండ్ ఇవ్వాలనికోరారు. కనీసం 14 లోక్‌సభ సీట్లు గెలుసుకొని వస్తానని ఆయన నమ్మకంగా రాహుల్,సోనియా,ప్రియాంకవద్ద చెబతుండటంతో ఆయన సూచించినఅభ్యర్థులకు టికెట్లు ఇస్తున్నారు.ఇది స్థానికంగా ఉండే ఎమ్మెల్యేలకు ఇతర నాయకులకు రుచించడంలేదు. పెద్దపల్లిలో గడ్డం వంశీకి టికెట్టు ఇవ్వడం మాల ఏతర సామాజిక వర్గాలకు ఇష్టలేదు.

## తొమ్మిది మందితో బిజెపి మూడో జాబితా

**న్యూఢిల్లీ, మార్చి 21:** సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి బిజెపి జాతీయ కమిటీ మూడో జాబితాను విడుదలచేసింది. చెన్నై దక్షిణ నియోజకవర్గంనుంచి తెలంగాణ,పుదుచ్చేరిల మాజీ గవర్నర్ డాక్టర్ తమిళిసై సైందరరాజన్‌పోటీచేస్తుంటే బిజెపి తమిళనాడుశాఖ అధ్యక్షుడు కె.అన్నామలై కోయంబత్తూరునుంచి పోటీచేస్తున్నారు. చెన్నై సెంట్రల్ నియోజకవర్గానికి వినోజ్ పి సెల్వమ్, వెల్లూరుస్థానానికి డా.ఎసి షణ్ముగం, కృష్ణగిరి స్థానానికి సి.నరసింహన్, నీలగిరి ఎస్సీ నియోజకవర్గంనుంచి డాక్టర్ ఎల్‌మురుగన్, పెరంబలూరు నుంచి టిఆర్ పారివేందర్, తూత్తుకుడి నియోజకవర్గం నుంచి నైనార్ నాగేంద్రన్, కన్యాకుమారినుంచి పోన్ రాధాకృష్ణన్‌లనను బిజెపి తమ అభ్యర్థులుగాప్రకటించింది.


పశ్చిమ బెంగాల్‌లోని రణఘాట్ లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం అన్నదానం చేస్తున్న బిజెపి అభ్యర్థి జగన్నాథ్ సర్కార్

## మల్కాజిగిరిపై కాంగ్రెస్ జెండా ఎగరాల్సిందే!

>> అవకాశం ఉండేదని అన్నారు. అందుకే మల్కాజిగిరి లోక్‌సభ స్థానంలో కాంగ్రెస్ జెండా ఎగరాల్సిందే, అప్పుడే మన ప్రాంత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందని వెల్లడించారు. లోక్‌సభతో పాటు కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లోనూ కాంగ్రెస్ గెలవాలని సూచించారు. శుక్రవారం సాయంత్రం కంటోన్మెంట్‌లో కార్యకర్తల సమావేశం నిర్వహించుకోవాలని దిశానిర్దేశం చేశారు. హోలీ పండుగలోగా అధిష్ఠానం అభ్యర్థులను ప్రకటిస్తుందని... కష్టపడిన వారిని ప్రభుత్వంలో భాగస్వాములను చేసే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు.

**మల్కాజిగిరి ఎన్నిక అభ్యర్థిది కాదు... ముఖ్యమంత్రిది**

కాంగ్రెస్‌కు బలమైన నాయకత్వం ఉందని, సమన్వయంతో ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు పోటీ చేసిన అభ్యర్థులలో ఐదుగురు సభ్యులతో కమిటీ వేసుకోవాలన్నారు. వారికి పోలింగ్ బూత్‌ల వారీగా పని విభజన చేసుకుని సమీక్ష చేసుకోవాలన్నారు. ఉదయం 7 గంటలకే నాయకులు బస్తీబాట పట్టాల్సిందేనని, ప్రణాళికా బద్ధంగా ప్రచారం నిర్వహించుకోవాలని పేర్కొన్నారు. మల్కాజిగిరి క్యాంపెయిన్ మోడల్ రాష్ట్రమంతా అనుసరించేలా చేయాలన్నారు. ఈ ఎన్నికలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రమంతా తుపాను వచ్చినట్లు గెలిచినా... మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో ఆశించిన స్థాయిలో రాలేదన్నారు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కనీసం 4 స్థానాలు గెలిస్తే అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉండేదని, అందుకే ఇప్పుడు మల్కాజిగిరి పార్లమెంట్ స్థానంలో ఇప్పుడు కాంగ్రెస్ జెండా ఎగరాలని పిలుపునిచ్చారు. మల్కాజిగిరిలో ఎన్నిక అభ్యర్థిది కాదు... ముఖ్యమంత్రిది, నా బలం.... నా బలగం మీరే' అని కార్యర్తలను ఉద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక... 100 రోజులు పూర్తిగా పాలనపైనే దృష్టి పెట్టామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఆరోగ్యశ్రీ రూ.10లకు పెంపు చేశామన్నారు. రూ.500లకే గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలను అమలు చేశామన్నారు. మూడు నెలల్లోనే 30వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మన ప్రభుత్వానిది,మల్కాజిగిరి అభివృద్ధి కోసం కేంద్రంతో సఖ్యతగా ఉండి స్కైవేల నిర్మాణానికి శంకస్థాపన చేసుకున్నామన్నారు. మెట్రో,ఎంఎంటీఎస్ రావలన్నా... జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారం కావాలన్నా... లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

**పార్లమెంట్ ఇన్‌చార్జ్ లేకుండానే నేతలతో సిఎం రేవంత్ సమావేశం**

బిజెపి,కాంగ్రెస్ పార్టీలకు మల్కాజిగిరి పార్లమెంట్ సీటు హాట్‌గా మారింది. బిజెపి పార్టీ నుంచి ఎంపీ అభ్యర్థిగా సీనియర్ నేత ఈటల రాజేందర్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఈటల ప్రచారంలో దూసుకుపోతున్నారు. బిఆర్‌ఎస్ అభ్యర్థిగా రాగిడి లక్ష్మారెడ్డి ఇటీవల ప్రకటించారు. ఆయన సైతం ప్రచారానికి సిద్ధమయ్యారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం మల్కాజిగిరి లోక్‌సభ స్థానం కచ్చితంగా గెలువాలని భావిస్తుంది. ఆ స్థానం గత ఎంపీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా గెలిచిన స్థానం. కాబట్టి గెలుపే లక్ష్యంగా అభ్యర్థి కోసం కాంగ్రెస్ కసరత్తు చేస్తోంది. ఈక్రమంలోనే మల్కాజిగిరి నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థి గెలిచేందుకు అనుసరించాల్సిన వ్యూహాలకు నేతలకు గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. గతంలో 17 లోక్‌సభ స్థానాలకు కాగ్రెస్ అధిష్ఠానం ఇన్‌చార్జీలను నియమించింది. మల్కాజిగిరి ఇన్‌చార్జీగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావును నియమించింది. కానీ గురువారం జరిగిన కాంగ్రెస్ మల్కాజిగిరి నియోజకవర్గం సమావేశంలో మంత్రి తుమ్మల హాజరు కాలేదు. అధిష్ఠానం ప్రకటించిన ఇన్‌చార్జీ లేకుండానే సిఎం రేవంత్‌రెడ్డి సమావేశం చేపట్టడం టీ.కాంగ్రెస్ పార్టీలో చర్చనీయాంశంగా మారింది. ఈ సమావేశంలో సిఎంతో పాటు ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన వికారాబాద్ జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ పట్నం సునీతా మహేందర్‌రెడ్డి కూడా హాజరయ్యారు. అయితే, సునీతా మహేందర్‌రెడ్డి మల్కాజిగిరి అభ్యర్థిగా ప్రకటించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

## వారం - వర్జ్యం

**తేది: 22-03-2024,శుక్రవారం,**
**శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,**
**ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం**
**శిశిర ఋతువు, శుక్ల పక్షం**
త్రయోదశి పూర్తి , మఖ తె 4:27
వ,మ 02:56 -4:45,
దు:ఉ 08:45 - 09:34,2) మ 12:47-1:36
శుభసమయం ఉ.6:00-7:00,
రాహుకాలం - ఉ. 10:30-12:00 వరకు

## వార్తాఫలం

**మేషం**: వృత్తి, వ్యాపారాలలో పురోగతి సాధిస్తారు. ఆకస్మిక ధన లాభం పొందుతారు.

**వృషభ**:గృహనిర్మాణ ఆలోచనలు కలిసివస్తాయి.పాత వ్యాపారాలు బాగుంటాయి.

**మిథునం**: పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.శుభకార్యాలు ఘనంగా నిర్వహిస్తారు.

**కర్కాటకం**: కొత్త మిత్రులు పరిచయమై నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు.

**సింహం**: సంఘంలో గౌరవం పెరుగుతుంది.దైవదర్శనాలు చేసుకుంటారు.

**కన్య**: నూతన వస్తువులు, వస్త్రాలు విలువైన ఆభరణాలు, కొనుగోలు చేస్తారు.

**తుల** : చేపట్టిన పనుల్లో విజయం సాధిస్తారు.జీవితభాగస్వామి సలహాలు తీసుకుంటారు.

**వృశ్చికం**:ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు.

**ధనుస్సు**: శ్రమాధిక్యం. పనులలో తొందరపాటు వద్దు.కొత్త స్నేహాలు చిగురిస్తాయి.

**మకరం** : కుటుంబ సమస్యలు తీరి ఊరట చెందుతారు.రాజకీయ పైరవీలు లాభిస్తాయి.

**కుంభం**:దూరప్రాంతాల నుంచి అరుదైన ఆహ్వానాలు అందుతాయి.

**మీనం**: సన్నిహితుల సహాయంతో వ్యవహారాలు సకాలంలో పూర్తి చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కేం, హైదరాబాద్

## ఎన్నికల తర్వాతే టెట్?

>> అనుమతిఇస్తుందా? లేదా?అనేది అనుమానం. కాబట్టి సమగ్ర టెట్ నోటిఫికేషన్ రావడానికి సమయం పట్టే అవకాశం ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. వాస్తవంగా రాష్ట్రంలో టెట్‌ను నిర్వహిస్తామని ఈ నెల 14న నోటిఫికేషన్ జారీ చేసిన పాఠశాల విద్య కమిషనర్.. 20న(బుధ వారం) సమగ్ర నోటిఫికేషన్‌ను అందుబాటులో ఉంచుతామని ప్రకటించారు. బుధవారం రాత్రి 9గంటలతరువాత టీఎస్ టెట్-2024 సమగ్ర నోటిఫికేషన్‌ను అందుబాటులోకి తెచ్చారు. కానీ కొన్ని నిమిషాల వ్యవధిలోనే నోటిఫికేషన్‌ను వెబ్‌సైట్ నుంచి తొలగించి.. త్వరలో నోటిఫికేషన్‌ను అప్‌లోడ్ చేస్తామని ప్రకటించింది. ఈ నెల 14న ప్రకటించిన టెట్ షెడ్యూల్ ప్రకారం.. టెట్-2024 దరఖాస్తులను ఈ నెల 27 నుంచి ఏప్రిల్ 10 వరకు ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. పరీక్షను సీబీటీ విధానంలో నిర్వహిస్తామని ప్రకటించి.. పరీక్షలను మే 20 నుంచి జూన్ 3 వరకు నిర్వహించనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే.

## రూ.10 కోట్లు సీజ్

>> పోలీసుల తనిఖీల్లో రూ. 10 కోట్లు పట్టుబడ్డాయని, లైసెన్స్ లేని ఆయుధాలు,పేలుడు పదార్థాలు,జిలెటిన్ స్టిక్స్, బంగారాన్ని కూడా స్వాదీన పర్చుకున్నామని తెలిపారు. రవాణా శాఖ ద్వారా 15 చెక్ పోస్టులు, 52 ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ చెక్‌పోస్టులు 24 గంటలు పనిచేస్తాయని తెలిపారు. రవాణా శాఖ బృందాలు జరిపిన తనిఖీల్లో రూ.34.31 లక్షలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. వాణిజ్య పన్నుల శాఖ ద్వారా 16 అంతర్ రాష్ట్ర చెక్ పోస్టులను ఏర్పాటు చేయడంతో పాటు 31 స్ట్రాటెజిక్ పాయింట్లపై ప్రత్యేక నిఘా పెట్టామన్నారు. వీటితో పాటు ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు వివిధ వస్తువులను పంచేందుకు అవకాశం ఉన్న 25 గోదాములను గుర్తించి వాటిపై ప్రత్యేక నిఘా ఉంచామని వెల్లడించారు. వీటితో పాటు 141 గోదాములు, 912 వివిధ వస్తువుల తయారీ గోదాములపై కూడా నిఘా ఉంచామని పేర్కొన్నారు. ఇప్పటి వరకు రూ.50లక్షల విలువైన మద్యం సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో డిజిపి రవిగుప్తా, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సునీల్ శర్మ, హోంశాఖ ముఖ్యకార్యదర్శి జితేందర్,రవాణా శాఖ కార్యదర్శి శ్రీనివాస్‌రాజు, వాణిజ్యపన్నుల శాఖ కమినర్ శ్రీదేవి, ఎక్సైజ్ కమిషనర్ శ్రీధర్, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:21/03/24

DAY - SINGAM SERIES Dr No:231
1st Prize Rs.100000/- 225321
2nd Prize Rs.7000/- 78166
3rd Prize Rs.3500/-
10849 21335 25728 29146 38628
45791 57627 69323 71826 78394
4th Prize Rs.200/-
1175 1208 2373 5475 6069 6442 6530
7769 8306 9753
5th Prize Rs.100/-
0136 0374 2050 2134 3912 5356 6262
8881 9878 9939
6th Prize Rs.50/-
0065 1266 2271 3377 4410 5460 8602
0183 1330 2426 3384 4516 5720 8615
0299 1431 2461 3400 4578 5873 8646
0594 1476 2493 3772 4585 6543 8750
0650 1566 2594 3824 4604 6671 9015
0657 1665 2635 3828 4632 7013 9235
0740 1705 2865 3832 4688 7274 9277
0886 1776 2915 4029 4845 7383 9281
0924 1876 3006 4153 4886 7461 9492
0937 1973 3066 4179 4984 7557 9700
0942 1996 3178 4208 5101 7577
1067 2053 3184 4211 5112 7613
1089 2062 3221 4215 5140 7740
1125 2095 3233 4253 5166 8030
1228 2259 3245 4352 5264 8109

DAY - KUIL SERIES Dr No:231
1st Prize Rs.100000/- 766467
2nd Prize Rs.7000/- 88412
3rd Prize Rs.3500/-
30212 37102 56248 61420 73007
79430 80882 85108 91514 96855
4th Prize Rs.200/-
0987 1003 1127 1692 1770 5440 6636
7011 7562 9646
5th Prize Rs.100/-
0440 0502 5592 6650 6712 7033 7470
8109 9101 9773
6th Prize Rs.50/-
0086 1346 2768 4351 6540 7990 9322
0239 1549 2771 4400 6576 8031 9332
0256 1582 2930 4519 6594 8184 9476
0371 1584 2933 4620 6875 8206 9662
0465 1629 3123 4786 6904 8217 9781
0514 1741 3237 4854 6917 8339 9817
0600 1782 3272 4873 7058 8495 9823
0762 1845 3290 5147 7209 8552 9828
0847 2311 3520 5215 7442 8577 9960
0879 2334 3527 5235 7495 8816 9989
0923 2432 3787 5661 7585 8838
1043 2485 3801 5769 7590 8907
1081 2590 3846 6010 7707 9019
1200 2609 4059 6059 7908 9189
1269 2744 4198 6224 7955 9236

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:21/03/24

DAY - ROSA SERIES Dr No:231
1st Prize Rs.100000/- 984882
2nd Prize Rs.7000/- 84247
3rd Prize Rs.3500/-
15817 15877 22069 27311 28112
41270 47104 50484 62293 74328
4th Prize Rs.200/-
0392 0800 1312 1629 2846 5789 6225
6420 7877 8244
5th Prize Rs.100/-
0518 1116 2490 2960 3223 4951 6118
6941 9277 9761
6th Prize Rs.50/-
0120 1393 2799 4729 5855 7943 9245
0136 1520 2870 4801 5947 7968 9401
0500 1638 3007 4810 6104 7990 9519
0764 1778 3059 4839 6117 8007 9583
0782 1789 3390 4841 6187 8226 9628
0789 1813 3572 4842 6504 8265 9629
0839 1846 3728 5035 6583 8271 9644
0922 2026 3735 5194 6752 8578 9735
0975 2044 3754 5222 6969 8587 9859
1083 2057 4103 5318 7057 8598 9891
1178 2170 4237 5366 7320 8744
1191 2239 4332 5523 7474 8821
1235 2484 4408 5573 7530 8842
1303 2546 4615 5628 7561 8914
1368 2558 4673 5689 7903 9033

DAY - DEAR SERIES Dr No:231
1st Prize Rs.100000/- 542902
2nd Prize Rs.7000/- 69913
3rd Prize Rs.3500/-
09970 22426 23309 25212 31321
60336 62438 64176 65243 92344
4th Prize Rs.200/-
0003 0836 3777 4080 6342 6591 8110
8589 8711 8779
5th Prize Rs.100/-
0340 1930 4377 5131 5644 5656 5757
6316 6692 7636
6th Prize Rs.50/-
0064 1453 2642 3805 5682 7015 8635
0076 1674 2643 3814 5795 7036 8663
0291 1738 2774 4100 5903 7325 8682
0379 1756 2816 4195 5922 7327 8723
0547 1816 2908 4475 5923 7581 8729
0567 1934 2930 4486 5963 7612 8814
0625 1957 2985 4648 6049 7645 9051
0893 2048 3027 4676 6102 7719 9133
1040 2105 3096 4860 6165 7846 9167
1181 2140 3177 5181 6177 8111 9669
1231 2215 3245 5275 6257 8176
1294 2330 3306 5290 6404 8254
1326 2348 3648 5317 6815 8267
1397 2530 3712 5372 6819 8304
1430 2582 3717 5619 6873 8605

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:21/03/24

DAY - THANGAM SERIES Dr No:231
1st Prize Rs.100000/- 176736
2nd Prize Rs.7000/- 34060
3rd Prize Rs.3500/-
00468 07401 10147 17782 28363
54284 60938 86057 88173 98925
4th Prize Rs.200/-
1880 2390 2624 2787 3657 3845 6989
7482 8563 8792
5th Prize Rs.100/-
0007 1537 2037 4480 4582 4600 5471
6064 8592 9622
6th Prize Rs.50/-
0171 1102 2806 4270 5998 7618 8734
0206 1135 2834 4275 6136 7633 8863
0236 1161 2922 4355 6148 7680 9011
0283 1457 2992 4609 6198 7768 9019
0378 1752 3021 4825 6421 7771 9027
0399 1835 3269 4899 6550 7926 9193
0435 1961 3420 5016 6565 8087 9319
0437 1972 3464 5235 6600 8200 9392
0539 2075 3494 5273 6694 8203 9781
0606 2209 3501 5374 6752 8284 9963
0626 2398 3627 5382 6796 8405
0748 2466 3676 5420 7204 8584
0777 2529 3685 5470 7272 8613
0800 2570 3688 5668 7343 8642
0850 2597 4144 5851 7499 8695

DAY - VAIRAM SERIES Dr No:90
1st Prize Rs.50000/- 831693
2nd Prize Rs.7000/- 69740
3rd Prize Rs.3500/-
18118 30950 39416 52610 59408
61661 74163 81940 87577 95059
4th Prize Rs.200/-
1041 1064 1504 1928 5592 6690 7437
7948 8222 9350
5th Prize Rs.100/-
0381 1045 1318 1683 2653 2670 5724
7012 7024 8633
6th Prize Rs.50/-
0144 2163 3565 4949 6363 7713 8998
0256 2285 3628 5053 6434 7911 9142
0348 2459 3651 5065 6462 7914 9180
0412 2491 3652 5128 6480 8035 9275
0933 2568 3753 5333 6647 8069 9464
1070 2625 3834 5392 6928 8070 9733
1299 2628 4089 5397 6968 8087 9812
1347 2699 4140 5526 7003 8179 9856
1352 2824 4184 5668 7080 8274 9957
1452 2873 4264 5768 7129 8336 9968
1564 2966 4449 5792 7249 8380
1658 2969 4642 5920 7289 8796
1695 3163 4649 6008 7355 8824
1721 3228 4665 6324 7489 8879
2057 3307 4846 6343 7524 8942

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:21/03/24

DAY - NALLANERAM SERIES Dr No:231
1st Prize Rs.50000/- 635220
2nd Prize Rs.7000/- 31012
3rd Prize Rs.3500/-
31340 36131 39359 58316 70641
73901 80744 87160 88577 91825
4th Prize Rs.200/-
0386 1283 3615 5752 5805 7518 8277
8892 8970 9105
5th Prize Rs.100/-
2165 2927 3135 3196 3553 5126 6747
7972 8476 9247
6th Prize Rs.50/-
0134 0980 2568 4403 5596 7049 8755
0144 1029 2665 4576 5684 7245 8854
0178 1032 2687 4661 5796 7308 8950
0193 1177 2787 4778 5860 7504 8963
0212 1213 2789 4795 6026 7714 8972
0218 1308 2957 4843 6265 7723 9035
0286 1390 2984 4844 6337 7747 9140
0408 1553 3003 5062 6344 7799 9214
0545 1607 3320 5144 6403 7850 9332
0591 1872 3478 5147 6405 7855 9472
0600 2012 3613 5199 6424 8062
0633 2055 3786 5238 6440 8142
0789 2145 3885 5328 6475 8262
0842 2310 4005 5416 6894 8457
0898 2555 4100 5451 6895 8551

DAY - MANI SERIES Dr No:90
1st Prize Rs.50000/- 475272
2nd Prize Rs.7000/- 16602
3rd Prize Rs.3500/-
21469 22045 25593 29513 33312
35715 67191 74240 79959 80151
4th Prize Rs.200/-
0647 2039 2334 3269 4021 4713 5308
6557 7452 9487
5th Prize Rs.100/-
0004 0030 1543 2720 3434 4920 6675
6874 9736 9892
6th Prize Rs.50/-
0001 1743 3797 4899 6122 7485 8654
0008 1848 3815 4938 6151 7620 8677
0066 1873 3887 5018 6187 7671 8781
0344 1986 4018 5049 6391 7678 8857
0467 2361 4063 5146 6537 7798 9012
0826 2462 4113 5327 6579 7909 9380
0922 2570 4137 5331 6720 8033 9434
1008 2594 4423 5398 7050 8057 9919
1085 3108 4476 5427 7057 8087 9979
1111 3207 4494 5506 7076 8107 9980
1375 3237 4657 5660 7124 8200
1441 3472 4729 5664 7253 8319
1630 3527 4738 5669 7288 8416
1654 3642 4819 5800 7312 8446
1698 3770 4865 5846 7471 8473

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:21/03/24

DAY - KUMARAN SERIES Dr No:231
1st Prize Rs.50000/- 366749
2nd Prize Rs.7000/- 52719
3rd Prize Rs.3500/-
10118 35958 39443 54417 73377
84986 88776 90720 96569 98808
4th Prize Rs.200/-
1833 3372 4343 5148 5590 6159 6229
7184 7610 7755
5th Prize Rs.100/-
1122 2502 2611 4142 8227 8652 9146
9201 9531 9798
6th Prize Rs.50/-
0182 2133 3397 5322 6860 8119 9389
0183 2215 3603 5692 6903 8156 9497
0318 2346 3640 5841 6993 8228 9504
0637 2471 3641 5844 7150 8235 9559
0762 2645 3683 5862 7183 8324 9682
0797 2666 3831 5865 7360 8355 9694
0956 2680 3848 6007 7402 8531 9758
0994 2892 4010 6065 7521 8540 9903
1082 2913 4248 6178 7682 8688 9910
1108 2938 4302 6182 7812 8703 9998
1480 2951 4392 6280 7824 8731
1667 2997 4629 6550 7923 8734
1721 3044 4840 6689 7967 9137
1731 3153 5200 6739 8083 9226
1766 3348 5214 6776 8116 9270

DAY - VISHNU SERIES Dr No:231
1st Prize Rs.50000/- 742328
2nd Prize Rs.7000/- 83878
3rd Prize Rs.3500/-
06757 07803 24119 25831 28915
30557 74386 88905 97409 98900
4th Prize Rs.200/-
0716 1071 2487 4374 7059 7699 7758
8244 8700 9676
5th Prize Rs.100/-
0687 2341 3434 3873 4365 4465 5710
5758 7173 9702
6th Prize Rs.50/-
0102 1295 2629 4074 5213 6537 9104
0121 1394 2910 4178 5231 6584 9167
0128 1435 2964 4355 5409 6664 9376
0199 1558 2976 4521 5430 6993 9427
0213 1785 3202 4551 5621 7029 9449
0261 1814 3226 4646 5896 7181 9456
0339 1831 3252 4699 5903 7602 9556
0443 2029 3267 4730 6035 8068 9779
0472 2069 3387 4789 6041 8128 9965
0578 2098 3772 4967 6120 8361 9990
0670 2304 3806 5034 6126 8582
0762 2312 3915 5064 6142 8595
0807 2433 3930 5128 6376 8684
1168 2488 3970 5134 6384 8989
1273 2539 4066 5169 6502 9094

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:21/03/24

SWARNALAXMI SERIES Dr No:231
1st Prize Rs.50000/- 321930
2nd Prize Rs.7000/- 65929
3rd Prize Rs.3500/-
19578 21671 32406 43260 43944
54427 65268 76939 87554 98406
4th Prize Rs.200/-
2933 4016 4119 5164 5788 6956 8844
9797 9932 9987
5th Prize Rs.100/-
0364 1265 2631 5692 5810 6584 7584
7791 8561 9493
6th Prize Rs.50/-
0028 1348 3160 4437 5948 7198 9320
0108 1649 3405 4450 5968 7255 9411
0835 1657 3411 4680 6027 7304 9480
0854 1658 3457 4875 6277 7519 9540
0898 1695 3474 4903 6363 7525 9684
0993 1811 3652 4915 6487 7563 9824
1009 1888 3666 5022 6499 7756 9837
1096 1925 3713 5095 6573 7853 9928
1122 2426 3752 5186 6594 7874 9937
1142 2515 3902 5327 6770 8213 9972
1192 2542 4128 5491 6891 8222
1205 3049 4296 5632 6918 8489
1257 3066 4334 5645 6931 8715
1267 3127 4354 5752 7061 8978
1326 3148 4392 5794 7147 8998

DAY - LION SERIES Dr No:90
1st Prize Rs.50000/- 153853
2nd Prize Rs.7000/- 31331
3rd Prize Rs.3500/-
18317 29490 42546 53300 64115
64971 75597 86141 86642 97126
4th Prize Rs.200/-
0908 1533 2467 3061 3105 4794 5617
6570 6600 9605
5th Prize Rs.100/-
2035 2654 3698 5311 5880 6288 7108
7154 8499 9805
6th Prize Rs.50/-
0075 1301 2412 3903 5566 7493 8979
0127 1408 2425 3999 5770 7718 9044
0128 1431 2463 4085 5794 7753 9240
0181 1440 2611 4088 5874 7777 9295
0182 1518 2705 4176 5933 7806 9628
0292 1626 2732 4333 5937 8114 9635
0344 1660 2768 4484 6220 8143 9744
0388 1661 2814 4658 6225 8213 9880
0394 1751 2935 4718 6296 8229 9907
0473 1865 3080 4785 6607 8234 9983
0474 1921 3792 4899 7033 8236
0515 2184 3807 5006 7115 8436
0532 2227 3814 5174 7272 8486
0852 2332 3839 5287 7303 8703
1187 2366 3874 5376 7339 8936

# సోయం బాపూరావుకు నామినేటెడ్ పోస్టు?

### త్వరలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో కలిసి ఢిల్లీకి..

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** బిజెపి సీనియర్ నేత, ఆదిలా బాద్ ఎంపి సోయం బాపూరావు జాతీయ స్థాయిలో నామినేటెడ్ పోస్టు ఇచ్చేందుకు పార్టీ హైకమాండ్ ఆఫర్ ఇచ్చినట్లు సమాచారం. ఈ క్రమంలో సోయం బాపూరావు పార్టీ మారడం విరమిం చుకున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డితో కలిసి సోయం బాపూరావు ఢిల్లీకి వెళ్లనున్నట్లు సమాచారం. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ఎంపి సీటును సోయం బాపూరావుకు కాకుండా బిఆర్ఎస్ నుంచి బిజెపిలో చేరిన నగేష్‌కు కేటాయిం చారు. ఈ సందర్భంగా సోయం తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు. కాంగ్రెస్ పార్టీలోకి మారుతారన్న ఊహాగానాలు వినిపించాయి. కానీ బిజెపి నేతలు సోయం బుజ్జగించి పార్టీ మారకుండా ఉండేందుకు నామినేటెడ్ పోస్టును ఆఫర్ చేసినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో త్వరలో కిషన్‌రెడ్డితో కలిసి ఢిల్లీ వెళ్లనున్నారు. బిజెపి జాతీయ అధ్యక్షులు నడ్డా, జాతీయ ఆర్గనైజింగ్ సెక్రటరీ సంతో ష్‌ను కలిపిస్తానని కిషన్‌రెడ్డి హామి ఇవ్వడంతో పార్టీ మారే ఆలో చనను విరమించుకున్నట్లు తెలిసింది.

# బిజెపి 400 సీట్లు సాధిస్తుంది

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ధీమా

**హైదరాబాద్ (సైఫాబాద్), మార్చి 21, ప్రభాతవార్త:** ప్రపంచంలో భారతదేశం గౌరవం పెరగాలంటే ప్రధాని నరేంద్రమోదీ మళ్ళీ గెలవాలని, మోదీతోనే భారత్‌కు ప్రపంచంలో గుర్తింపు వస్తుందని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి చెప్పారు. మెక్ ఇన్ ఇండియాతో చైనా ఉప్పత్తులకు చెక్ పడిందని, భారత్ ఎదుగుదలపై చైనా, పాకిస్తాన్‌లు కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. గురువారం బాగ్ అంబర్‌పేట డివిజన్‌లో మంత్రి కిషన్‌రెడ్డి పర్యటన సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. అంతర్జాతీయ స్థాయిలో మోదీకి వ్యతిరేకంగా అనేక శక్తులు పనిచేస్తున్నాయని, వాటిని ఓడించాలని ప్రతి ఒక్కరూ ఓటింగ్‌లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. తెలంగాణలోని 17 లోక్‌సభ స్థానాల్లో బిజెపిని ఓటర్లు ఆదరించాలని, బిజెపికే ఓట్లు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దేశవ్యాప్తంగా జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి 400 సీట్లు సాధిస్తుందని స్పష్టం చేశారు.

## ఆదివారం కూడా పనిచేయనున్న బ్యాంకులు

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త :** బ్యాంకులకు ప్రతీ నెలా రెండో శనివారం, ఆది వారం సెలవు దినాలు. అందువల్ల ఏమైన ముఖ్యమైన పనులు ఉన్నట్లయితే వర్కింగ్ డేస్‌లో పూర్తి చేసుకుంటారు. కానీ ఈ నెలలో ఆదివారం కూడా బ్యాంకులు పనిచేయను న్నాయి. ఈ నెలాఖరు 31వ తేదీ ఆదివారం కానుంది. దీంతో ఈ మేరకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ నెల 31వ తేదీ ఆదివారం నాడు కూడా ప్రభుత్వ రంగంలోని బ్యాంకులన్నీ యధావిధిగా సేవలు అందిస్తాయని ప్రకటించింది. ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరం మార్చి నెలాఖరుతో ముగుస్తుండంతో రిజర్వ్ బ్యాంక్ ఈ నిర్ణయం తీసుకుంది. సాధారణంగా మార్చి 31న ఫైనాన్షిల్ ఇయర్ ముగిసిన తర్వాత ఏప్రిల్ 1వ తేదీన బ్యాంకుల సెలవుగా పరిగణిస్తారు. బ్యాంకు దస్త్రాల ఆడిటింగ్ కోసం ఏప్రిల్ 1 లాబాదేవీలు నిర్వహించరు కాబట్టి సెలవు దినమైనా ఆదివారం రోజున దేశ వ్యాప్తంగా ప్రభుత్వ లావాదేవీలు నిర్వహించే బ్యాంకుల శాఖలు యదావిధిగా పనిచేయాలని రిజర్వ్ బ్యాంక్ సూచించింది. ఆర్థిక సంవత్సరం ముగింపు సందరభంగా ప్రభుత్వ లావాదేవీలు, ఖాతాల్లోకి నగదు చెల్లింపులు, మలను యదావిధిగా కొనసాగించాలని స్పష్టం చేసింది.

# కాళేశ్వరం బ్యారేజీల డ్యామేజీలకు మా బాధ్యతలేదు

### కొవిడ్‌తో తలెత్తిన కూలీల కొరత పెంచిన ముప్పు

### ఎన్‌డిఎస్ఎ అధికారుల బృందం సుదీర్ఘ సమావేశం

**హైదరాబాద్, మార్చి 21,ప్రభాతవార్త:** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లోని మేడగడ్డ, అన్నారం బ్యారేజికి డిజైన్ లోపాల వల్లే డ్యామేజి జరిగిందని ఆయా బ్యారేజిల పనులు నిర్వహించిన కాంట్రాక్టర్ల ఏజన్సీలు సంజాయిషీ ఇచ్చుకున్నట్లు తెలిసింది. అన్నారం బ్యారేజికి డిజైన్ లోపాలతో తీవ్ర ముప్పు పొంచి ఉందని నిర్మాణ సంస్థ అఫ్కాన్ -విజేత-పిఈఎస్ జాయింట్ వెంచర్ తెలిపింది. ఎన్‌డిఎస్‌ఎ నిపుణుల కమిటీ గురువారం రెండోరోజు సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ ఇంజనీర్లతోపాటు మేడిగడ్డ అన్నారం సుందిళ్ళ ఆనకట్ట నిర్మాణం పనులు చేసిన కాంట్రాక్టు సంస్థల ప్రనతినిధులతో గురువారం రాత్రి పొద్దుపోయే వరకు సుదీర్ఘ సమావేశం జరిపారు.ఎన్‌డిఎస్‌ఎ కమిటీ ప్రతినిధి చంద్రశేఖర్ అయయర్ సెంట్రల్ డిజైన్ ఇంజనీర్లతో సమావేశమై సెంట్రల్ వాటర్‌అండ్ వపర్‌రీసెర్చ్ మోడల్ సడీస్‌లో గుర్తించిన డిజైన్ లోపాలను ముందుగా ఎందుకు తెలంగాణ నీటిపారుదలశాఖ గుర్తించలేకోయిందనే అంశమై అధికారులను ప్రశ్నించారు. బ్యారేజి,డ్యామ్ గేట్లు ఎత్తినప్పుడు నీటి త్వరణం ఎక్కువగా ఉండి ఆప్రాన్ ఏరియాపై పడి కాంక్రీట్ కొట్టకుపోతున్నా అధికారుల అత్యవసర చర్యలుతీసుకోవడంలో ఉదాసీనత వ్యవహరించడంపై లోతైన విచారణచేశారు. అన్నారం గేట్లు 10 సెంటీమిట్లనుంచి 30సెంటీమిట్ల ఎత్తు ఎత్తినా నీటి త్వరణం 15నుంచి 30 మీటర్లవరకు వచ్చి ఆప్రాన్ ఏరియాలో గోతులు పడ్డాయిని ఈ విషయం కూడా అధికారులకులేఖలో వివరించామని నిర్మాణసంస్థ తెలిపింది. చంద్రశేఖరన్ అయ్యార్ సభ్యులు డిజైన్ల సంబందించిన పూర్తి వివరాలు కాంట్రాక్టు ఏజెన్సీలతో మాట్లాడి తెలుసుకున్నారు. ఆనకట్టల నిర్వహణబాధ్యతలు చూసే ఆపరేషన్ అండ్ మేయింటెనెన్స్ విభాగం నుంచి కూడా సమగ్ర వివరాలు స్వీకరించారు. 2019లో సమస్య ఉత్పన్నమైనప్పు కోవిడ్ కారణంగా కార్మికుల కొరత కూడా ఉండటంతో తీసుకున్న చర్యలు అరకొరగానే ఉన్నాయని తెలిపారు. ఆనాటి లోపాలపై తనిఖీలకు లాక్‌డౌన్ మహమ్మారి కారణంగా మానవ వనరుల కొరత మెటీరియల్ కొరత కూడా కొంత మేరకు ప్రతిబంధం కల్పించిందని తెలిపారు. మేడిగడ్డ అన్నారం సుందిళ్ల ఆనకట్టలపై ఎన్‌డిఎస్‌ఎ కమిటీ సభ్యులు వివిధ రకాల సమాచారం రాబట్టారు.

# బిఆర్ఎస్ నుంచి ముథోల్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్‌లో చేరిక

### పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

### హాజరైన మంత్రులు సీతక్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి



గురువారం ముథోల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే గడ్డిగారి విఠల్‌రెడ్డిని కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీతక్క తదితరులు

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీకి వరుసగా షాక్స్ మీద షాక్స్ తగులుతున్నాయి. ఓవైపు సిట్టింగ్ ఎంపిలు, మరోవైపు మూడునెలల క్రితం శాసనసభ ఎన్నికలో ఎన్నికైన ఎమ్మెల్యే దానం నాగేందర్ ఇప్పటికే బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. మరికొంత మంది ఎమ్మెల్యేలు పార్టీ వీడుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్‌ను సంస్థాగతంగా బలహీన పరచాలనే వ్యూహంలో భాగాంగా గురువారం ముథోల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే గడ్డిగారి విఠల్‌రెడ్డిని కాంగ్రెస్‌లో చేర్చుకు న్నారు. గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పార్టీ కండువా విఠల్‌రెడ్డికి కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జీ మంత్రి సీతక్క, ఆర్అండ్‌బి మంత్రి కొమటిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి ఉన్నారు.

2014లో కాంగ్రెస్ పార్టీ తరుపున విజయం సాధించి కాంగ్రెస్ పార్టీకి రాజీనామాచేసి బిఆర్ ఎస్‌లో చేరారు. ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరుతారని చాలారోజులుగా ప్రచారం జరుగుతోంది. మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి విఠల్‌రెడ్డిలు ఇద్దరుకలిసి కాంగ్రెస్‌లో చేరుతారని భావించారు. ఇంద్రకరణ్ రెడ్డి రాకను స్థానిక కాంగ్రెస్‌నేతలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. దీనితో విఠల్‌రెడ్డి ముందుగానే కాంగ్రెస్‌లో చేరారు. ఆదిలాబాద్ జిల్లాలో బిఆర్ఎస్ దాదాపు ఖాళీ అయింది. మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేరిక సాకుగా చేసుకొని కాంగ్రెస్‌లో చేరారు. మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ కూడా బిఆర్ఎస్ వదిలి కాంగ్రెస్‌లో చేరారు.

# తెలంగాణలో ఎన్టీపి స్టేజ్ 2కు అప్రూవల్

### ఒప్పందాలపై సంతకాలు చేయని రాష్ట్ర ప్రభుత్వం

### ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆర్టీఐకి ఎన్టీపిసి సమాధానం

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త :** తెలంగాణలోని ఎన్టీపీసీ స్టేజ్ 2కు సంబంధించి 3న800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి నిమిత్తం అప్రూవల్ ఇచ్చినట్లు ఎన్టీపీసీ స్పష్టం చేసింది. దీనికి కావాల్సిన నీటిని యల్లంపల్లి బ్యారేజ్ నుండి గోదావరి నీటిని ఇచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం ముందుకొచ్చిందని తెలిపింది. తెలంగాణలోని ఎన్టీపీసీ థర్మల్ విద్యుత్ కేంద్రానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమాచార హక్కు చట్టం కింద ఎన్టీపీసీకి దరఖాస్తు చేసుకుంది. ఈ నేపథ్యంలో ఉత్తరప్రదేశ్‌లోని ఎన్టీపీసీ వాటి వివరాలను అందచేసింది. ఇందుకు సెంట్రల్ వాటర్ కమిషన్ అనుమతి విషయమై పరిశీలనలో ఉందని పేర్కొంది. ఈ యూనిట్‌కు బొగ్గును సరఫరా చేసేందుకు సింగరేణి కాలరీస్ అంగీకరించిందని తెలియచేసింది. అయితే థర్మల్ పవర్ యూనిట్ స్టేట్ 2 విషయమై ఎన్టీపీసీతో చేసుకున్న ఒప్పందాలపై తెలంగాణ ప్రభుత్వం ఇంకా ఎటువంటి సంతకాలు చేయలేదని తేల్చిచెప్పింది. అంతేకాకుండా ఈ థర్మల్ విద్యుత్ కేంద్రంలో ఉత్పత్తి అయ్యే కరెంటు కొనుగోలు విషయం ఇతర రాష్ట్రాలు, ఏజెన్సీలతో కాని ఎటువంటి ఒప్పందాలు చేసుకోలేదని పేర్కొంది. అలాగే 2న800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఎన్టీపీసీ స్టేజ్ 1 యూనిట్ నిర్మాణానికి 11,572 కోట్ల రూపాయల మేర వ్యయం చేసినట్లు వివరించింది.

# గాడ్‌ఫాదర్‌లు లేకనే మాదిగలకు సీట్లు, పదవులు దక్కడం లేదు

### కాంగ్రెస్, బిఆర్ఎస్ సీట్ల కేటాయింపులో తీవ్ర అన్యాయం

### ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ




గురువారం ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ తదితరులు

**హైదరాబాద్, మార్చి 21,ప్రభాతవార్త:** కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు మాదిగలకు సీట్లు కేటాయింపులో అన్యాయం చేశాయని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ అన్నారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు మాదిగల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీలో మాదిగలకు గాఢ్‌ఫాదర్ లేకనే పదవులు,సీట్లు దక్కడం లేదన్నారు. రాష్ట్రంలో రెడ్డి ముఖ్యమంత్రి ఉంటే ..మాల సామాజిక వర్గం నుంచి డిప్యూటీ సిఎం ఉన్నారు.

అలాగే భట్టివిక్రమార్క సోదరుడు మల్లురవి క్యాబినేట్ హోదాలో ఢిల్లీలో ప్రభుత్వ అధికార ప్రతినిధిగా ఉండగా స్పీకర్ గడ్డం ప్రసాద్‌కూడా మాల సామాజికవర్గమేనన్నారు.కానీ 30ఏళ్లుగా పార్టీకి సేవలందిస్తున్న మాదిగ సామాజిక వర్గానికి చెందిన సంపత్‌కుమార్‌కు మాత్రం అవకాశం ఇవ్వడం లేదన్నారు. ఎందుకంటే వారికి గాడ్‌ఫాదర్లు ఉండటం వల్ల సీట్లు ,పదవులు దక్కుతున్నాయన్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు, అంతకుమందు పనిచేసిన దామోదర సంజీవయ్య, బి.శంకరానంద్ కూడా మాల సామాజిక వర్గానికి చెందినవారేన్నారు. కావున తెలంగాణలో మాదిగ జనాభా చూడరు తమ నాయకుల సేవలు పరిగణలోకి తీసుకోరన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలో 85శాతం మాదిగల ఉంటే జాతీయ కార్యదర్శిగా సొంతజిల్లాలో పోటీ చేస్తానంటే సపంత్‌కుమార్‌కు ప్రాధాన్యత ఇవ్వడం లేదని మండిపడ్డారు. ఇదే సమయంలో బిజెపి మాదిగలకు 2సీట్లు కేటాయించిందని ఎడిసిడి వర్గీకరణకు సైతం అనుకూలంగా ఉందన్నారు. కావున తాము బిజెపికి మద్దతిస్తూ గెలిపించడానికి సర్వశక్తుల ప్రయత్నిస్తామన్నారు. బిజెపికి పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లువేసి ,ప్రధాని వమోదీ, బిజెపి స్టేట్ ఛీఫ్ కిషన్‌రెడ్డి అండగా నిలబడతామని ఆయన పేర్కొన్నారు.

### వివాహేతర బంధానికి అడ్డొస్తున్నాడని

# కొడుకును కడతేర్చిన కన్నతల్లి

### నీటితొట్టిలో పడేసి ప్రమాదంగా చిత్రీకరించే యత్నం!



హరికృష్ణ (ఫైల్)

**బిజినేపల్లి, మార్చి 21, ప్రభాతవార్త :** కంటేనే అమ్మ అని అంటే ఎలా కడుపు తీపి లేని అమ్మ రాతి బొమ్మే కదా అన్న సినీ కవి పాటను నిజం చేస్తూ జరిగిన సంఘటన పలువురని కంటతడి పెట్టించింది. అల్లిపూర్ గ్రామంలో ఓ తల్లి తన చేష్టలకు అడ్డుస్తున్నాడని కన్న కొడుకునే కడతేర్చిన విషాదకర సంఘటన చోటు చేసుకుంది. గురువారం పోలీసులు కుటుంబీకులు తెలిపిన వివరాల మేరకు అల్లీపూర్ గ్రామానికి చెందిన డేగ రవిందర్, డేగ లక్ష్మిలు భార్యాభర్తలు. వీరికి ముగ్గురు కొడుకులు. పెద్ద కుమారులు ఇద్దరు గురుకుల పాఠశాలలో అక్కడే ఉండి విద్యాభ్యాసం చేస్తున్నారు. చిన్నవాడైన హరికృష్ణ తల్లిదండ్రుల వద్దే చేదోడుగా ఉంటూ గ్రామంలో చదువుతున్నాడు. వ్యవసాయం చేస్తూ జీవనం సాగించే కుటుంబంలో రవిందర్ మద్యానికి బానిస కావడంతో లక్ష్మి అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తితో అక్రమ సంబంధం ఏర్పరచుకుంది. హరికృష్ణ తన చేష్టలకు అడ్డు వస్తున్నాని కన్న కొడుకునే కడుపు తీపి లేకుండా హతమార్చింది. రవిందర్ గాఢ నిద్రలో ఉండగా హరికృష్ణ (11)ను తలపై మోదడంతో అక్కడికక్కడే స్పృహ తప్పిపోయాడు. మృతి చెందాడు అనుకుని బెడ్‌షీట్లో చుట్టి ఇంటి ముందున్న నీటి తొట్టిలో పడేసి ప్రమాద సంఘటనగా చిత్రీకరించే ప్రయత్నం చేసింది. ఉదయాన్నే కుటుంబీకులు, గ్రామస్తులు బాలున్ని ఆసుపత్రికి తరలించి చికిత్సలు చేసే ప్రయత్నం చేశారు. అప్పటికే హరికృష్ణ తలకు తీవ్ర గాయమై మృతి చెందినట్లు వైద్యులు పేర్కొనడంతో అనుమానంతో తల్లిని ప్రశ్నించారు. తానే కొడుకునే చంపినట్లు ఒప్పుకోవడంతో పోలీసులకు సమాచారం ఇచ్చి లక్ష్మిని అప్పజెప్పారు. తండ్రి రవిందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగశేఖర్‌రెడ్డి తెలిపారు.

## తెలుగు రాష్ట్రాల్లో 96 శాతం మంది మాంసాహారులే

### స్టాటిక్స్ ఆఫ్ ఇండియా నివేదిక వెల్లడి

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో 96 శాతం మంది మాంసాహారులు ఉన్నారు. జాతీయ సగటు కంటే 20 శాతం అధికంగా ఉన్నట్లు తేలింది. దేశవ్యాప్తంగా ప్రతీ వంద మందిలో 70 శాతం మంది మాంసాహారంపై మొగ్గు చూపారు. దేశంలోనే లక్షద్వీప్‌లో 100 శాతం మంది మాంసాహారులు కాగా, తర్వాత స్థానంలో కేరళ 98 శాతం, పుదుచ్చేరి 97 శాతం, తమిళనాడు 96.4 శాతం, తెలంగాణ 96 శాతం, ఆంధ్రప్రదేశ్ 96 శాతం మంది మాంసాహారులు ఉండగా, అత్యల్పంగా రాజస్థాన్‌లో 32.4 శాతం మంది ఉన్నారు. స్టాటిక్స్ ఆఫ్ ఇండియా మాంసాహార వినియోగంపై తాజా నివేదికలో వెల్లడించింది. తెలంగాణలో గత ఏడాది కంటే ప్రస్తుత ఏడాది 5 శాతం మాంసాహార వినియోగం పెరిగింది. కాగా పురుషులతో పోల్చితే మాంసం తినే మహిళల సంఖ్య గణనీయంగా తగ్గుతోందని పేర్కొంది. వారానికి ఒకసారి కూడా తినని మహిళళు 39 శాతం మేర ఉన్నట్లు తేలింది. అదే పురుషులైతే వారానికి ఒకసారైనా తినేవారు 49 శాతం మంది ఉన్నారు.

## సిఎం రేవంత్‌కు కార్పొరేషన్ చైర్మన్‌ల ధన్యవాదాలు

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** కొత్తగా నియామకమైన కార్పొరేషన్ చైర్మన్‌లు గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని నివాసంలో కలుసుకొని ధన్యవాదాలు తెలిపారు. కార్పొరేషన్ చైర్మన్‌ల జాబితా విడుదల చేసిన తరువాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాహుల్ న్యాయయాత్ర ముగింపు కోసం ముంబాయికి వెళ్ళి అటునుంచి అటు ఢిల్లీకి వెళ్ళిపోవడంతో కొత్తగా నామినేటెడ్ పదవులు పొందిన వారికి ఆయన అందుబాటులో లేకుండా పోయారు.

గురువారం రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని నివాసంలో బిసి ఆర్థిసహకారసంస్థ చైర్మన్ టిపిసిసి ఒబిసి సెల్ చైర్మన్ నూతి శ్రీకాంత్ కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఆర్అండ్‌బి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి కూడా అక్కడ ఉన్నారు. వికలాంగుల పెరిక కుల సంక్షేమం కోసం ముత్తినేని వీరయ్య కృషిచేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు.

దివ్యాంగుల ఫైనాన్స్ కోఆపరేషన్ చైర్మన్‌గా నియమించినందుకు రేవంత్‌రెడ్డిని ముత్తినేని వీరయ్యకలుసుకొని కృతజ్ఞతలు తెలిపారు. పురగిరి క్షత్రియ పెరిక సామాజిక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం గొప్ప అంశమనిఅన్నారు. కాంగ్రెస్ కార్యకర్తనైన నన్ను అతి చిన్న వయస్సులోనే ఫిషరీస్ కో ఆపరేటివ్ సొసైటీకి చైర్మన్‌గా అవకాశం కల్పించారని మీకు ఎప్పటికి రుణపడి వుంటానని ఫిషరీష్ కోఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్ చైర్మన్ మెట్టుసాయికుమార్ అన్నారు. ముఖ్యమంత్రిరేవంత్‌రెడ్డిని కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ధన్యవాధాలు తెలిపారు.

## రజాకార్ నిర్మాత గూడూరుకు బెదరింపు కాల్స్

### సెక్యూరిటీగా సిఆర్‌పిఎఫ్ కమాండర్లు

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** తెలంగాణ సాయుధ పోరాటంపై ఈ నెలలో విడుదలైనా రాజకార్ సినిమా నిర్మాతకు బెదరింపు కాల్స్ వచ్చాయి. సినిమా నిర్మాత, బిజెపి సీనియర్ నేత గూడూరు నారాయణరెడ్డికి అపరిచిత వ్యక్తులు బెదిరింపు కాల్స్ చేశారు.

రజాకార్ సినిమా విడుదలై విజయవంతంగా నడుస్తున్న నేపథ్యంలో సుమారు 1100 బెదిరింపు కాల్స్ వచ్చాయి. తనకు రక్షణ కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా బెదిరిపు కాల్స్‌పై ఫిర్యాదు చేసి విచారణ జరపాలన్నారు.

కేంద్రం తక్షణమే స్పందించి తక్షణమే ఆయనకు 1+1 సిఆర్‌పిఎఫ్ కమాండర్లను కేటాయించింది. తెలంగాణ విముక్తి పోరాటం నేపథ్యంలో సాగే చారిత్రక కథాంశంలో రూపిందిన సినిమా అన్నారు. రాజకీయంగా ఎన్నో వివాదాలకు కేంద్రంగా నిలిచిన ఈ చిత్రం అనేక అడ్డంకులను ఎదుర్కొని ఈనెల 15న సినిమా విడుదల అయింది.

# కాంగ్రెస్ ఆర్థిక మూలాలపై బిజెపి కుట్రపూరిత దాడి

### భారత ప్రజాస్వామిక వాతావరణం కలుషితంచేస్తున్న పిఎం మోడీ

### రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు



గురువారం గాంధీభవన్‌లో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ బ్యాంకు అకౌంట్లు సీజ్ చేసినందుకు నిరసన వ్యక్తం చేస్తున్న మహిళా కాంగ్రెస్ నాయకులు

**హైదరాబాద్, మార్చి 21,ప్రభాతవార్త:** లోక్‌సభ ఎన్ని కలలో కాంగ్రెస్ ప్రభంజనం సృష్టించ బోతుందని గుర్తించిన భారతీయ జనతా పార్టీ కాంగ్రెస్ బ్యాంకు ఖాతాలను స్తంభింపచేసి ఆర్థిక మూలాలపై కుట్రపూరిత దాడి చేస్తున్నదని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షు రాలు మొగిలి సునీతారావు ఆరోపించారు. గురువారం గాంధీభవన్‌లో అఖిల భారత కాంగ్రెస్ బ్యాంకు అకౌంట్లు సీజ్ చేసినందుకు మహిళా కాంగ్రెస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మొగిలి సునీత మాట్లాడుతూ నరేంద్రమోడీ రాహుల్‌గాంధీ ప్రధాన మంత్రి కాకుండా అడ్డుకునేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. భారత్ జోడోయాత్ర, న్యాయ యాత్ర తో ప్రజల్లో వచ్చిన స్పందనచూసి ఓర్వలేక ప్రజలనుంచి వచ్చి విరాళాలను స్థంబింప చేశారని ఆమె ఆరోపించారు.

మా డబ్బులను బలవంతంగా బిజెపి లాక్ చేసిందని ఆమె ఆరోపిం చారు. రాబోయే లోక్‌సభ ఎన్నికలలో ప్రజలలే బిజెపి కి బుద్ధిచెబుతారు. దేశంలో ఎక్కు సీట్లు గెలిపించి రాహుల్‌ను ప్రధాన మంత్రి చేయాలని ప్రజలు కంకణం కట్టుకున్నారని ఆమె అన్నారు. బిజెపి ప్రభుత్వం చిల్లర రాజకీయాలు మాని ఎన్నికలలో నిష్పక్షపాతంగా ప్రచారం చేసుకొని విధానాలు వ్యక్తికరించి ప్రజల నుంచి ఓటు పొందాలని ఆమె సవాల్ చేశారు. ఎలక్టోరోల్ బాండ్ బిజెపి ఎన్నో అక్రమాలు చేసి విదేశాలలో భారత దేశ సమగ్రత దెబ్బతీసేవారి నుంచి కూడా విరాళాలు స్వీకరించిందని ఆమె ఆరోపించారు. తెలంగాణలో రాహుల్ గాంధీ సోనియాగాంధీ ఆశయాలకు అనుగుణంగా ఆపాలన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేస్తున్నారని మహాలక్ష్మి పథంక ఉచితబస్సుప్రయాణం, అంగన్‌వాడీలకు జీతాలు పెంపు, ఆర్టీసికి జీతాలు పెంపు, ఆశావర్కర్‌ల జీతాల పెంపు , 500 రూపాయల కుసిలెండర్‌లు యువతకుఉద్యోగాలు ఇచ్చారనిఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో శంబుల ఉషాశ్రీ, కవిత,అధిత స్వప్న తదితరలు పాల్గొన్నారు.

# సెల్ఫ్ అసెస్‌మెంట్ స్పందన అంతంత మాత్రమే

### నాలుగున్నరేళ్లలో 1,69,593 దరఖాస్తులే!

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా పురపాలికలలో సెల్ఫ్ అసెస్‌మెంట్ స్పందన ఆశించిన స్థాయిలో రావడం లేదు. 2020 సంవత్సరంలో సెల్ఫ్ అసెస్‌మెంట్ ప్రారంభించినప్పటికీ ప్రజలు ఎవరూ ఆసక్తి చూపించడం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 33 జిల్లాల పరిధిలో ఉన్న పురపాలికల్లో గడిచిన నాలుగైదు సంవత్సరాలుగా 1,69,593 దరఖాస్తులు మాత్రమే అందాయి. అంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో తెలిసింది. ప్రతి సంవత్సరం వేలాదిగా నివాసాలకు ప్రభుత్వం అనుమతి ఇస్తుంది. ఇక పాత నివాసాలు కూడా లక్షల్లో ఉన్నాయి. వాటిలో అసెస్‌మెంట్ చేసుకోని నివాసాలు లక్షల్లో ఉన్నాయి. వీటన్నింటిని అసెస్‌మెంట్ చేయడం ద్వారా భారీ ఆదాయం వచ్చే అవకాశం ఉంటుంది. అన్ని కలిసిన పురపాలికలకు ఆశించిన స్థాయిలో ఆదాయం రావడం లేదు. పురపాలికలకు సంబంధించిన ఆదాయం విషయంలో అధికారులు దృష్టిసారించడం లేదు. దీంతో వచ్చే ఆదాయం అంతంత మాత్రంగానే ఉంది. ప్రజలు కార్యాలయాలకు రాకుండా సెల్ఫ్ అసెస్‌మెంట్ చేసుకోవాలంటూ పురపాలక శాఖ అధికారులు ప్రకటించారు. సెల్ఫ్ అసెస్‌మెంట్ విధానాన్ని 2020 నవంబరు 23వ తేదిన ప్రారంభించారు. అప్పటి నుంచి ఈనెల 21వ తేది వరకు మొత్తం దరఖాస్తులు 1,69,593 అందగా, వాటిలో 16,678 దరఖాస్తులు తిరిస్కరించారు. సర్టిఫికెట్‌లు జారీ చేసిన 1,52,915 ఉన్నాయి. తమ నివాసాలకు సంబంధించి సెల్ఫ్ అసెస్‌మెంట్ చేసుకునే విధానాన్ని పురపాలక శాఖ ప్రారంభించింది. సెల్ఫ్ అసెస్‌మెంట్‌పై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడంలో పురపాలక శాఖ విఫలమైందన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రజలకు అధికారుల చుట్టూ తిరగకుండా, దళారులను ఆశించకుండా ఈ విధానాన్ని ప్రారంభించింది. దీనిపై పూర్తిస్థాయిలో ప్రచారం నిర్వహించాల్సి ఉంది. కానీ అలా చేయడం లేదు. దాదాపు నాలుగున్నర సంవత్సరాలు కావోస్తోంది అధికారులు ఇప్పటికైనా దృష్టిసారించి సెల్ఫ్ అసెస్‌మెంట్‌పై ప్రచారం నిర్వహించాల్సిన అవసరం ఎంతైనాఉంది.

వార్త


ప్రపంచంలో అన్నింటి కన్నా కష్టమైన విషయం ఎదుటి వ్యక్తిని అర్థంచేసుకోవడమే.

-అలివర్ గోల్డ్‌స్మిత్

# ఏదీ పౌష్టికాహారం?

గత ఏడున్నర దశాబ్దాలుగా ఎన్ని పథకాలు ప్రవేశపెట్టినా, మరెన్ని లక్షల కోట్ల రూపాయలు వెచ్చించినా, వెచ్చిస్తున్నా ప్రజలను పౌష్టికాహార లోపం నుండి గట్టెక్కించలేకపోతున్నారు. ఇప్పటికే దేశంలో కోట్లాది మంది పౌష్టికాహార లోపంతో రకరకాల అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్నారు. ప్రపంచ జనాభాలో పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న బాలల్లో ఇరవై శాతంపైగా భారతావనిలోనే ఉన్నారని ఐక్యరాజ్యసమితి నివేదికలు ఏనాటి నుంచో ఘోషిస్తున్నాయి. ఐదు సంవత్సరాలలోపు పిల్లల్లో దాదాపు నలభైశాతం మంది తక్కువ బరువుతో పుడుతున్నారని, వారిలో ఆరేడు శాతం మంది పుట్టిన ఐదేళ్లలోపలే మరణిస్తున్నారని నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ భూమ్మీద పుట్టిన ఎవరికైనా జీవించే హక్కు రాజ్యాంగం కల్పించింది. అలాంటిది కన్నులైనా సరిగ్గా తెరవని పసిగుడ్డులకు సరైన ఆహారం అందక చనిపోతే దానికి బాధ్యతవహించాల్సింది పాలక పెద్దలే. తల్లీబిడ్డకు పోషకాహారం అందివ్వలేకపోవడం పాలకుల బాధ్యతారాహిత్యం కిందికే వస్తుంది. అందుకోసం దేశవ్యాప్తంగా కొత్త పథకాలు ప్రవేశపెట్టకపోతే పోయారు. ఉన్న పథకాలు ఏమేరకు అమలు చేస్తున్నారో, అర్హులైన వారిలో ఎంతమందికి అందిస్తున్నారో, దళారుల పాలు ఏ మేరకు అవుతున్నదో అధ్యయనం చేయడమే కాదు పర్యవేక్షణ కూడా అవసరం. పర్యవేక్షణాలోపం కారణంగా తల్లీబిడ్డలకు అందాల్సిన పౌష్టికాహారం పక్కదారి పట్టిన విషయం ఎన్నోసార్లు వెలుగు చూసింది. స్పష్టమైన ఆధారాలతో ఇలా అడ్డదారిలో తరలిపోతున్న పౌష్టికాహారం పట్టుబడినా, నిర్దిష్టమైన చర్యలు తీసుకోలేకపోవడంతో మళ్లీ మళ్లీ జరుగుతున్నాయి. ఇటీవల ప్రపంచ ఆహార నివేదిక వెల్లడించిన సమాచారం ప్రకారం 2020-21లో పౌష్టికాహార లోపంతో బాధపడేవారి సంఖ్య ఎనభై కోట్లకు పైగా ఉంది. 2014లో పోలిస్తే ఇది ముప్పై శాతం అధికం. పాకిస్థాన్‌లో పదిహేడు శాతం ప్రజలు పోషకాహార సమస్యలు ఎదుర్కొంటున్నట్లు సర్వేలు చెబుతున్నాయి. ఇక ప్రపంచవ్యాప్తంగా పోషకాహార లోపంతో బాధపడుతున్నవారిలో దాదాపు మూడోవంతు భారత్‌లోనే ఉన్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వే వెల్లడిస్తున్నది. దేశంలో పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారు. లక్షలాది మంది ఉద్యోగులు నిరంతరం కృషి చేస్తున్నారు. 1975లో ఆరేళ్లలోపు పిల్లలు, తల్లులకు, పౌష్టికాహారం అందించేందుకు ఆనాటి కేంద్ర ప్రభుత్వం సమీకృత శిశు అభివృద్ధి పథకాన్ని (ఐసిడిఎ) ప్రవేశపెట్టింది. ప్రధానమంత్రి మాతృవందన యోజన, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పథకం, తదితర కార్యక్రమాలు ఎన్నో కొనసాగుతున్నాయి. అయినా భారత్‌లో పోషకాహార లోపం ఎందరినో పట్టిపీడిస్తున్నది. 2022 ప్రపంచ ఆకలి సూచిలో భారత్ 121 దేశాల్లో 107స్థానంలో ఉంది. ఆరోగ్యపరంగా ముఖ్యంగా మహిళల్లో, చిన్నారుల్లో అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. ఐదేళ్లలోపు పిల్లలు దాదాపు ముప్పైశాతంపైగా వయసుకు తగిన ఎత్తుకుపెరగడం లేదు. మరో 19శాతం ఎత్తుకు తగిన బరువు ఉండడంలేదు. ముప్పైరెండుశాతం పిల్లలు ఎదుగుదల లోపాలను ఎదుర్కొంటున్నారు. జార్ఖండ్, మహారాష్ట్ర, అసొం, గుజరాత్, తదితర రాష్ట్రాల్లో ఈ పౌష్టికాహార సమస్యలు అధికంగా ఉన్నాయి. ఇంకోవైపు పదిహేనేళ్ల బాలికల నుండి యాభైయేళ్లలోపు మహిళలు దాదాపు రక్తహీనతతో బాధపడుతున్నారు. ఎనభైశాతానికి పైగా సూక్ష్మ పోషకాల కొరతను ఎదుర్కొంటున్నట్లు అంతర్జాతీయ అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పోషకాలు కలిగిన బియ్యాన్ని అందించే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు ప్రధాని ప్రకటించారు. 2030 నాటికి పిల్లల్లో తీవ్రమైన పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు మూడువేల మూడువందల యాభైనాలుగు కోట్ల రూపాయలు వ్యయంతో ప్రత్యేకపథకాన్ని తేవాలని ఒడిశా ప్రభుత్వం నిర్ణయించింది. మరికొన్ని రాష్ట్రాలు కూడా ఆ కోణంలో ఆలోచించి పథకాలు ప్రవేశపెడుతున్నాయి. పథకాలు, ఉద్దేశ్యాలు అన్ని సక్రమంగా ఉన్నా, సంతృప్తి కలిగించే విధంగా కన్పిస్తున్నా ఆచరణకు వచ్చేసరికి కాగితాలకే పరిమితమవుతున్నాయి. మధ్యదళారుల ప్రమేయం పెరిగిపోతున్నది. వాస్తవంగా చూసినా భారత్‌లో గత దశాబ్దకాలంగా ఆహార ధాన్యాల ఉత్పత్తులకు కొరతలేదు. రికార్డు స్థాయిలో దిగుబడులు ఉన్నాయి. గత ఆర్థిక సంవత్సరంలో పరిశీలించినా లక్షలకోట్ల టన్నుల దిగుబడులు వచ్చాయి. ఇలా ఆహారోత్పత్తులు భారీగా పెరుగుతున్నా, అందరికీ రెండుపూటల ఆకలి తీర్చేందుకు తిండి గింజలు అందించలేకపోతున్నాం. మరొకపక్క పాఠశాలల్లో కనీసపారిశుధ్య సౌకర్యాలు లేకపోవడంవల్ల అంటువ్యాధులకు కేంద్రాలుగా మారుతున్నాయి. మరుగుదొడ్లు లేకపోవడం, పరిశుభ్రత పాటించకపోవడం సమస్యలను పెంచుతున్నాయి. సమగ్ర శిశుఅభివృద్ధిపథకం కింద మాతాశిశు సంరక్షణ కోసం పౌష్టికాహారం అందించే అంగన్‌వాడీలు లక్ష్యానికి దూరంగా ఉన్నాయని 'కాగ్' ఏనాటి నుంచో హెచ్చరిస్తూనే ఉంది. ఆ నివేదికలను పట్టించుకునేవారే లేరు. ఇవన్నీ పాలకులకు తెలియందికూడా కాదు. అలాంటి పరిస్థితుల్లో పథకాల గురించి ఆలోచించకపోయినా ప్రస్తుతం ఉన్న పథకాల్లోనే లోపాలను సవరించి పర్యవేక్షణ పెంచితే కొంతమేరకైనా లక్ష్యాన్ని చేరుకోగలుగుతాం.

మనిషి విజయం ఆర్జించిన డబ్బును బట్టికాక సాధించిన మనశ్శాంతిని బట్టి ఉంటుంది.



అరిస్టాటిల్

సాధన లేకుండా విజయాన్ని ఆశించడం ఎడారిలో మంచినీళ్ల కోసం వెతకడం వంటిది.



విశ్వేశ్వరయ్య

# నీటి వనరుల అదృశ్యం ప్రాణికోటికి శాపం

**లోతైన భూ గర్భజలాలు తరిగిపోవడానికి మానవతప్పిదాలే కారణం. మనకు కావలసిన నీటికంటే అధికశాతం నీటిని భూగర్భం నుండి వెలుపలికి తీసేస్తున్నాం. తక్కువ నీటితో ఎక్కువ పంటలు పండేవిధానం ఆచరణ రూపం ధరించాలి. అడవులను నరకడం అరికట్టాలి. వంటపొలాల సరిహద్దుల్లో చెట్లనుపెంచే పాతకాలపు పద్ధతి పురుడుపోసుకోవాలి. వంట భూముల్లో చిన్నచిన్న చెరువులు తవ్వి, నీటి నిల్వలను పెంచుకోవాలి. నీటిపారుదల ప్రాజెక్టులను సత్వరమే పూర్తిచేయాలి. నదుల అనుసంధానం ద్వారా కరవుప్రాంతాలను సైతం సస్యశ్యామలం చేయవచ్చు. పర్యవేక్షణలేని ఏ రంగమైనా పతనమవుతుంది. జలం విలువ తెలియని జనం మనుగడ దుస్సాధ్యం.**



సుంకవల్లి సత్తిరాజు

ఐక్యరాజ్యసమితి ప్రపంచ మానవాళికి ఉపయోగపడే అనేకకార్యక్రమాలను చేపడుతున్నది. అనేక విషయాలపై మేథోమథనంచేస్తూ, ముంచుకొస్తున్న సమస్యలపై ప్రపంచదేశాలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నది. ఐ.రా.స వంటి అంతర్జాతీయ వేదికలు ప్రజలను వివిధ అంశాలపై భాగస్వామ్యం వహించేవిధంగా కార్యాచరణ ప్రణాళికలను రూపొందించడం ముదావహం. ప్రస్తుత ప్రపంచాన్ని వేధిస్తూ, రాబోయే తరాలకు శాపంగా పరిణమించబోతున్న జలసమస్యపై దృష్టి సారించి, మానవాళిని రాబోయే నీటి సంక్షోభం నుంచి కాపాడవలసిన బాధ్యత ప్రపంచ దేశాల ప్రభుత్వాలపైన, అంతర్జాతీయ సంస్థలపైనా ఎంతైనా ఉంది. అధఃపాతాళానికి అడుగంటుతున్న జలవనరులు మానవ మనుగడకు ప్రమాద సంకేతాలు. ఆకాశ హర్మ్యాలు పెరిగిపోతున్నాయి. జనావాసాలు కాలుష్యంలో కూరుకుపోతున్నాయి. జనావసరాలకు తగిన జలవనరులు లేవు. ప్రపంచంలోని పలుదేశాలతోపాటు మనదేశంలో కూడా జలవనరులు అధఃపాతాళానికి చేరుకుంటున్న పరిస్థితుల నేపథ్యంలో మానవాళి మనుగడ ప్రశ్నార్థకమైపోయింది. ప్రపంచంలో ధనం కంటే విలువైనది జలం. జలాన్ని ధనంతో పోల్చడం హాస్యాస్పదం. ఎంత ధనమున్నా తరిగిపోతున్న జలనిధులను తిరిగి పొందే అవకాశం లేదు. మన విశ్వం ఒక పెద్ద విస్ఫోటనం వలన ఏర్పడిందని, దాని ఫలితంగానే నేల, నీరు ఏర్పడ్డాయని చెబుతుంటారు. బిగ్ బ్యాంగ్ థియరీని దీనికొక ఉదాహరణగా పేర్కొంటారు. ప్రాణికోటి మనుగడకు జలం అత్యంత అవశ్యకం. మానవ శరీరం సుమారు 70 శాతం నీటితో నిండి ఉంటుంది. అలాంటి ప్రాధాన్యత గల ప్రాణాధారమైన నీరే కరవైతే మానవాళి మనుగడ లేనేలేదు. ఇప్పటికే ఈ సుందరమైన భూగ్రహం మానవ తప్పిదాలతో విధ్వంసమైపోయే పరిస్థితులు నెలకొంటున్నాయి. వాతావరణ మార్పులతో, కాలుష్య కారకాలతో మానవ జీవనం అల్లకల్లోల సాగరంలా మారిపోయింది. యుద్ధాలతో, అశాంతితో, ఆకలితో, అధికజనాభాతో రోగాలతో ప్రకృతి బీభత్సాలతో మానవ మనుగడ అత్యంత సంక్లిష్టంగా మారిన నేపథ్యంలో ప్రాణాధారమైన నీరుకూడా సకల దుర్గంధాలతో నిండిపోవడం, భవిష్యత్తులో నీరే కనుమరుగయ్యే పరిస్థితులు దాపురించడం మానవ కల్పితమే. ముమ్మాటికీ మానవ తప్పిదమే అని చెప్పకతప్పదు. ప్రస్తుత 800 కోట్ల ప్రపంచ జనాభా మరింత పెరిగేసూచనలు కనిపిస్తున్నాయి. పెరిగిన జనాభాతోపాటు వారి అవసరాలకు సరిపడా వనరులను పెంచలేం. జనాభా పెరుగుదల ఫలితంగా ప్రకృతిని విధ్వంసం చేయవలసి వస్తున్నది. సహజవనరులు తరిగాయి. నీటి అవసరాలు పెరిగాయి. నీటి శాతం తరిగింది. 2040 నాటికి నీటికోసం దారుణమైన పోరాటాలు జరిగే అవకాశం ఉంది. నీటి లభ్యత మృగ్యమైన మరికొద్ది దశాబ్దాల్లో మానవ మనుగడ కడుదుర్లభంగా మారే అవకాశాలున్నాయి. 2050 నాటికి నీటి లభ్యత లేక స్నానాలు మాని, రసాయన లేపనాలతో జీవించవలసి వస్తుందని 'కెమికల్ బాత్' ప్రత్యామ్నాయంగా రాబోతుందని మన క్షిపణి పితామహుడు అబ్దుల్ కలాం ఏనాడో హెచ్చరించారు. మొత్తం జలసంపదలో ఒకవంతు మాత్రమే నేలపైన, మూడొంతులు సముద్రాల్లో నిండి ఉండడంవలన సముద్రజలాలు ఉప్పుతోకూడుకుని నిరుపయోగంగా మారిన దశలో మనకు లభ్యమయ్యే 2.5 శాతం నీటి వనరులతోనే మన అవసరాలు తీర్చుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. మానవాళి ఉపయోగించడానికి ఒక శాతం కంటే తక్కువ నీరు లభ్యమవుతున్నదని కొన్ని నివేదికలు సూచిస్తున్నాయి. ప్రస్తుత నీటికొరత, నీటి కాలుష్యం, పారిశుధ్య లోపాల వలన అనేక అంటువ్యాధులు



ప్రబలుతున్నాయి. ఇప్పటికీ మనదేశంలో 163 మిలియన్ల మందికిపైగా ప్రజలు సరైన నీరు లేక బాధపడుతున్నారని 200 మిలియన్లకుపైగా ప్రజానీకం పారిశుధ్య సమస్యలతో బాధపడుతున్నారని, సురక్షితం కాని నీటిని వినియోగించడం వలన 20 శాతంపైగా వ్యాధులు ప్రబలుతున్నాయని కొన్ని నివేదికలు సూచిస్తున్నాయి. ఇప్పటికీ భారతదేశంలో 50 శాతానికిపైగా ప్రజలు వ్యవసాయం మీదనే ఆధారపడి బతుకుతున్నారు. వ్యవసాయానికి సరిపడా నీరు అందించలేక పంటల విస్తీర్ణం తగ్గి, భవిష్యత్తులో దేశ ఆర్థిక పరిస్థితి మందగించే అవకాశాలను తోసిపుచ్చలేం. ఢిల్లీ, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ వంటి నగరాలు రాబోయే రోజుల్లో తీవ్రమైన నీటికొరతను ఎదుర్కోవలసి ఉంటుంది. నాణ్యతాపరమైన తాగునీటి వినియోగంలో కూడా భారత్ వెనుకబడే ఉంది. అంతర్జాతీయ సంస్థలు జరిపిన సర్వే గణాంకాలను బట్టి నీటినాణ్యతా ప్రమాణాల్లో భారత్ అట్టడుగుస్థాయిలో, ఆందోళనకరమైన స్థితిలోఉందని తెలుస్తున్నది. కలుషితమైన నీటి వినియోగం మానవ ఆరోగ్యంపై తీవ్రప్రభావం చూపుతున్నది. ఆహారం విషతుల్యంగా మారుతున్నది. భారతదేశంలో ప్రజలకు సరఫరా కాబడే నీటిలో 70శాతం ప్రమాదకరమైన కలుషితాలతో నిండి ఉన్నట్లు ఒక అంచనా. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం ప్రపంచంలో ప్రతీ యేటా 3.5 మిలియన్ల మంది ప్రజలు నీటి నాణ్యతా ప్రమాణాల లోపం వలన తలెత్తుతున్న వ్యాధులకు మృత్యువాత పడుతుండడం గమనార్హం. పురుగుమందుల అవశేషాలతో, లోహాలతో తాగునీరు ప్రమాదకరమైన స్థాయికిచేరింది. పరిమితమైన జలవనరుల వలన ప్రపంచంలోని పేద దేశాలు భవిష్యత్తులో నీటి సమస్యతో సతమతమయ్యే సూచనలు కానవస్తున్నాయి. మారిన ప్రమాణాల దృష్ట్యా స్వచ్ఛజలం అనే పదానికి బదులు సురక్షితజలం అనడంసబబు. ఆరోగ్యకరమైన నీరే తాగునీరు. వైరస్, బ్యాక్టీరియాలు ఇతర హానికారకాలు లేని తాగడానికి వీలైననీటిని ఆరోగ్యకరమైన జలం అనవచ్చు. శుద్ధిచేసి ప్రజలకు ఆరోగ్యకరమైన నీటిని అందించడమే ప్రపంచం ముందున్న సమస్య. తాగునీటితోపాటు, సాగునీరు, పరిశ్రమలు, ఫార్మారంగాలే కాకుండా ఇతర రంగాలన్నీ నీటిపై ఆధారపడి ఉన్నాయి. భవిష్యత్తులో నీటి అవసరాలు మరింత పెరగనున్న దృష్ట్యా, నీటి వనరులను పొదుపుగా వాడుకోవాలని ఐక్యరాజ్యసమితి సూచించింది. 1992వ సంవత్సరంలో ఐ.రా.స బ్రెజిల్‌లోని 'రియో డి జెనీరో'లో నిర్వహించిన ఒక సదస్సులో నీటి అవశ్యకత గుర్తించి ఒక తీర్మానం ఆమోదించింది. 1993మార్చి 22వ తేదీన ప్రప్రథమంగా ప్రపంచ జలదినోత్సవం (వరల్డ్ వాటర్ డే)జరిగింది. అప్పటినుండి ప్రతిసంవత్సరం మార్చి 22వ తేదీని ప్రపంచ దేశాలన్నీ జలదినోత్సవంగా పాటిస్తున్నాయి. 2030సంవత్సరం నాటికి అందరికీ పరిశుభ్రమైన నీరు అందించడమే ధ్యేయంగా ప్రారంభమైన ప్రపంచ జలదినోత్సవాలు నీటి విలువను గుర్తిస్తూ ప్రజలకు స్వచ్ఛమైన జలాన్ని అందించడం, నీటి వినియోగాన్ని తగ్గించుకోవడం, వృధాగా కడలిలో కలుస్తున్న నీటిని ప్రాజెక్టులను నిర్మించడం ద్వారా వినియోగంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాయి. ఆధునిక వ్యవసాయ పద్ధతులతో నీటి వినియోగాన్ని తగ్గించుకోవాలి. ప్రజలు తలచుకుంటే సాధించలేనిదంటూ ఏమీ లేదు. ఎడారి రాష్ట్రమైన రాజస్థాన్‌లో ప్రజలంతా సంఘటితమై వ్యవసాయక్షేత్రాల్లో కుంటలను తవ్వి భూగర్భ సంపదను పెంచినవిషయం అందరికీ ఆదర్శప్రాయంకావాలి. కనుమరుగవుతున్న నాగానది సంరక్షణలో భాగంగా తమిళ ప్రజలు బావులుతవ్వి భూగర్భవర్షపు నీటిని వృధాగాపోకుండాచేసి, భూగర్భజలాలను పెంచి నాగానదిని పునర్జీవింపచేయడం ప్రశంసనీయం. ప్రతి ఒక్కరూ రాబోయే తరాలను దృష్టిలో ఉంచుకుని నీటి అవశ్యకత గురించి వివరించాలి. ఇంకుడు గుంతలు, వాటర్ హార్వెస్టింగ్ వంటి పద్ధతులపై అవగాహన పెంచుకోవాలి. ప్రభుత్వాలు నీటికొరతకు పరిష్కారమార్గాలుచూపాలి. పట్టణీకరణ వలన ఏర్పడుతున్న నీటి కొరతను అధిగమించాలి. పట్టణాలకు వలసలను అరికట్టాలి. వ్యర్థజలాలను శుద్ధిచేసి వినియోగంలోకితేవాలి. లోతైన భూగర్భజలాలు తరిగిపోవడానికి మానవతప్పిదాలే కారణం. మనకు కావలసిన నీటికంటే అధికశాతం నీటిని భూగర్భం నుండి వెలుపలికి తీసేస్తున్నాం. తక్కువ నీటితో ఎక్కువ పంటలు పండేవిధానం ఆచరణ రూపం ధరించాలి. అడవులను నరకడం అరికట్టాలి. పంటపొలాల సరిహద్దుల్లో చెట్లనుపెంచే పాతకాలపు పద్ధతి పురుడుపోసుకోవాలి. పంట భూముల్లో చిన్నచిన్న చెరువులు తవ్వి, నీటి నిల్వలను పెంచుకోవాలి. నీటిపారుదల ప్రాజెక్టులను సత్వరమే పూర్తిచేయాలి. నదుల అనుసంధానం ద్వారా కరవుప్రాంతాలను సైతం సస్యశ్యామలం చేయవచ్చు. పర్యవేక్షణలేని ఏ రంగమైనా పతనమవుతుంది. జలం విలువతెలియని జనంమనుగడ దుస్సాధ్యం. ●

# ఓటుకు నోటు తీసుకుంటున్న ప్రజల మాటేమిటి?

తిప్పినేని రామదాసప్ప నాయుడు

ఇటీవల భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలోని ధర్మపీఠం లంచం, అవినీతి కేసుల్లో ప్రజాప్రతినిధులైన ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, విచారణ ఎదుర్కోవాలి. ఆరోపణలు నిరూపితమైన తరువాత శిక్షార్హులే అంటూ చారిత్రాత్మక తీర్పు చెప్పడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతుంది. ఈ మధ్యనే గుజరాత్‌లో బాల్కిసో కేసు విషయంలో జీవితఖైదు పడిన అత్యాచార నిందితులకు ఆ రాష్ట్ర ప్రభుత్వం క్షమాభిక్ష పెట్టిన విషయాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా గర్హించి ఆ నిర్ణయాన్ని రద్దు చేసింది. ఇలాగే రాజకీయ పార్టీలు సేకరిస్తున్న ఎలక్టోరల్ బాండ్ల పద్ధతిని కూడా సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఇటువంటి అసాధారణమైన తీర్పుల ద్వారా మన ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడటానికి భారత ఉన్నత న్యాయస్థానం అండగా ఉన్నదని మరోసారి నిరూపితమైంది. అయితే ప్రజాప్రతినిధులు అవినీతిపరులుగా మారడానికి ఓటుకు నోటు తీసుకుంటున్న ప్రజలది అసలైన తప్పు అని సర్వత్రా చర్చజరుగుతున్నది. లంచం ఇవ్వడంనేరం తీసుకోవడం నేరం అనే విధంగా 'ప్రజల ఓట్లకు నోట్లు ఇవ్వడం రాజకీయ నాయకులది తప్పు' ప్రజలు కూడా ఓటుకు నోటు ఆశించడం తప్పు అనే విధంగా కొత్త చట్టాన్ని తీసుకురావాలని అనేకమంది భారత న్యాయవ్యవస్థను, పాలకులను అభ్యర్థిస్తున్నారు. తాజాగా హిమాచల్‌ప్రదేశ్‌లో కర్ణాటకలో రాజ్యసభ సభ్యుల ఎంపికలో తమ పార్టీల అభ్యర్థులను ఓడించడానికి అవతలపార్టీల వ్యక్తుల నుండి డబ్బుతీసుకుని క్రాస్ ఓటింగ్‌కు పాల్పడ్డారు. ఎమ్మెల్యేగా గెలవడానికి 20 కోట్ల నుంచి 30 కోట్ల వరకు, ఎంపిగా గెలవడానికి 50 కోట్ల నుంచి 100 కోట్లు, ప్రధాన నగరాలలో కార్పొరేటర్‌గా పోటీ చేయడానికి కోటి రూపాయలు, చివరకు గ్రామాలలో అతిచిన్న పంచాయతీ సర్పంచ్‌గా పోటీ చేయడానికి 10లక్షల నుంచి 20లక్షల వరకు ఖర్చు వెచ్చిస్తున్న సంస్కృతి నేటిరాజకీయ వ్యవస్థలో వ్రేళ్లానుకుపోయింది. గెలిచిన తరువాత ప్రజాప్రతినిధులు తాము వెచ్చించిన సొమ్ము రాబట్టుకోవడానికి అనేక కోణాలలో అవినీతికి పాల్పడుతున్నారు. ఈ విధంగా బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధులు ప్రభుత్వాల ఏర్పాటుకు, సి.ఎం, పిఎంలను ఆ కుర్చీల నుంచి దించడానికి ఇలా ఓటుకు నోటు అనే సంస్కృతికి అలవాటుపడ్డారు. నాలుగు నెలలక్రిందట తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఒక రాజకీయ పార్టీ అభ్యర్థి ఒక గ్రామంలో డబ్బు పంచి వెళ్లిన తరువాత మరోపార్టీఅభ్యర్థి అదే గ్రామానికి ప్రచారం కోసం వెళ్లినప్పుడు మీరు కూడా వారిలాగా డబ్బులు ఇవ్వాలని మూకుమ్మడిగా డిమాండ్ చేయడమే కాక కొన్నిచోట్ల ధర్నాలకు సైతం దిగారు. ఈ కోణంలో ఆలోచించినప్పుడు ఓటర్ల మనస్తత్వాన్ని ఏవిధంగాపరిగణించాలో అర్థంకాని దుస్థితి ఏర్పడింది. త్వరలో జరగబోయే సార్వత్రిక పార్లమెంటు ఎన్నికలలో ఎంపిలుగా పోటీ చేసేవారికోసం ఆగర్భశ్రీమంతులను అన్ని పార్టీల అధినేతలు వెతుకుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అయితే జరగబోయే ఈ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో ఒక ఓటుకు 10వేల నుంచి 20 వేలవరకు ఇవ్వడానికి ప్రణాళిక రూపొందించినట్లుగా వార్తలు వస్తున్నాయి. ఓటుకు నోటు సంస్కృతి పోవాలి అంటే ప్రజలలో మానసిక చైతన్యం రావాలి. ఇలాగే పాలకులు, ఉన్నత న్యాయస్థానాలు కూడా పటిష్టమైన చట్టాలను తీసుకురావాలి. వాటిని అమలు చేసేవిధంగా కార్యాచరణ ఉండాలి. ఇలాగే ఎన్నికల కమిషనర్లు కూడా ఆనాటి శేషన్‌లాగా కఠినంగా వ్యవహరించాలి. ●

# ప్రజావాక్కు



## బడుల్లో బాలికలకు నోఎంట్రీ!

**తాలిబన్ల** పాలనలో ఉన్న అఫ్ఘానిస్థాన్ దేశంలో పాఠశాలలు తిరిగి తెరుచుకున్నాయి. బడిగంట మోగింది. విద్యార్థులు కూడా పాఠశాలలకు హాజరు కావడం మొదలైంది. అఫ్ఘాన్ క్యాలెండర్ ప్రకారం కొత్త సంవత్సరానికి ఒక రోజు ముందు విద్యాసంవత్సరం ప్రారంభమవడం ఆనవాయితీగా వస్తుంది. ఇదే క్రమంలో మార్చి 20న అన్ని విద్యాలయాలు తెరుచుకున్నాయి. తాలిబన్ పాలకులు 2022 నుంచి సెకండరీ పాఠశాలల్లో బాలికలు చదువుకునేందుకు ఆంక్షలు విధించారు. వరుసగా మూడవ విద్యాసంవత్సరంకూడా ఈనిషేధం కొనసాగుతుందని విద్యామంత్రితెలిపారు. విద్యలో లింగవివక్ష తగదు. ప్రతి చిన్నారి విద్యకు అర్హులే. నాగరికత ఇంత అభివృద్ధి చెందిన ఈ కాలంలో ఇటువంటి వింత నిబంధనలు ఏమిటో అర్థం కావట్లేదు. ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థ యునెస్కో ఈ విషయంలో ప్రత్యేక చొరవ చూపాలి. బాలికలు పాఠశాలలకు వెళ్లేందుకు మార్గం సుగమం చేయాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## కులవృత్తులను ఆదుకోవాలి

**ప్రాచీన** కులవృత్తి అయిన బొంతలు కట్టేవారిని ప్రభుత్వం సముచిత రీతిలో ఆదుకోవాలి. బొంతలు కుడుతూ జీవనం సాగించే వారి జీవనం చాలా దయనీయంగా ఉంది. ఎంతో వ్యయ, ప్రయాసలతో బొంతలు కుడితే వీరికి వంద రూపాయల వరకు ఆదాయం వస్తుంది. బొంతలు కుట్టుటకు శారీరక శ్రమ చాలా అధికంగా ఉంటుంది. ప్రాచీన చేతి వృత్తుల వారిని ప్రభుత్వం ఆదుకోవాలి.

-బి.అరుణ, గద్వాలజిల్లా

## పెద్దలను గౌరవించాలి

**ఇటీవల** కాలంలో మనదేశంలో కొంత మంది వ్యక్తులు మహాత్మాగాంధీ విగ్రహాలను అవమానపరచడం బాధాకరం. మహాత్మాగాంధీ తన జీవితం అంతా దేశానికి ధారపోశాడు. ఆయన ఆర్యవైశ్య సామాజిక వర్గం అయినా దేశంలో ఉన్న అందరూ కులస్థులు, మతస్థుల గురించి ఆలోచించాడు. దేశ ప్రజలందరి కొరకు స్వాతంత్ర్య పోరాటం చేశాడు. ఆయనను గౌరవించడం ప్రతి భారతీయుని కర్తవ్యం. ప్రతి ఒక్కరూ ఆలోచించాలి.

-ఎస్.రాజు, సూర్యాపేటజిల్లా

## యాంటి బయాటిక్స్‌తో ప్రమాదం

**వ్యాధుల** పరిరక్షణలో కీలక పాత్ర పోషించే యాంటీ బయోటిక్స్ విచ్చలవిడి వాడకంపై భారతీయ ఆరోగ్య సమాఖ్య ఆందోళన వ్యక్తం చేసింది. అధిక జనాభా, నిరక్షరాస్యత, పేదరికం, అవగాహనలోపం కారణంగా యేడాదికి యేడాది వీటి విచ్చలవిడి వినియోగం దేశంలో పెరుగుతూనేఉంది. గత దశాబ్దకాలంలో 30 శాతం వినియోగం పెరిగినట్లు 2021లో విడుదలైన ప్రపంచ యాంటిబయాటిక్స్ నివేదిక నిర్ధారించింది. నిపుణుల అంచనా ప్రకారం యాంటిమైక్రో బియల్ రెసిస్టెన్స్ కారణంగా 2050 నాటికి యేటా కోటి మంది మరణిస్తారని అంచనాలు వెలువడ్డాయి. 2019లో ది లానెసట్ పత్రిక ప్రచురించిన అధ్యయన నివేదిక ప్రకారం ప్రపంచంలోనే అత్యధికంగా యాంటి బయాటిక్స్ వాడేదేశాల్లో మనదేశానిదే మొదటిస్థానం. ప్రాణాలు కాపాడే ఈమందులను ఇష్టానుసారంగా వినియోగించడంలో కూడా మనమేఅగ్రస్థానంలో ఉన్నాం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## రాజకీయం తీరు మారాలి

**నేటి** రాజకీయాలలోఆశయాలు కాస్తఆవిరైపోతున్నాయి. సిద్ధాంతాలను పరిశీలిస్తే అడుగంటిపోతున్నాయి. పార్టీ మారైనా సరే ఏదో ఒక ఎన్నికల్లో పోటీ చేసి సీటు సాధించాలి. ఇకపోటీకి పార్టీ ఏదైతేనేమి పదవి రాబట్టుకోవాల్సిన తీరు, మారిన రాజకీయాలు ప్రజలలో విరక్తిని కలిగిస్తున్నాయి. ఈ పరిస్థితికి ఎవరినీ నిందించి ప్రయోజనం లేదు. ప్రజలే రాజకీయ చైతన్యంతో వ్యవహరించిన రోజున ఈ కుహనా రాజకీయాలకు తెరపడుతుంది. మళ్లీ రాజకీయాల్లో పూర్వపు నైతిక విలువలకు కొత్త పునాది ఏర్పడుతుంది.

-తాతినేని తులసీమోహన్, గుంటూరుజిల్లా

## ఉద్యోగుల రెగ్యులరైజేషన్

**ఉపాధి హామీ** పథకంలో పనిచేస్తున్న వివిధ స్థాయి ఉద్యోగుల రెగ్యులరైజేషన్ గురించి ప్రభుత్వం గత ఫిబ్రవరిలోనే హామీ ఇచ్చినప్పటికీ ఇంకా రెగులర్ స్కెల్ రాకపోవడం బాధాకరం. ప్రతి ఊరిలో కూరగాయల పందిళ్లు, గొర్ల షెడ్స్, కోళ్ల షెడ్స్ అలాగే భూములను చదును చేసి వ్యవసాయానికి యోగ్యంగా మార్చుకోవడంలో ఆ శాఖ సిబ్బంది పెంచే అవగాహన చాలా కీలకం. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో ఉండే ఎర్రనేలలు లో వివిధ రకాల పండ్ల తోటలు పెట్టిస్తూ రైతుల ఆర్థిక అభివృద్ధి లో వీరి పాత్ర వేల కట్టలేనిది.

-భారత అవినాష్, జనగామ


**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# నిధుల కొరతతో ప్రగతిలేని విద్యారంగం

జి.వెంకటేశ్వర రావు

రెండువేల పద్నాలుగులో కేంద్రం ఎన్నికల సందర్భంగా కేంద్ర పాలకులు విద్యపై పెట్టుబడి అనేది ఉత్తమ ఫలితాలను ఇస్తుందని విద్యారంగానికి జిడిపిలో కొఠారి కమిషన్ సూచించిన విధంగా 6% నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ దశాబ్దకాలంలో 2014 నుండి 2024 మధ్య సరాసరి జిడిపిలో 0.44 శాతం నిధులు మాత్రమే ప్రతి సంవత్సరం కేటాయించడం జరిగింది. కానీ ఇదేకాలంలో కార్పొరేట్ పన్నును 30 శాతం నుండి 22 శాతంకు తగ్గించారు. 14.5 లక్షల కోట్ల రూపాయలు రుణాలను రద్దుచేశారు. కార్పొరేట్ పన్నుల మినహాయింపులు, విద్యపై ఖర్చుతో పోల్చినట్లయితే ఈ నూతన సంస్కరణలయుగంలో పాలకుల ప్రాధాన్యత దేనికో అర్థమవుతుంది. ఈ పాలకులు కార్పొరేట్‌పట్ల చాలా పెద్ద మనసుతో వ్యవహరిస్తున్నారు. అది పేదల చదువుల విషయంలో సబ్సిడీలను అభివృద్ధి నిరోధకాలు అని ప్రచారం చేస్తున్నారు. ప్రజలు కడుతున్న పన్నులన్నీ ఎక్కడికి వెళ్తున్నాయి. అంటే అవి కార్పొరేట్ల జేబుల్లోకి వెళ్తున్నాయి. ఎవరికి సబ్సిడీ ఇవ్వాలి అంటే ప్రస్తుత పాలకులు కార్పొరేట్లను సబ్సిడీలు ఇవ్వడానికి ఎన్నుకున్నారు. ఈ కార్పొరేట్లకు ఇస్తున్న సబ్సిడీల వలన దేశానికి ఈ కాలంలో ఉద్యోగాల సంఖ్య ఏమైనా పెరిగిందాఅంటే పెరగలేదని సమాధానం వస్తుంది. కార్పొరేట్లకు ఇచ్చే సబ్సిడీలు ఉద్యోగాలను పెంచుతాయని ప్రభుత్వం సమర్థించుకుంటుంది. కానీ వాస్తవంలో పెట్టుబడి నిర్ణయాలు అనేవి భవిష్యత్తు డిమాండ్‌పై ఆధారపడి ఉంటుంది. డిమాండ్‌ను పెంచకుండా కార్పొరేట్ సబ్సిడీలను ఇవ్వడం ద్వారా పెట్టుబడులు ఎలా పెరుగుతాయి. ఒక వేళ పెట్టుబడుల ద్వారా డిమాండ్ పెరిగితే ఉద్యోగుల సంఖ్య పెరగాలి. కానీ 2012లో 2.1%గా ఉన్న నిరుద్యోగితస్థాయి 2024 నాటికి 6.6 శాతానికి ఎందుకు పెరిగింది. నైపుణ్యాలు లేకపోవడం అనే ప్రభుత్వవాదన తీసుకున్నానైపుణ్యాలు పెంచడానికి కార్పొరేట్లకు సబ్సిడీలు ఇవ్వడం కన్నా విద్యపై అధికంగా ఖర్చుపెట్టడం ఒకటే మార్గం కదా. ఒక్కకార్పొరేట్ టాక్స్ మినహాయింపులను తొలగిస్తేనే ప్రస్తుతం విద్యపై పెడుతున్న ఖర్చు కన్నా పది రెట్లు ఖర్చును పెంచవచ్చు. కానీ పాలకుల కార్పొరేట్ల వైపే నిలబడ్డారు. నూతన జాతీయ విద్యావిధానం 2020 అనేది పాఠశాల స్థాయి నుండే వృత్తి విద్యకోర్సులను ప్రోత్సహించడం ద్వారా విద్యార్థులను కుల వృత్తుల వైపు ప్రోత్సహించేలాగా పాతకాలపు కులవ్యవస్థను పునర్ నిర్మించడానికి భూమిక ఏర్పాటుచేస్తుంది. అంతేకాకుండా ఉన్నతవిద్యలో సైతం ఏఏ దశలోనైనా సర్టిఫికేషన్‌ను గ్యారెంటీ చేయడం ద్వారా వారిని చదువుల నుండి మానివేసేలా ప్రోత్సహిస్తుంది. అంటే దీనిప్రభావం పేదవర్గాలపై ప్రతికూలంగా ఉంటుంది. ఈ విధానంలో పదేపదే స్వచ్ఛంద సంస్థల సహకారంతో పూర్వ ప్రాథమిక విద్యనిర్వ



హించాలి అని వల్లించడం చూస్తుంటే ప్రస్తుతం ప్రభుత్వ సైద్ధాంతిక నేపథ్యంలో ఉన్న సంస్థల చేతుల్లోకి వీటిని అప్పగించే ఆలోచన ఏమైనా ఉందా అనే అనుమానాలు వస్తున్నాయి. ప్రస్తుతం ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యను కేంద్ర పెత్తనం కిందకి తీసుకుపోయేలాగా నిబంధనలను రూపొందించారు. అందువలన మొత్తంగా ఈ విద్యావిధానం భారతదేశాన్ని తిరోగమనంలో నడిపిస్తుంది. దేశ వ్యాప్తంగా తక్కువ నమోదు పేరుతో లక్షల సంఖ్యలో పాఠశాలలను ఈ దశాబ్ద కాలంలో మూసివేశారు. డైస్ లెక్కల ప్రకారం 2014లో 15,18,160 పాఠశాలలలో ఉంటే 2022 లెక్కల ప్రకారం 14,08,115 పాఠశాలలు మాత్రమే ఉన్నాయి. అంటే 1,10,045పాఠశాలలను ఈ దశాబ్దకాలంలో మూసేశారు. ఈ పాఠశాలల్లో చదువుతున్న బడుగు బలహీన వర్గాల పిల్లలు, గిరిజన ప్రాంతాల్లో పిల్లల పరిస్థితి ఏమిటి? దేశంలో ప్రస్తుతం ప్రతి ఏడుపాఠశాల ఏకోపాధ్యాయ పాఠశాలలుగా ఉన్నాయి. అంటే ఆయా పాఠశాలల్లో అందుతున్న విద్యానాణ్యత ఏమిటో మనకు అర్థమవుతుంది. అవగాహనతో కూడిన కనీస అభ్యసన, సంఖ్యాత్మక జ్ఞానం 2025 నాటికి సాధించడం లక్ష్యంగా ప్రకటించింది. కానీ 2022 అసర్ నివేదిక ప్రకారం మూడో తరగతి విద్యార్థులలో 25శాతం మంది మాత్రమే సంబంధిత తరగతి పఠనా సామర్థ్యాలను కలిగి ఉన్నారని 20 శాతం మంది మాత్రమే ఆ తరగతికి చెందిన గణితసామర్థ్యం కలిగి ఉన్నారని తెలియజెస్తుంది. ఈ నివేదిక దేశంలోనే భవిష్యత్‌తరాలకు అందిస్తున్న విద్యానాణ్యతలో డొల్లతనాన్ని బట్టబయలు చేస్తుంది. డిసెంబర్ 31, 2022 నాటికి దేశవ్యాప్తంగా 10లక్షల ఉపాధ్యాయ పోస్టులు ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్నాయని స్వయంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి పార్లమెంటుసాక్షిగా ప్రకటించారు. ఖాళీలు అన్నింటిని భర్తీచేయడానికి కావలసిన నిధులను కేటాయించకుండా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేదవర్గాల విద్యానాణ్యతను పెంచుతాము అనేమాటలతో ఉపయోగం ఏముంటుంది? ఏ దేశమైనా విశ్వవిద్యాలయాలలో పెట్టుబడులు పెట్టకుండా అభివృద్ధి సాధించడం సాధ్యం కాదు. పెట్టుబడి దారీ దేశాలైన అమెరికా ఇంగ్లాండ్ వంటి దేశాలు కూడా చాలా సంవత్సరాల పాటు ఉన్నత విద్యకు సబ్సిడీలు ఇవ్వడం జరిగింది. ఇప్పటికీ ఇస్తూనే ఉన్నాయి. అమెరికా 1960 నుండి జిడిపిలో 5 శాతంపైన విద్యకు కేటాయింపులు చేస్తుంది. ఉన్నత విద్యలోఒకశాతం తగ్గ కుండా ఖర్చు చేస్తుంది. కానీ మనదేశంలో ఉన్నత విద్యపైఖర్చు యునెస్కోనివేదిక ప్రకారం కన్నాతక్కు వుంది. 2024 మధ్యంతర బడ్జెట్లో యూజీసీ నిధులను 61శాతానికి పైగా తగ్గించారు. ఉన్నత విద్య నగదు ఏజెన్సీ (హెచ్ ఇఎఫ్ఏ)2017లో ప్రారంభించి విశ్వవిద్యాలయాలకు నిధుల కేటాయింపు పద్ధతిని గ్రాంట్స్ నుండి లోన్స్‌కి మార్చారు. దీనితో యు.జీ.సిలో జీ (గ్రాంట్స్)కి ప్రాధాన్యత లేకుండా పోయింది. దీనితో ఉన్నత విద్యాసంస్థలు మౌలిక సదుపాయాలకొరకు హెచ్ఇఎఫ్ఏ నుండి పది సంవత్సరాల్లో తిరిగి చెల్లించే లోన్లపై ఆధారపడవలసి వస్తుంది. ఈ లోన్లు తిరిగి చెల్లిం చడం విశ్వవిద్యాలయాలకు భారంగా మారింది. దీనితో ఈ భారాలను విద్యార్థులపై ఫీజుల పెంపు మరి ఇతర మార్గాల ద్వారా వేయవలసి వస్తుంది. ఇది పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేస్తుంది. ●

# ముగ్గురు ఎంపిలు, 44 మంది బిజెపి కేడర్‌పై ఎఫ్‌ఐఆర్!

## కేంద్ర మంత్రి శోభ కరాండ్లజె పైనా కేసునమోదు



**బెంగళూరు, మార్చి 21:** విద్వేషప్రసంగాలు చేసారని రాజకీయ పార్టీలనాయకులు ఇచ్చిన ఫిర్యాదులను పరిశీలించిన ఎన్నికల అధికారులు బెంగళూరు ఎంపి తేజస్విసూర్య, కేంద్రమంత్రి శోభా కరాండ్లజేలపై కేసులునమోదుచేయాలని కోరడంతో పోలీసులు వీరిపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేసారు. బెంగళూరులోని కాటన్‌పేట్ పోలీసులు వీరిద్దరిపైనే కేసునమోదుచేసినట్లు తెలిపారు. బెంగళూరు సౌత్ ఎంపి తేజస్విసూర్యకూడా విద్వేష ప్రసంగంచేసారన్న అభియోగాలపై హలసూరు గేట్‌పోలీసులు కేసు నమోదుచేసారు. కేంద్ర ఎన్నికలసంఘం కర్ణాటక సిఇఒను వెంటనే సరైన చర్యలు తీసుకోవాలని డిఎంకె చేసిన ఫిర్యాదును పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. బిజెపి బెంగళూరు నార్త్ నియోజకవర్గ ఎంపి శోభా కరాండ్లజే, సౌత్ ఎంపి తేజస్విసూర్యలపై తీసుకున్న చర్యల నివేదికను వెంటనే ఇవ్వాలని కూడా ఆదేశించింది. కరాండ్లజే తాను చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు కూడా చెప్పారు. అయితే ఎన్నికల సంఘంప్రతినిధుల ఫిర్యాదుల మేరకు కాటన్‌పేట్‌పోలీసులు కేంద్ర మంత్రిపై 123(3ఎ), 123(3), 125 ఆర్‌పి చట్టంపరిధిలో కేసునమోదుచేసారు. డిఎంకె తన ఫిర్యాదులో తమిళనాడు ప్రజలందరినీ ఉగ్రవాదులన్నట్లుగా మాట్లాడారని ఆరోపించింది. బెంగళూరులో జరిగిన నిరసనలో కరాండ్లజే మాట్లాడుతూ కర్ణాటకలో శాంతిభద్రతలు క్షీణించాయని, తమిళనాడు నుంచి వచ్చినవారు బాంబులు తెచ్చారని, ఢిల్లీనుంచి వచ్చినవారు పాకిస్థాన్ జిందాబాద్ అంటూ నినాదాలుచేస్తున్నారని, కేరళనుంచి వచ్చినవారు యాసిడ్ దాడులకు దిగుతున్నారని ఆరోపించారు. అలాగే మదురై పోలీసులు కూడా కేంద్ర మంత్రి రెండు గ్రూపులను రెచ్చగొట్టే వ్యాఖ్యలుచేసారని పేర్కొంటూ కేసునమోదు చేసారు. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ మరికొందరు డిఎంకెనేతలు కేంద్రమంత్రి వ్యాఖ్యలను తప్పుపట్టారు. ఇక సౌత్ ఎంపి తేజస్వి సూర్య కూడా వివాదాస్పద వ్యాఖ్యలుచేసారు. రంజాన్‌మాసం ఆజాన్ వేళల్లో హనుమాన్ చాలీసా పఠించాలని ప్రజలను రెచ్చగొట్టారని పోలీసులకు ఫిర్యాదు అందింది. హసలూరు గేట్‌పోలీసులు మరో 44 మంది బిజెపి కార్యకర్తలపైనా కేసులునమోదుచేసారు. బెంగళూరు సెంట్రల్ ఎంపి పిసిమోహన్‌పైనా పోలీసులు ఎఫ్‌ఐఆర్ నమోదుచేసారు.



## ఎన్నికల బరినుంచి తప్పుకుంటున్న కాంగ్రెస్ నేతలు

### గుజరాత్‌లో ఖాళీ అవుతున్న కాంగ్రెస్

**అహ్మదాబాద్, మార్చి 21:** ఎన్నికలు సమీపిస్తున్న వేళ గుజరాత్ కాంగ్రెస్‌లో అభ్యర్థులకు గుబులు పెరిగింది. వరుసగా ఐదారు నియోజకవర్గాల్లో పోటీచేస్తున్న అభ్యర్థులు తమ నామినేషన్లు ఉపసంహరించుకుంటామనికూడా చెపుతున్నారు. గుజరాత్ కాంగ్రెస్‌లో కొనసాగుతున్న అంతర్గత సంక్షోభాన్ని చూస్తుంటే రానున్న ఎన్నికల్లో బిజెపి మొత్తం 26 లోక్‌సభ స్థానాల్లో గెలిచినా ఆశ్చర్యం లేదు. మొత్తం స్థానాల్లో 17 స్థానాలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించింది. పోటీచేసే సత్తా ఉన్న అభ్యర్థులు కూడా ఇపుడు విత్‌డ్రా సమయానికి తమ నామినేషన్లు ఉపసంహరించుకుంటామని బాహాటంగానే చెపుతున్నారు. కాంగ్రెస్ నాయకుడు రోహన్ గుప్తా తాను పోటీచేయదలిచిన అహ్మదాబాద్ ఈస్ట్ స్థానంలో విత్‌డ్రా చేసుకుంటున్నట్లు ప్రకటించారు. తన తండ్రి ఒత్తిడిమేరకు తాను విత్‌డ్రా చేసుకోవాల్సి వచ్చిందని వివరణ ఇచ్చాడు. రోహన్ తండ్రి రాజ్‌కుమార్ గుప్తా గతంలో 2004 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్‌పైనే పోటీచేసారు. ఆ తర్వాత అహ్మదాబాద్‌ను ఈస్ట్ వెస్ట్‌గా విభజించారు. తన అభ్యర్థిత్వానికి తండ్రి ఒప్పుకోవడం లేదని, అంతేకాకుండా విత్‌డ్రా చేసుకుంటేనే తాను ఆసుపత్రిలో చికిత్సలు చేయించుకుంటానని షరతు విదించినందున తనకు విత్‌డ్రాచేసుకోక తప్పదని ఆయన ప్రకటించారు. రెండుదశాబ్దాలక్రితం తనకు ఎదురయిన అనుభవాలను ఆయన ఈసందర్భంగా గుర్తుచేసారని చెపుతున్నారు. రాష్ట్ర పార్టీ యూనిట్‌ను సంప్రదించకుండా రోహన్ ఈనిర్ణయం ప్రకటించారని కాంగ్రెస్‌ప్రతినిధి మనిష్ దోషి చెప్పారు. కేవలం రోహన్ ఒక్కడే కాకఉండా మరో ఐదారుగురు నేతలు తమ నామినేషన్లను విత్‌డ్రా చేసుకుంటామని చెపుతున్నారు. ఇలాంటి చర్యలు పార్టీ ప్రతిష్టను దెబ్బతీసేవిధంగా ఉన్నాయని కాంగ్రెస్‌ప్రతినిధి విమర్శించారు. ఈ విత్‌డ్రాల పర్వంచూస్తుంటే గుజరాత్‌లోబిజెపి మొత్తం అన్నిస్థానాల్లో కూడా గెలుస్తుందన్న ధీమా వ్యక్తం అవుతోంది.

## సమగ్రసమాచారంతో ఎన్నికల బాండ్ల వివరాలు

### సిఇసికి ఇచ్చామన్న ఎస్బీఐ

**న్యూఢిల్లీ, మార్చి 21:** ఎన్నికల బాండ్ల పూర్తి వివరాలను మొత్తంఎన్నికల సంఘానికి నివేదించినట్లు దిగ్గజబ్యాంకు ఎస్బీఐ సుప్రీం కోర్టులో అఫిడవిట్ దాఖలుచేసింది. బాండ్ కొనుగోలు దారుపేరు, బాండ్‌పై ఉన్న ప్రత్యేక నెంబరు, ఏపార్టీ ఈ బాండ్‌ను సొమ్ముచేసుకున్నదీ, రాజకీయ పార్టీల ఖాతాల చివరి నాలుగు అంకెలు కూడా అందచేసినట్లు తెలిపింది. అలాగే ఎంతమొత్తంమేర బాండ్‌కొనుగోలు చేసారు. బాండ్‌పై ఉన్న నిర్దిష్టమైన విశిష్ట గుర్తింపు సంఖ్యతో సహా వివరాలిచ్చామనిఎస్బీఐ వివరించింది. ఈ వివరాలను ఎన్నికలసంఘం వెంటనే తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్‌చేయాలని కూడా సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. బాండ్ల వివరాలపై చీఫ్‌జస్టిస్ చంద్రచూడ్ మాట్లాడుతూ మీకేంకావాలో అడిగితే అది మేం ఇస్తాం అన్నట్లుగా ఉందని, అందువల్ల మీకు ఏమేమికావాలో వివరాలిస్తే బ్యాంకు ఆ వివరాలు అందచేస్తుందని, ఎలాంటి సమాచారాన్ని తొక్కిపెట్టకూడదన్న లక్ష్యంతోనే ఈ పిటిషన్ విచారిస్తున్నట్లు సుప్రీం చీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్ అన్నారు. అంతకుముందు సోమవారమే సుప్రీంకోర్టు ఎస్బీఐను అన్ని వివరాలను అందచేయాలని గురువారం సాయంత్రం ఐదు గంటల్లోపు ఇవ్వాలని ఆదేశాలు జారీచేసింది. మొదటిసారి ఎస్బీఐ రెండు జాబితాలను ఎన్నికల సంఘానికి నివేదించింది. ఇప్పటికే వాటిని ఎన్నికల సంఘం తన వెబ్‌సైట్‌లో ఉంచింది. మొదటి జాబితాలో దాతల వివరాలు, బాండ్ల డినామినేషన్లు, తేదీలు వంటివి ఇచ్చారు. మరో జాబితాలో రాజకీయపార్టీలు వివరాలు, బాండ్ల డినామినేషన్లు కూడా ఉన్నాయి.

## రూ.2.8 కోట్ల విరాళాలు నిలిపివేసిన బైడెన్ పార్టీ



**వాషింగ్టన్, మార్చి 21:** అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌కు చెందిన డెమోక్రటిక్ పార్టీ ఇండో అమెరికన్ వ్యాపారవేత్త ఇచ్చినమొత్తం సుమారు 3.4 లక్షల డాలర్ల విరాళాలను నిలిపివేసినట్లు మీడియా కథనాల ద్వారా తెలిసింది. పొలిటికో కథనం ప్రకారం బిడెన్ విక్టరీ ఫండ్ కోసం తాజాగా ఇండో అమెరికన్ వ్యాపారవేత్త గౌరవ్ శ్రీవాస్తవ 50,000 డాలర్ల విరాళాన్ని అందించాలని నిర్ణయించుకున్నారు. అయితే అమెరికా చట్టాల ప్రకారం అది సాధ్యంకాదని, ఆ విరాళాన్ని నిలిపివేస్తున్నట్లు జో బైడెన్ ప్రచార అధికారి తెలిపారు. గతంలోనూ డెమొక్రాటిక్ కాంగ్రెస్ ప్రచార కమిటీకి తాను ఇచ్చిన 2.9 లక్షల డాలర్లను హోల్డ్‌లో పెడుతున్నట్లు చెప్పారు. లాస్‌ఏంజిల్స్‌కు చెందిన శ్రీవాస్తవ తన భార్య గౌరవ్ షారన్ పేరుతో, శ్రీవాస్తవ ఫ్యామిలీ ఫౌండేషన్ పేరుతో ఒక స్వచ్ఛంద సంస్థను నడుపుతున్నారు. తనకు ఇతర కంపెనీలు ఉన్నాయి. అయితే ఆ సంస్థలు నిత్యం చట్టపరమైన వివాదాల్లో చిక్కుకుంటాయి. అవి ఎలాంటి వివాదాలో మాత్రం తెలియరాలేదు. 2022లో బాలిలో జరిగిన ప్రపంచ ఆహార భద్రతా ఫోరంకు తన ఫ్యామిలీ 1 మిలియన్ డాలర్ల విరాళం ప్రకటించిందిన అనంతరం అతడి సంస్థల్లో వివాదాలు నెలకొన్నాయి. ఆ అంశాలు కోర్టు వరకు వెళ్లడంతో థింక్ ట్యాంక్ అట్లాంటిక్ కౌన్సిల్ అతనితో సంబంధాలు తెంచుకుంది. అమెరికా ఎన్నికల చట్టాల ప్రకారం ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థికి ఒక వ్యక్తి 3,300 డాలర్లకు మించి విరాళం ఇవ్వకూడదనే నిబంధన ఉంది. అయితే నిర్దిష్ట అవసరాలను తీర్చే ప్రచార కమిటీలకుమాత్రం విరాళాలు ఇవ్వడానికి అనుమతులున్నాయి. దాంతో డిసిసిసికి శ్రీవాస్తవ భారీగా విరాళంఇచ్చారు. ఆ విరాళాలను బివిఎఫ్ బైడెన్ ప్రచారానికి, డెమొక్రటిక్ నేషనల్ కమిటీకి, స్టేట్ పార్టీ యూనిట్లకు విభజించింది. ప్రస్తుతం తెరపైకి వస్తున్న వివాదాలతో ఆ విరాళాలను స్వచ్ఛంద సంస్థలకు బదిలీచేస్తున్నట్లు డెమోక్రట్ల ప్రతినిధి చెప్పారు. డిసిసిసికి విరాళం ఇచ్చిన సమయంలో గౌరవ్ తాను యూనిటీ రిసోర్స్ గ్రూప్ ఛైర్మన్‌ను అంటూ చెప్పుకున్నారని కథనం ద్వారా తెలిసింది. ప్రతికూల వాతావరణంలో విజయాన్ని సాధించే వ్యాపారాలు, ప్రభుత్వాలు, సంస్థల సమస్యలకు సమర్థవంతమైన పరిష్కారాలను అందించే ప్రముఖ సంస్థ యూఆర్‌జి అంటూ తన వెబ్‌సైట్‌లో పేర్కొంది.

బైడెన్ సెనేటర్‌గా ఉన్న సమయంలో అతడికి సహాయకుడిగా పనిచేసిన అంకిత్ దేశాయ్ నిర్వహించిన లాబీయింగ్ సంస్థఏర్పాటులో యూనిటీ రిసోర్స్ గ్రూప్ భాగమైందని పొలిటికో నివేదించింది. నాటో మిత్రపక్ష కమాండర్‌గా పనిచేసి, డెమొక్రటిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిత్వాన్ని చేజార్చుకున్న రిటైర్డ్ జనరల్ వెస్లీ క్లార్క్‌ను గౌరవ్ శ్రీవాస్తవ కన్సల్టెంట్‌గా నియమించుకున్నారు. కొన్ని కారణాల వల్ల విడిపోయారని పొలిటికో తెలిపింది. గౌరవ్ శ్రీవాస్తవకు వ్యక్తిగతంగా ఒక వెబ్‌సైట్ ఉంది. అందులోకి 'హాయ్, నేనో ఫిలాంత్రోఫిస్ట్' అంటూ రావడం విశేషం.

## అరుణాచల్‌ప్రదేశ్ భారత్‌దే

**వాషింగ్టన్, మార్చి 21:** భారత్ భూభాగమైన అరుణాచల్‌ప్రదేశ్‌పై చైనా అసంబద్ధ వైఖరిని అగ్రరాజ్యం అమెరికా తీవ్రంగా తప్పుబట్టింది. ఆ భూభాగం ఎప్పటికీ.. భారత్‌దేనని తేల్చి చెప్పింది. దాన్ని మార్చడానికి చేసే ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అమెరికా విదేశాంగ శాఖ ప్రిన్సిపల్ డిప్యూటీ అధికార ప్రతినిధి వేదాంత్ పటేల్ బుధవారం వెల్లడించారు. వాస్తవాధీన రేఖ వెంట చేసే ఆక్రమణ యత్నాలను తిప్పికొడుతున్నట్లు స్పష్టం చేశారు. అరుణాచల్‌ప్రదేశ్‌పై గతకొన్నేళ్లుగా చైనా మొండి వాదనలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. ఆ ప్రాంతం తమ భూభాగంలోనిదేనని ఇటీవల ఆ దేశ రక్షణ శాఖ అధికార ప్రతినిధి సీనియర్ కర్నల్ ఝూంగ్ షియాంగాంగ్ అసంబద్ధ వాదనలకు దిగారు. దీని భారత్ దీటుగా తిప్పికొట్టింది. అరుణాచల్‌ప్రదేశ్ తమ దేశంలో విడదీయరాని భాగమని, నిరాధార వాదనలను వల్లెవేయడం ద్వారా వాస్తవాలు మారిపోవని డ్రాగన్‌కు మరోసారి స్పష్టం చేసింది. అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల

### చైనాకు స్పష్టం చేసిన అమెరికా

ప్రాజెక్టులతో అక్కడి పౌరులు ప్రయోజనం పొందుతూనే ఉంటారని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు.

అరుణాచల్‌ప్రదేశ్‌లో ఇటీవల ప్రధాని మోడీ పర్యటన చేపట్టిన విషయం తెలిసిందే. చైనా-భారత్ సరిహద్దులోని తవాంగ్‌కు సైనిక బలగాలను, సాయుధ సంపత్తిని తరలించేందుకు ఉపయోగపడే 'సేలా' సొరంగ మార్గాన్ని ఆయన ప్రారంభించారు. అయితే, ఈ రాష్ట్రాన్ని చైనా 'జాంగ్‌నన్ (దక్షిణ టిబెట్)'గా పేర్కొంటోంది. ఈ క్రమంలోనే మోడీ పర్యటనపై అక్కసు వెళ్లగక్కింది. అది తమ భూభాగమంటూ మళ్లీ పాత పాటే పాడడం మొదలుపెట్టింది.

## మోడీకీ పరివార్, మోడీకీ గ్యారంటీలను తొలగించాలి

### ప్రచురణ కర్తలు, రూపకర్తలపై చర్యలకు కాంగ్రెస్ డిమాండ్




**న్యూఢిల్లీ, మార్చి 21:** ప్రభుత్వ వనరులను దుర్వినియోగంచేస్తూ కేంద్రం ఎన్నికల ప్రచారంచేస్తోందని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. మోడీకి గ్యారంటీ, మోడీపరివార్ పేరిట ప్రచార ప్రకటనలు జోరుగా ఇస్తోందని, ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిందని, తక్షణమే వీటిని నిరోధించాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సంఘానికి ఫిర్యాదుచేసింది. కాంగ్రెస్ నాయకులు ముకుల్ వాస్నిక్, సల్మాన్ కుర్షీద్, సుప్రియా శ్రీనాతేలు ఎన్నికలసంఘాన్ని కలిసారు. అలాగే ప్రధానిమోడీ ప్రభుత్వం ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిందని ఫిర్యాదులను అందచేసారు. తక్షణమే చర్యలు తీసుకోవాలని అలాగే బిజెపి చేస్తున్న అబద్ధపు ప్రకటనలపైనా చర్యలు తీసుకోవాలని, 2జి కేటాయింపుల అంశాన్ని పార్టీ కావాలనే ప్రచారంచేస్తోందని, దశాబ్దకాలంనాటి ఈకేసు ఎప్పుడో ముగిసిపోయిందని కేసులు కూడా నడిచిన అంశాన్ని గుర్తుచేసారు. ఈ ప్రచార ప్రకటనలను తొలగించడంతోపాటు అందుకు కారకులపై తక్షణ చర్యలుతీసుకోవాలని, ప్రచురణ కర్తలపైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. మోడీ పరివార్‌ప్రకటనలతో ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేస్తున్నారని, ఎన్నికల్లో ప్రచారానికి ప్రభుత్వ నిధులు వినియోగించకూడదని వారు గుర్తుచేసారు. అలాగేప్రధాని పేరిట విడుదలయిన లేఖపైనా దర్యాప్తుచేయాలని డిమాండ్‌చేసారు. ఢిల్లీ మెట్రోపైనా మోడీకీ గ్యారంటీ పేరిట చేసిన ప్రకటనలపై చర్యలు తీసుకోవాలని తక్షణమే ఈ ప్రకటనలు తొలగించాలని డిమాండ్‌చేసారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులనుద్దేశించి అసభ్యకర పోస్టులుచేయడాన్ని కూడా మరో ఫిర్యాదుచేసింది. బిజెపి సోషల్ మీడియా హ్యాండిల్‌పై జరుగుతున్న ఈ అసభ్యకర ప్రచారాన్ని తక్షణమే నిలిపివేయడంతోపాటు కారకులపై తక్షణ చర్యలు తీసుకోవాలని, ఐపిసి 1860, ప్రజాప్రతినిధ్య చట్టం 1951 ప్రకారం చర్యలు చేపట్టాలని కాంగ్రెస ప్రతినిధి బృందం డిమాండ్‌చేసింది.

## తమిళనాడు గవర్నర్‌పై సుప్రీం కోర్టు తీవ్ర ఆగ్రహం



**న్యూఢిల్లీ, మార్చి 21:** తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవిపై సుప్రీం కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. నిర్దోషిగా తేలిన డిఎంకే నాయకుడిని తిరిగి మంత్రివర్గంలో చేర్చుకోవడానికి ఆర్ఎన్ రవి నిరాకరించడంపై సర్వోన్నత న్యాయస్థానం అసహనం వ్యక్తం చేసింది. గవర్నర్ రాజ్యాంగాన్ని అనుసరించకపోతే ప్రభుత్వం ఏం చేస్తుందని కేంద్రాన్ని ప్రశ్నించింది. ఈ మేరకు అటు కేంద్రం, ఇటు ఆర్ఎన్ రవిపై సుప్రీం మండిపడింది. కాగా, జైలు శిక్ష నిలుపుదలతో ఎమ్మెల్యే పదవిని మళ్లీ దక్కించుకున్న డిఎంకే సీనియర్ నేతకే పొన్ముడిని రాష్ట్ర మంత్రి వర్గంలోకి తిరిగి చేర్చుకోవడానికి గవర్నర్ రవి నిరాకరించడంపై సిఎం స్టాలిన్ ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. గవర్నర్ చర్య రాజ్యాంగ నైతికతకకు విరుద్ధమని పేర్కొంది. ఈ పిటిషన్‌పై సీజేఐ చంద్రచూడ్, జస్టిస్‌లు బీవీ పార్థివా, మనోజ్ కుమార్‌లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. డీఎంకే నేత కే పొన్ముడిని మంత్రిగా నియమించేందుకు గవర్నర్‌కు ఒక రోజు సమయం ఇచ్చింది అత్యున్నత న్యాయస్థానం. కాగా అక్రమాస్తుల కేసులో మద్రాసు హైకోర్టు గత ఏడాది డిసెంబర్‌లో మూడేళ్ల జైలు శిక్ష విధించడంతో ఎమ్మెల్యే, మంత్రి పదవికి పొన్ముడి అనర్హుడైన విషయం తెలిసిందే.

ఆయన ప్రాతినిధ్యం వహించిన తిరుక్కోవూరు అసెంబ్లీ నియోజకవర్గం ఖాళీగా ఉన్నట్లు గెజిట్‌లో కూడా ప్రకటించారు. ఈ పరిస్థితులలో జైలు శిక్షను నిలుపుదల చేస్తూ సుప్రీం కోర్టు గతవారం తీర్పు వెలువరించింది. ఈ పరిణామాల్లో పొన్ముడి మళ్లీ ఎమ్మెల్యే పదవి దక్కింది. అదే సమయంలో ఆయనకు మరోసారి మంత్రి పదవి అప్పగిస్తూ సిఎం స్టాలిన్ నిర్ణయం తీసుకున్నారు. ఇందుకు సంబంధించిన సిఫారసును రాజ్‌భవన్‌కు పంపించారు. అయితే గవర్నర్ ఆర్ఎన్‌రవి ఆమోదం తెలియజేయలేదు. ప్రమాణ స్వీకారం చేయించేందుకు నిరాకరించారు. రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి బెంచ్‌లో పిటిషన్ దాఖలైంది. గవర్నర్ తీరును అందులో వివరించారు. కోర్టు ఉత్తర్వులను గవర్నర్ తీరును అందులో వివరించారు. కోర్టు ఉత్తర్వులను గవర్నర్ గౌరవించడం లేదని పేర్కొంటూ, పొన్ముడి మంత్రిగా ప్రమాణం స్వీకారం చేయించాలని గవర్నర్‌ను ఆదేశించాలని కోరారు. ఈ పిటిషన్ గురువారం వాయిదా వేయగా.. గవర్నర్ తీరుపై కోర్టు తీవ్రంగా స్పందించింది.



## ఈసారి అమర్‌నాథ్ యాత్ర 45 రోజులే

**న్యూఢిల్లీ, మార్చి 21:** అమర్‌నాథ్ యాత్రకు ప్రభుత్వం తాజాగా టైంటేబుల్ విడుదల చేసింది. మీడియాకు అందిన సమాచారం ప్రకారం ఈసారి భక్తులు సహజసిద్ధంగా ఏర్పడిన మంచు లింగాన్ని 45 రోజులు మాత్రమే దర్శనం చేసుకోగలుగుతారు. అమర్‌నాథ్ యాత్రకు రిజిస్ట్రేషన్ ఏప్రిల్ 15 నుంచి ప్రారంభం కానుంది. ఈ యాత్రలో పాల్గొనేందుకు ప్రభుత్వం పలు షరతులు విధించింది. యాత్ర చేయబోయే ప్రతి ఒక్కరూ శారీరకంగా దృఢంగా ఉండటం తప్పనిసరి, వారు మెడికల్ సర్టిఫికెట్ తీసుకోవడంతో పాటు పలు మార్గదర్శకాలను అనుసరించాల్సి ఉంటుంది. పలు భద్రతా ఏర్పాట్లు చేసిన తరువాతనే ప్రభుత్వం అమర్‌నాథ్ యాత్ర టైంటేబుల్‌ను విడుదల చేసింది.

2024 అమర్‌నాథ్ యాత్ర ఆషాఢ మాసంలోని కృష్ణపక్ష అష్టమి తిథినాడు ప్రారంభం కానుంది. అంటే జూన్ 29వ తేదీ అష్టమి తిథి మధ్యాహ్నం 2.19 గంటలకు ఈ యాత్ర ప్రారంభం కానుంది. ఈ యేడాది అమర్ నాథ్ యాత్ర ఆగస్టు 19తో ముగియనుంది. ప్రతి యేటా లక్షలాది మంది భక్తులు అమర్‌నాథ్ యాత్రకు వెళుతుంటారు.

## భర్తతో కలిసి రైతు బజారుకు కేట్‌మిడిల్టన్

### రూమర్లకు చెక్



**లండన్, మార్చి 21:** మూడు నెలలుగా బ్రిటన్ యువరాణి కేట్‌మిడిల్టన్ బయట ప్రపంచానికి కనిపించకపోవడంతో అనేక ఊహగానాలు, వదంతులు వ్యాపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రూమర్లకు చెక్‌పెడుతూ తన భర్త, వేల్ యువరాజు విలియమ్‌తో కలిసి కేట్ రైతు బజారుకు వచ్చారు. ఇందుకు సంబంధించిన విడియో ప్రస్తుతం నెట్టింట చక్కర్లు కొడుతోంది. అయితే, ఆమె కేట్ కాదని, అచ్చం ఆమెను పోలిన హైడీ అగన్‌అనే మహిళఅని చాలా మంది అంటున్నారు. కానీ, ఈ వాదనను ఆమె అభిమానులు కొట్టిపారేస్తున్నారు. పక్కాగా ఆవిడ యువరాణేనని, ఈ విషయంలో సందేహం లేదని చెబుతున్నారు. దీంతో ఎవరీ హైడీ అగన్ అనే కొత్త చర్చ మొదలైంది. అగన్ ప్రొఫెషనల్ వెబ్‌సైట్ ప్రకారం.. అచ్చం కేట్ మిడిల్టన్ పోలికలతోఉండే ఆమె యుకెలో ఉంది. కేట్ రూపంలో ఉండటంవల్ల మీడియా ఈవెంట్‌లతో సహా వివిధ మాధ్య మాల్లో కనిపించింది. ఇక, యువరాజు విలియమ్‌తో ఉన్న మహిళ అగన్ అంటూ జరుగుతోన్న ప్రచారంపై ఆమె స్పందించారు. ఈ విడియోలో ఉన్నది తాను కాదని, తాను అప్పటికి తరగతి గదిలో పిల్లలకు పాఠాలు బోధిస్తూ ఉన్నానని అన్నారు. ఆ విడియోలో విలియమ్ పక్కన కేట్ ఉన్నారా? అనే దానిపై కొన్ని ఊహాగానాలు. సోషల్ మీడియాలో నా ఫాలోవర్లు అందులో ఉన్నది నేను అనుకుంటున్నారు.. కానీ అదివాస్తవం కాదని నాకుతెలుసు. ఆ సమయంలో నేను క్లాసులో ఉన్నారు.. కాబట్టి అది నేను కాదు.. ఆ విడియో ఉన్నది కేట్ మిడిల్టన్, విలియం అని నేను 100 శాతం నమ్ముతున్నాను' అని అగన్ స్పష్టం చేశారు.

## 'ఎన్నికల తర్వాత మా దేశాలకు రండి'

### మోడీని ఆహ్వానించిన పుతిన్, జెలెన్‌స్కీ



**మాస్కో, మార్చి 21:** రష్యా-ఉక్రెయిన్ వివాదం వీలైనంత త్వరగా, శాంతియుతంగా పరిష్కారం అయ్యేలా జరిగే ప్రయత్నాలకు భారత్ పూర్తి మద్దతునిస్తుందని ప్రధాని నరేంద్రమోడీ పునరుద్ఘాటించారు. ఆ దేశాల అధినేతలు వ్లాదిమిర్ పుతిన్, జెలెన్‌స్కీతో ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా మోడీని వారిద్దరూ తమ దేశాలకు ఆహ్వానించినట్లు తెలుస్తోంది. భారత్‌లో లోక్‌సభ ఎన్నికలు పూర్తయిన తర్వాత ప్రధాని మోడీ రష్యా, ఉక్రెయిన్ పర్యటనలు చేపట్టాలని పుతిన్, జెలెన్‌స్కీ కోరినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం నెలకొన్న యుద్ధ పరిస్థితుల్లో భారత్‌తోనే శాంతిస్థాపన జరుగుతుందని అధినేతలిద్దరూ భావిస్తున్నట్లు పేర్కొన్నాయి. అయితే వారి ఆహ్వానాన్ని మోడీ అంగీకరించారా? లేదా అన్నదానిపై స్పష్టత లేదు. ప్రధాని చివరి సారిగా 2018లో రష్యాలో పర్యటించారు. పుతిన్‌తో మాట్లాడిన మోడీ, వివాద పరిష్కారానికి చర్చలు. దౌత్యపరమైన చర్యలే శరణ్యమని సూచించారు. ఆ తర్వాత జెలెన్‌స్కీతో చర్చించిన ప్రధాని, ఆ దేశానికి మానవతా సహాయాన్ని కొనసాగిస్తుందని భరోసా ఇచ్చారు. మోడీ ఫోన్‌కాల్‌పై ఉక్రెయిన్ అధ్యక్షుడు స్పందిస్తూ భారత్‌కు ధన్యవాదాలు తెలిపారు. 'మా సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతకు మద్దతిస్తూ శాంతికోసం ప్రయత్నిస్తున్న భారత్‌కు ఎల్లప్పుడూ కృతజ్ఞతతో ఉంటాం. త్వరలో స్విట్జర్లాండ్‌లో జరగబోయే శాంతి సదస్సులో న్యూఢిల్లీ, పాల్గొనడం చాలా ముఖ్యం' అని అన్నారు. గత రెండేళ్లుగా రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధం కొనసాగుతున్న విషయం విదితమే. ఈ దాడులు మొదలైన నాటి నుంచి ప్రధాని మోడీ పలుమార్లు ఆ దేశాధినేతలిద్దరితో ఫోన్‌లో మాట్లాడారు. శాంతియుతంగా, దౌత్యపరంగా సమస్యను పరిష్కరించుకోవాలని తెలిపారు. ఆ తర్వాత పుతిన్‌తో భేటీ అయిన మోడీ, ఇది యుద్ధాల శకం కాదని సూచించారు.

## 'ఇప్పుడు చట్టాన్ని ఆపితే గందరగోళమే'

### ఇసిల నియామకంపై స్టేకు 'సుప్రీం' నిరాకరణ

**న్యూఢిల్లీ, మార్చి 21:** లోక్‌సభ ఎన్నికల ముందు ఇసిల నియామకం అంశం చర్చనీయాంశమైన విషయం విదితమే. ఎన్నికల కమిషనర్ల నియామకం కోసం నూతనంగా తీసుకొచ్చిన చట్టాన్ని నిలిపివేయాలని కోరుతూ సుప్రీంకోర్టు పిటిషన్‌లు దాఖలయ్యాయి. దీనిపై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం గురువారం కీలక తీర్పు వెలువరించింది. చట్టంపై స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. ఈ దశలో నిలిపివేస్తే అది తీవ్ర గందరగోళానికి దారితీస్తుందని ధర్మాసనం అభిప్రాయపడింది. ఈ సందర్భంగా ఇటీవల ఇసిలుగా బాధ్యతు చేపట్టిన మాజీ ఐఎఎస్ అధికారులు జ్ఞానేశ్ కుమార్, సుఖ్బీర్ సింగ్ నియామకాలను కూడా ధర్మాసనం ప్రస్తావించింది. కొత్తగా నియమితులైన వారిపై ఎలాంటి ఆరోపణలు లేవని పేర్కొంది. 'ఎన్నికల సంఘం స్వతంత్ర సంస్థ. అది పాలనాయంత్రాంగం కింద పనిచేస్తుందని చెప్పకూడదు. ఇసిల నియామకాల కోసం కేంద్రం తీసుకొచ్చిన కొత్త చట్టం తప్పు అని భావించలేం. ఎన్నికలు దగ్గర పడుతున్నాయి. ఈ సమయంలో సమతుల్యత పాటించాల్సిన అవసరం చాలా ముఖ్యం' అని ధర్మాసనం అభిప్రాయపడింది. 2023 చట్టం రూపొందించక ముందు ఎన్నికల కమిషనర్ల నియామక తాత్కాలిక కమిటీలో ప్రధాని, సిజెఐ, లోక్‌సభలో విపక్షనేత సభ్యులుగా ఉన్నారు. కొత్త చట్టం ప్రకారం ఏర్పడిన కమిటీలో సిజెఐ స్థానంలో కేంద్రమంత్రికి చోటు కల్పించారు. దీన్ని సవాల్ చేస్తూ పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై కేంద్రం అఫిడవిట్ దాఖలు చేసింది. కొత్త చట్టంలో సిజెఐకు చోటు కల్పించకపోవడాన్ని సమర్థించుకుంది. కమిటీలో న్యాయ సభ్యుడు ఉంటేనే ఎన్నికల సంఘం స్వతంత్రంగా వ్యవహరిస్తుందన్న వాదన సరికాదని తెలిపింది.

## మా నేతలను ప్రచారానికి పంపించలేకపోతున్నాం

**న్యూఢిల్లీ, మార్చి 21:** ఎన్నికల ప్రచార సమయంలో మా నేతలను ఎక్కడకూ పంపించలేకపోతున్నాం. విమాన ప్రయాణాలను పక్కన పెట్టాం. కనీసం రైలు టిక్కెట్లు కొనడానికి కూడా తమ వద్ద డబ్బులు లేవని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. కాంగ్రెస్ బ్యాంకు ఖాతాల ఫ్రీజ్, ఎన్నికల బాండ్ల అంశాలపై ఆయన మాట్లాడుతూ, తమ పార్టీని దెబ్బతీసేందుకు ప్రధాని మోడీ తీవ్ర చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో డబ్బులు లేకపోవడంతో ప్రచారం కూడా చేయలేకపోతున్నట్లు తెలిపారు. తమ పార్టీపై ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రిత్వ శాఖ నేరపూరిత చర్యకు పాల్పడుతున్నారన్నారు.

### రైలు టిక్కెట్‌కు కూడా డబ్బుల్లేవ్: రాహుల్

మా బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

ఈ రోజుల్లో బ్యాంకు ఖాతాలు పనిచేయకుంటే పరిస్థితి ఎలా ఉంటుందో అందరికీ తెలిసిందే అన్నారు. తాము ఎలాంటి ట్రాన్సాక్షన్స్ చేయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. తమపార్టీ ఖాతాలను ఫ్రీజ్ చేయడమంటే భారత ప్రజాస్వామ్యాన్ని అడ్డుకోవడమే అన్నారు. దేశంలో 20శాతం మంది ఓటర్లు తమకు మద్దతుగా ఉన్నారని పేర్కొన్నారు. కానీ తాము రెండు రూపాయలు కూడా చెల్లించలేని పరిస్థితుల్లో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

# ఎన్నారైల సేవలు రోగులకు ఎంతో ఉపయోగం



ఎంఎన్‌జె కేన్సర్ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, మంత్రి రాజనర్సింహ

## ఎంఎన్‌జె కేన్సర్ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, మంత్రి రాజనర్సింహ

**హైదరాబాద్ (మెహిదీపట్నం), మార్చి 21, ప్రభాతవార్త:** ఎంఎన్‌జె క్యాన్సర్ ఆస్పత్రిలోని రోగులకు ఎన్నారైలు, ఫార్మా కంపెనీలు స్వచ్ఛందంగా చేస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. ఆసుపత్రిలో శ్రీనివాస్ మునుస్వామి రాధా అద్దంకి ట్రస్ట్ ఆధ్వర్యంలో గత ఒకటిన్నర సంవత్సరాల నుండి డా.శరత్ అద్దంకి తన సొంత వ్యయంతో ఆస్పత్రిలో చేపడుతున్న శానిటేషన్, సెక్యూరిటీ అండ్ అవేర్నెస్ కార్యక్రమాలను గురువారం రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహాతో పరిశీలించారు.

ఈ సందర్భంగా క్యాన్సర్ నివారణకు అవసరమైన అవగాహన సెంటర్‌ను పరిశీలించడంతో పాటు రోగులకు పండ్లను పంపిణీ చేసి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. రోగులకు అవసరమైన సదుపాయల కల్పనలో ఎన్నారైలు, ఫార్మాకంపెనీలు స్వచ్ఛందంగా తమ సేవా కార్యక్రమాలను సి.ఎస్.ఆర్. ఫండ్స్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రులలో సదుపాయాల కల్పనకు ఉపయోగించాలని కోరారు. ఎం.ఎన్.జె ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవలను డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్‌లు ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవలను గవర్నర్ దత్తాత్రేయ, మంత్రి రాజనర్సింహాకు వివరించారు. వీరి వెంట ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ అద్దంకి శరత్, ట్రస్టీ మిక్ గల్లెర్, ప్రోగ్రాం డైరెక్టర్ వెంకటేశ్వర్లు ఎం.ఎన్.జె ఆస్పత్రిలోని వివిధ విభాగాల ప్రొఫెసర్లు, డాక్టర్లతో పాటు నాంపల్లి నియోజకవర్గ బిజెపి నాయకులు వి.భుజేందర్‌కుమార్, రవి, పవన్ కుమార్, క్రాంతి కిరణ్, అంబేద్కర్, ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.



## సిఎం రేవంత్‌రెడ్డితో బిసి ఆర్థిక సహకార సంస్థ చైర్మన్ నూతి శ్రీకాంత్ భేటీ

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త :** తనకు బిసి కార్పోరేషన్ చైర్మన్ పదవి ఇచిచన సహకారం అంద జేసి నందుకు ముఖ్య మంత్రి రేవం త్‌రెడ్డికి బిసి ఆర్థిక సహ కారం సంస్థ చైర్మన్, ఓబిసి సెల్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ కృతజ్ఞతలు తెలి పారు. గురువారం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలి సారు. ఈ సంద ర్భంగా బిసి సహకార సంస్థకు పూర్తిస్థాయిలో మద్దతు ఇస్తామని సిఎం హామి ఇచ్చారని శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సలహాదారు వేం నరేందర్‌రెడ్డిలు ఉన్నారు.

# అడవుల రక్షణకు ఉద్యమించాలి

## హరితయజ్ఞంలో ప్రజలు భాగస్వాములు కావాలి

### ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా మంత్రి కొండా సురేఖ పిలుపు

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త :** మానవ మనుగడకు ఆధారంగా నిలుస్తున్న అడవులను జాగ్రత్తగా కాపాడుకునేందుకు ఉద్యమించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ప్రకృతిని సంరక్షిస్తూ మమేకమై జీవించడమే అర్దవంతమైన జీవితమని పేర్కొన్నారు. గురువారం ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా మంత్రి కొండా విడుదల చేసిన ప్రకటనలో అడవులను సంరక్షించుకునే దిశగా ప్రతీయేటా అటవీ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. అడవుల ప్రాముఖ్యత, అడవులతో మనిషికున్న అనుబంధం, అడవుల సంరక్షణకు అనుసరించాల్సిన కార్యాచరణ, అడవులకు సంరక్షించుకోని పక్షంలో తలెత్తే విపత్కర పరిస్థితులను అటవీ దినోత్సవం సందర్భంగా అవలోకనం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో ఈ ఏడు అడవులు, ఆవిష్కరణలు మెరుగైన ప్రపంచం కోసం కొత్త పరిష్కారాలు థీమ్‌తో ప్రపంచవ్యాప్తంగా అటవీ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నారని తెలిపారు. పట్టణీకరణ, పరిశ్రమల స్థాపన, ప్రాజెక్టుల నిర్మాణం, పోడు వ్యవసాయం, గృహాల నిర్మాణం వంటి కారణాలతో అడవులు నానాటికీ అంతరించి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భూ విస్తీర్ణానికి అనుగుణంగా అడవుల విస్తరణ లేకపోవడంతో గ్లోబల్ వార్మింగ్ ప్రభావంతో కఠిన సమస్యలు ఎదుర్కొంటున్నామనీ, పర్యావరణంలో సమతుల్యత లోపించి విపత్తుల బారిన పడుతున్నామని ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

# 11పైగా ఎంపి సీట్లు గెలుస్తాం

## మేం గేట్లు ఎత్తితే బిఆర్ఎస్ ఖాళీ ఖాయం

## కాంగ్రెస్‌లో జూనియర్‌ని.. నేనెలా సిఎం అవుతా

### మీడియాతో చిట్‌చాట్‌లో మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త :** తెలంగాణలో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో 11కు పైగా ఎంపీ సీట్లు గెలుస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీలో తాను జూనియర్‌ననీ, తానెలా ముఖ్యమంత్రిని అవుతానని ప్రశ్నించారు. గురువారం మీడియా ప్రతినిధులతో మంత్రి పొంగులేటి చిట్‌చాట్‌గా మాట్లాడారు. తాను ముఖ్యమంత్రి అవుతానంటూ మీడియాలో ఇష్టం వచ్చినట్లు రాసుకుంటున్నారని అసహనం వ్యక్తం చేశారు. నేను ముఖ్యమంత్రి అవుతానని అనుకుంటే బుద్ధి తక్కువ అవుతుందని వ్యాఖ్యానించారు. రోజూ సీఎంతో ఉంటే ముఖ్యమంత్రి అవుతనా ? ఎన్నికల తరువాత సీఎం అవుతానంటూ బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలు అవాస్తవమనీ, కొందరు బీఆర్ఎస్ నేతలు కావాలనే ట్రోల్ చేస్తున్నారని ఆరోపించారు.

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ మధ్యనే పోటీ ఉంటుందనీ, కాంగ్రెస్ పార్టీ 11కు పైగా సీట్లలో సునాయాసంగా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. 3 సీట్లలో పోటాపోటీ ఉంటుందనీ, బీజేపీ 2, బీఆర్ఎస్ 1 సీటు గెలిచే అవకాశం ఉందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న సాగునీటి కొరతకు గత బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు 3 పిల్లర్లతో డ్యామేజ్ ఆగదనీ, మొత్తం ప్రాజెక్టుకు ప్రమాదం పొంచి ఉందన్నారు. కాళేశ్వరంలో నీటిని స్టోర్ చేయాలని బీఆర్ఎస్ తమను తప్పుదోవ పట్టిస్తున్నదనీ, అలా చేస్తే జరిగే పరిణామాలకు ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. రాష్ట్రంలో తాగునీటి కొరత లేకుండా చేస్తున్నామనీ, నీటి కొరతపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా దృష్టి సారించారని పేర్కొన్నారు. ధరణిలో ఎవరెవరి భూములు మారాయో ఆధారాలతో సహా శ్వేతపత్రం విడుదల చేస్తామనీ, పదేళ్లుగా ధరణిని రహస్యంగా ఉంచారనీ, ధరణి కమిటీ నుంచి సలహాలు తీసుకుని ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. గత పదేళ్లుగా సమాచార శాఖకు మంత్రే లేదనీ, కాంగ్రెస్ వచ్చాక ఆ పోస్టు వచ్చిందన్నారు. మేము ఇంకా గేట్లు ఎత్తలేదు. గేట్లు ఎత్తితే బీఆర్ఎస్ ఖాళీ అవుతుందనీ, మా ప్రభుత్వాన్ని పడగొడతామని బీఆరెస్ పదేపదే రెచ్చగొడుతోందనీ, ఆ పార్టీకి గత ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పినప్పటికీ ఇంకా బుద్ధి రాలేదని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు.

# ఓరుగల్లు హస్తం పార్టీలో ఉత్కంఠ

## ఎంపి సీటుపై వీడని పీటముడి.. ఆశావాహుల్లో టెన్షన్ టెన్షన్

### దొమ్మటి సాంబయ్య, పసునూరి దయాకర్, బొడ్డు సునీత, సింగారపు ఇందిర, పరంజ్యోతి తీవ్రప్రయత్నాలు

**ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:** పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటికి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థులను ప్రకటించడానికి ఆచితూచి వ్యూహాత్మక అడుగులు వేస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 17 ఎంపి సీట్లు ఉండగా అందులో నాలుగు ఎంపి అభ్యర్థులను ప్రకటించిన విషయం విధితమే. అధికార కాంగ్రెస్ పార్టీలో ఆశావాహులు ఎక్కువ సంఖ్యలో ఉండటంతో ఒక్కో పార్లమెంట్ స్థానానికి మూడు నుండి ఐదుగురు అభ్యర్థులు పోటీ పడుతుండటంతో ఒక్కో గెలుపు గుర్రాల కోసం డిల్లీ పెద్దల సమక్షంలో గత రెండు రోజులుగా సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మరికొంత మంది మంత్రులు, సోనియా, రాహుల్, ప్రియాక, కేసి వేణుగోపాల్‌తో అభ్యర్థుల ఎంపికపై తీవ్ర కసరత్తు చేస్తుండటంతో ఆశావాహుల్లో తీవ్రఉత్కంఠత నెలకొంది. ముఖ్యంగా చారిత్రాత్మకమైన రాజకీయ నేపథ్యం కలిగిన వరంగల్ ఎంపి సీటుపై ఇంకా ఉత్కంఠతన కొనసాగుతుంది. గత వారం రోజులుగా నేడో రేపో ప్రకటిస్తామని అదిష్టానం వైపు ఆశతో ఎదురుచూస్తున్న ఆశావాహులందరు హైదరాబాద్ టూ డిల్లీ పెద్దల చుట్టు తమ గ్రాండ్ పాదర్‌ల వద్ద ప్రదిక్షణలు చేస్తున్నారు. గతంలో వరంగల్ పార్లమెంట్ మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారికి కేటాయించడం అందులో మొదటగా బిఆర్ఎస్ పార్టీ నుండి స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కూతురు కడియం కావ్యను అదిష్టానం ఖరారు చేసింది. నేడో రేపో బిఆర్ఎస్‌ను వీడి కమలం పార్టీ తీర్థం పుచ్చుకున్న వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌కు దాదాపుగా బిజెపి నుండి టిక్కెట్ ఖరారైనట్లుగా వార్తలు వెలువడుతున్నాయి. కాగా అధికార కాంగ్రెస్ పార్టీ నుండి మొదటి నుండి చర్చ జరిగినట్లుగా అద్దంకి దయాకర్ లేదా దొమ్మటి సాంబయ్య మధ్య పోటి ఉండటం దొమ్మటి సాంబయ్యకు కొందరు ఎమ్మెల్యేలు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం దాదాపు దొమ్మటి సాంబయ్యకే ఖరారు అవుతుందన్న చర్చ జరుగుతున్న నేపథ్యంలోనే వరంగల్ సిట్టింగ్ బిఆర్ఎస్ ఎంపి పసునూరి దయాకర్, మంత్రి కొండా సురేక ఆధ్వర్యంలో ఇటీవలనే కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడం కొత్తగా పసునూరి పేరుకూడా తెరపైకి వచ్చింది. స్టేషన్ ఘన్‌పూర్ నుండి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలైన సింగారపు ఇందిరా కూడా తీవ్ర ప్రయత్నాలు చేస్తుంది. సెయింట్ పాల్ విద్యాసంస్థల చైర్మన్ సతీమణి బొడ్డు సునిత కూడా వరంగల్ టిక్కెట్ ఆశిస్తుంది. వరంగల్ ఓయాసిస్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ పరంజ్యోతి కూడా ఎంపి టిక్కెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఈ ఐదుగురు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న నేపథ్యంలో ఏ అభ్యర్థి అయితే సునాయిసంగా గెలుస్తారో అదిష్టానం ఆలోచిస్తుంది. ఇదిలా ఉండగా ఓరుగల్లు కాంగ్రెస్ శ్రేణుల్లో సైతం వరంగల్ ఎంపి అభ్యర్థిత్వంపై పీటముడి వీడక పోవడంతో తీవ్ర ఉత్కంఠత నెలకొంది. ఈ ఐదుగురిలో మరి అదిష్టానం ఎవరి వైపు మొగ్గ చూపుతుందో నేడో రేపో తెలియనుంది.

# ఫిట్‌మెజర్‌మెంట్ రాయల్టీల సమస్యలకు తెరదించుతాం

## క్రషర్ యజమానుల సమ్మె విరమించి అభివృద్ధికి తోడ్పాటు అందించాలి

### ఆర్అండ్‌బి సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** క్రషర్ యజమానులకు నిత్యం ఎదురొకంటున్న ఫిట్‌మెజర్‌మెంట్ రాయల్టీ సమస్యలకు శాశ్వత పరిష్కారంతో వారి బాధలకు తెరదించుతామని రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురువారం మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి బంజారాహిల్స్‌లోని నివాసంలో తెలంగాణ క్రషర్ అసోసియేషన్ అధ్యక్షుడు కమలాకర్‌రెడ్డితో సమావేశమైనారు. ఈ సందర్భంగా కొమటిరెడ్డి మాట్లాడుతూ క్రషర్ యజమానులు ఐదు రోజులుగా చేస్తున్న సమ్మెను వెంటనే విరమించాలని యధావిధిగా స్టోన్ మెటిరియల్ సప్లయ్ చేయాలని కోరారు. కషర్ యజమానుల సంఘం అధ్యక్షుడు కమలాకర్ రెడ్డి ఈ సందర్భంగా తమ సమస్యలు వివరిస్తూ వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న మా క్రషర్ రంగం గుంతల మెజర్‌మెంట్ వేసి ఇప్పుడు రాయల్టీ చెల్లించానలి చెప్పడం సరికాదని అన్నారు. ప్రభుత్వ పనులకు మాత్రమే అత్యధిక మెటిరియల్ సప్లయ్ చేశామని కాంట్రాక్టు బిల్లుల సందర్భంగా రాయల్టీ కట్‌చేసి నికరమొత్తం చెల్లింపులు చేస్తారని ఆయన తెలిపారు. ప్రైవేట్ వాటికి కూడా ఎప్పటి కప్పుడు రాయల్టీలు తీసుకోవాలని ఆయనసూచించారు. మంత్రివేణుగోపాల్‌రెడ్డి ఎన్నికల కోడ్ ముగిసిన తరువాత ముఖ్యమంత్రితో మీ చర్చించి మీ సమస్యలు పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. గత పదేళ్ళుగా ఏవిధమైన రోడ్లు ఇతర అభివృద్ది పనులు జరగలేదని ఈ ప్రభుత్వం రాగానే రోడ్లు వేస్తున్నామని ఆయన తెలిపారు. దాదాపు రెండువేల కోట్ల విలువగల రోడ్లు వేస్తున్నామని టెండర్ ప్రక్రియ కూడా పూర్తి అయిందిన అన్నారు. రీజినల్ రింగ్‌రోడ్ సూపర్ గేమ్ చేంజర్‌గా మారనున్నది ఈ సమయంలో కంకర ఇతర స్టోన్ మెటిరియల్ సరఫరా నిలిపివేస్తే మీకు, ప్రభుత్వానికి నష్టమని ఆయన అన్నారు.

## కన్నతల్లి కర్కశత్వం.. చిన్నారిని చంపిన కుక్కలు

**మంచిర్యాల, మార్చి 21, ప్రభాతవార్త నెట్‌వర్క్ :** కన్నపేగు బంధాన్ని తల్లి విడిచిపెట్టింది. అత్యంత కర్కశంగా అభం శుభం తెలియని చిన్నారిని రాత్రివేళ పొలాల్లో వదిలి తన దారిన తాను వెళ్లిపోయింది. అక్కడ తిరుగాడే కుక్కలు చిన్నారిపై దాడి చేసి పీక్కు తిన్నాయి. చిన్నారి శరీర భాగాలను సుమారు కిలోమీటరు వరకు లాక్కెళ్లాయి. ఈ దృశ్యాలు చూసిన స్థానికులు కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈ దారుణ ఘటన మంచిర్యాల జిల్లా భీమిని మండలం కేస్లాపూర్‌లో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గంగ అనే మహిళ ఎనిమిది నెలల ఆడ పసికందును బుధవారం రాత్రి సమ యంలో గ్రామ శివార్లలో ఉన్న పొలాల్లో వదిలి వెళ్లిపోయింది. వీధి కుక్కలు చిన్నారిపై దాడి చేసి చంపివేశాయి. పసికందు మృతదేహాన్ని పీక్కు తిన్నాయి. గురువారం ఉద యం పొలాల్లో పసికందు శరీరభాగాలు పడిఉండటం చూసి స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. సబ్ఇన్‌స్పెక్టర్ విజయ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు, కేస్లాపూర్‌కు చెందిన గంగ అనే మహిళను అదుపులో తీసుకుని ప్రశ్నిస్తున్నారు.

## గోదావరి బ్రిడ్జిపై నుంచి దూకి వ్యక్తి ఆత్మహత్య

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :** భద్రాచలం పట్టణంలోని గోదావరి నది వంతెనపై నుంచి ఓ వ్యక్తి కిందకు దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఇది. ఇందుకు సంబంధించిన భద్రాచలం పట్టణ ఎస్సై విజయలక్ష్మి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి .. పాల్వంచ పట్టణంలోని వనమా కాలనీకు చెందిన తంగేళ్ళ శేషం రాజు(45) గురువారం భద్రాచలం వద్దకు చేరుకుని అకస్మాత్తుగా అతను బ్రిడ్జిపై నుంచి కిందకు దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. విషయం తెలుసుకుని సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించగా అప్పటికే ఆ వ్యక్తి మృతిచెందినట్లు ఎస్సై వెల్లడించారు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుర్లు ఉన్నారని తెలిపారు. తరుచూ ఆర్థిక ఇబ్బందులతో మానసికంగా బాధపడుతుంటాడని, మృతికి గల కారణం ఆర్థిక ఇబ్బందులేనని మృతుడి భార్య ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్సై తెలిపారు.జరిగిన సంఘటనలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

## ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు అందిన వేతనాలు

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త :** నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) కార్యక్రమంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల వేతనాలకు నిధులు విడుదలయ్యాయి. ఉద్యోగులకు గత మూడు నెలలుగా వేతనాలు లేకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు 6000 మంది ఏఎన్ఎంలు, 2600 మంది స్టాఫ్ నర్సులు, 3000 మంది ఎంఎల్‌హెచ్‌పిలతో పాటు ల్యాబ్ టెక్నీషియన్లు, వైద్యులు, ఆయుష్ వైద్యులు ఆందోళన బాట పట్టారు. పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో 22వ తేదీ నుంచి సమ్మె నిర్వహిస్తామని ఉద్యోగులు రాష్ట్ర కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్‌వి కర్ణన్‌కు సమ్మె నోటీసు అందజేశారు. కమిషనర్ ఈ అంశాన్ని రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మ, ఆ శాఖ కార్యదర్శి క్రిస్టినా చొంగ్తు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల వేతనాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ.100 కోట్లు విడుదల చేయడంతో ఉద్యోగులకు రెండు నెలల వేతనాలు చెల్లించారు. కాగా, ఈ అంశంపై ఏఐటీయూసీ రాష్ట్ర ఉప కార్యదర్శి ఎం.నరసింహ మాట్లాడుతూ తాము చేసిన పోరాటం ఫలితంగా ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు రెండు నెలల వేతనాలు విడుదల అయ్యాయనీ, మిగతా బకాయి ఉన్న వేతనాలకు సంబంధించిన నిధులను కూడా వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# హాస్పిటల్‌లో బాలుడి కిడ్నాప్

**హైదరాబాద్ (జీడిమెట్ల), మార్చి 21, ప్రభాతవార్త :** భార్య చికిత్స కోసం కుటుంబ సమేతం గా హాస్పిటల్‌కి వెళ్లి పక్కనే ఉన్న మహిళలను నమ్మి ఆమెకు బాలుని అప్పగించి డాక్టర్ వద్దకు చెకప్‌గా వెళ్ళి వచ్చి చూడగా గుర్తు తెలియని మహిళ బాలుని ఎత్తుకెళ్ళిన సంఘటన సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం గాజులరామారంలో నివాసం ఉండే రాజశేఖర్‌రెడ్డి తన భార్య సుజాత ఆరోగ్యం బాగోలేదని తన కొడుకు ఇషాంత్‌రెడ్డి (4), తన కుమార్తె, భార్య సుజాతతో కలిసి మల్లారెడ్డి హాస్పిటల్‌కు చెకప్ కోసం వెళ్ళారు. అక్కడ ఒక మహిళ తన పిల్లలతో కలిసి ఉంది. డాక్టర్ రాగానే సుజాత చెకప్ కోసం డాక్టర్ దగ్గరకు వెళ్ళగా, పక్కనే ఉన్న మహిళ బాబును నేను చూసుకుంటాను, బాబు ఆడుకునేందుకు మీ ఫోన్ ఇచ్చి వెళ్ళండి అని చెప్పింది.

ఆ మాటలు నమ్మి రాజశేఖర్‌రెడ్డి బాబును అక్కడే వదిలి డాక్టర్ వద్దకు వెళ్లి తిరిగి వచ్చేలోపు ఆ మహిళ ఇతర పిల్లలు, తన బాబు కనిపిం చలేదు. వెంటనే సూరారం పోలీసులను ఆశ్ర యించి ఆ గుర్తు తెలియని మహిళే తన బాబును అపహరించినట్లు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



ఇషాంత్‌రెడ్డి (ఫైల్)

# కళలు, సాహిత్యం మనిషి జీవితంతో మమేకం

## రాష్ట్ర జ్యుడిషియల్ అకాడమీ డైరెక్టర్ డా. మంగారి రాజేందర్

### తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారాల ప్రదానం



కీర్తి పురస్కార గ్రహీత మాడిశెట్టి గోపాల్‌తో డా. మంగారి రాజేందర్, తంగెడ కిషన్‌రావు, భట్టు రమేష్ తదితరులు

**హైదరాబాద్ (నాంపల్లి), మార్చి 21, ప్రభాతవార్త :** సాంస్కృతిక కళలు, సాహిత్యం ప్రతీ మనిషి జీవితంతో ముడిపడి ఉంటాయని, వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉందని తెలంగాణ రాష్ట్ర జ్యుడిషియల్ అకాడమీ డైరెక్టర్ డా. మంగారి రాజేందర్ (జింబో) అన్నారు. అందరూ వయస్సుతో నిమిత్తం లేకుండా పనిచేస్తూనే ఉండాలని, ముఖ్యంగా తన గుర్తింపు కోసమే కాకుండా సమాజహితం కోరుతూ ఒక శ్రామికుడుగా పనిచేయడం మంచి లక్షణమని ఆయన పేర్కొన్నారు. నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళా మందిరంలో విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు సభాధ్యక్షతన జరిగిన కీర్తి పురస్కారాల ప్రదానోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. మంగారి రాజేందర్ (జింబో) విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు కిషన్‌రావు, రిజిస్ట్రార్ భట్టురమేష్‌లతో కలిసి నిపుణుల సంఘం ఉభయ తెలుగురాష్ట్రాలకు చెందిన ప్రముఖులు 46మందిని కీర్తి పురస్కారాలకు ఎంపిక చేయగా నిన్న 23మంది సాహితీమూర్తులు ఈరోజు మిగతా 23మంది సామాజిక, సాంస్కృతిక ప్రముఖులు కొల్లాపురం విమల-మహిళాభ్యుదయం; కొడాలి వెంకటేశ్వరరావు-లలితసంగీతం; ప్రసన్నకుమారి-శాస్త్రీయ సంగీత విద్యాంసురాలు; ఎం.భిక్షు నాయక్-జానపద గాయకుడు; ఎస్.కె.బాబూజి-జానపద కళలు; రంగరాజు పద్మజ-ఉత్తమ రచయిత్రి; డా. నామని సుజనాదేవి-ఉత్తమ రచయిత్రి; కె.శ్రీదేవి-నవల; లలితారాజ్-ఉత్తమనటి; మోహన్‌సేనాపతి-ఉత్తమ నటుడు; గరికపాటి కాళిదాస్-నాటకరంగం; డా. ఆర్.ఎల్.వి.రమేష్-ఆంధ్రనాట్యం; డా. ఎస్.పి.భారతి-కూచిపూడి నృత్యం; జి.వి.ఎన్.రాజు-వ్యక్తిత్వ వికాసం; షరీఫ్‌గోరా-హేతువాద ప్రచారంలో కృషి; డా. చేగొని రవికుమార్-గ్రంథాలయ సమాచార విజ్ఞానం; అనుముల శ్రీనివాస్-గ్రంథాలయకర్త; మాడిశెట్టి గోపాల్-సాంస్కృతికసంస్థ నిర్వహణ; బి.వి.సత్యనగేష్-ఇంద్రజాలం; మృత్యుంజయ-కార్టూనిస్ట్; డా. నూనె వెంకటయ్య-జ్యోతిషం; సి.రామనాథశర్మ-ఉత్తమ ప్రధానో పాధ్యాయులు; గౌరివేముల-చిత్రలేఖనం- మహిళలను పలువురు పేర్లమీద నెలకొల్పిన స్మారక కీర్తిపురస్కారాలను, పురస్కారంతోపాటు ఒక్కొక్కరికి 5,116 రూపాయల నగదు, శాలువతో ఘనంగా సత్కరించి ఎంతగానో అభినందించారు. పురస్కారం అందుకున్న మాడిశెట్టి గోపాల్ డిగ్రీ చదువుతున్న రోజుల్లోనే జవహర్ సాహితీ కళాసమితిని స్థాపించి దాని ద్వారా వివిధ సాంస్కృతిక కాంమాడిశెట్టి గోపాల్యక్రమాలు నిర్వహించారు. చైతన్య కళాభారతి నాటక సంస్థలో బాధ్యునిగా తెలంగాణ స్థాయి నాటక పోటీలు నిర్వహించారు. పలు నాటకాలలో నటునిగా కూడా నటించి మెప్పు పొందారు. సమైక్య సాహితీ, సాహితీ గౌతమి సంస్థల అధ్యక్షునిగా అసంఖ్యాకమైన కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ రచయితల వేదిక జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శిగా కళారూపాల ప్రదర్శన ఏర్పాటు చేశారు. చెలిమి చెలిమెలు కవితా సంపుటిని వెలువరిండంతోపాటు వివిధ పుస్తకాలకు సైతం మాడిశెట్టి గోపాల్ సంపాదకత్వం వహించారు. ముందుగా సభకు రిజిస్ట్రార్ భట్టురమేష్ స్వాగతం పలుకగా, ఉపాధ్యక్షుడు కిషన్‌రావు పురస్కార గ్రహీతలను సభకు పరిచయం కావించి వారు సమాజానికి చేస్తున్న సాహిత్య, సామాజిక, సాంస్కృతిక కృషిని ప్రశంసించారు. విస్తరణ విభాగం ఇన్‌చార్జ్ రింగు రామమూర్తి సమన్వయకర్తగా వ్యవహరించారు.

## లిక్కర్ పాలసీ కేసులో ఇప్పటివరకూ 14 మంది అరెస్టు

### ఇడి అరెస్టు చేసిన తొలి ముఖ్యమంత్రిగా కేజ్రీవాల్

### నేడు కోర్టుకు హాజరుపరచనున్న ఇడి

**న్యూఢిల్లీ, మార్చి 21:** ఢిల్లీప్రభుత్వం రద్దుచేసిన వివాదాస్పద ఎక్సైజ్ పాలసీ కేసుకు సంబంధించి ఇప్పటివరకూ ఈడీ, సిబిఐ అధికారులు 14 మందిని అరెస్టుచేసారు. వీరిలో మొట్టమొదటి సారిగా ఆప్ కమ్యూనికేషన్స్ ప్రతినిధి విజయ్‌నాయర్‌ను సిబిఐ అరెస్టుచేసింద.ఇ తర్వాత ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియాను అరెస్టుచేసింది. గత ఏడాది మార్చినుంచి ఆయన తీహార్‌జైలులోనే ఉన్నారు. అంతకుముందు ఆప్ నేతలు సంజయ్‌సింగ్; బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవితలు ఇదే కేసులో అరెస్టు అయిన సంగతి తెలిసిందే. ఈడీ నలుగురిని అరెస్టుచేస్తే సిబిఐ బిజినెస్‌మాన్ అమిత్ అరోరాను అరెస్టుచేసింది.

అలాగే ఏడుగురిపై సిబిఐ 2022 నవంబరులో ఛార్జిషీటు దాఖలుచేసింది. ఆ తర్వాత గత ఏడాది అక్టోబరులో ఆప్‌నేత సంజయ్‌సింగ్‌ను ఈడీ అరెస్టుచేసింది. కాగా ఈకేసులో సీఎం కేజ్రీవాల్‌కు ఈడీ తొమ్మిదిసార్లు సమన్లు పంపించింది. మొదగటిసారి గత ఏడాది నవంబరురెండు, తర్వాత డిసెంబరు 21, మూడో సమన్‌ను ఈ ఏడాదిజనవరి, తర్వాత జనవరి 18 తేదీల్లోసమన్లు జారీచేసింది. నాలుగోసమను జనవరి 18, ఐదోసారి ఫిబ్రవరి రెండు,అదేనెలలో 19, 26 తేదీల్లో మరో రెండుసార్లు సమన్లు జారీచేసింది.

అలాగే ఎనిమిదవ సారి మార్చి 4వ తేదీ జారీచేస్తే తొమ్మిదోసారి తాజాగా 21వ తేదీ అంటే గురువారం జారీచేయడంతోపాటు సెర్చివారంటును తీసుకువెళ్లి సోదాలు నిర్వహించి ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు స్వాధీనంచేసుకున్నది. సీఎం కేజ్రీవాల్‌ను అరెస్టుచేస్తున్నట్లు ఆయన సతీమణికి ఈడీ అధికారులు తెలిపారు. కేజ్రీవాల్‌ను ఈడీ కార్యాలయానికి తరలించి అక్కడినుంచి శుక్రవారం ఉదయం కోర్టుకు హాజరుపరచనున్నట్లు తెలుస్తోంది.

## చుక్కలనంటిన పసిడి ధరలు

### పది గ్రాముల బంగారం 67,420

### 22 కేరట్ల బంగారం 61.800

### కిలో వెండి 78,500 నుంచి 81వేలు

**న్యూఢిల్లీ, మార్చి 21:** అమెరికా ఫెడ్ రిజర్వు వడ్డీరేట్లను స్థిరంగా 5.25నుంచి 5.5శాతం వద్దనే కొనసాగించడం 2024లో మూడుసార్లు వడ్డీరేట్లపై కోతలు ఉండవచ్చున్న అంచనాలతో బంగారం, వెండి ధరలు ఒక్కసారిగాపెరిగాయి. వడ్డీరేట్ల తగ్గుదల ముందుగానే పసిగట్టిన ట్రేడర్లు బంగారంపై పెట్టుబడులకు ఉపక్రమించడంతో ధరలు పెరిగాయి. పదిగ్రాముల 22 కేరట్ల బంగారంధరలు వెయ్యిరూపాయలు పెరిగి 61,800కి చేరాయి. అలాగే 24 కేరట్ల బంగారంధరలు పదిగ్రాములకు 1090 రూపాయలుపెరిగి 67,420 రూపాయలకు చేరింది. జీవితకాల గరిష్టానికి పసిడి, వెండిధరలు చేరుకుఉన్నాయి.



ఇపుడు వందగ్రాముల 22 కేరట్ల బంగారంధరలు 6.18 లక్షలుగా ఉంది. అదే 24 కేరట్ల 100 గ్రాముల బంగారంధరలు 6.74 లక్షలుగా ఉంది. వెండిధరలు కూడా రికార్డుస్థాయికి చేరాయి. ఇక వెండిధరలపరంగాచూస్తే భారత్‌లో కిలో ఒక్కంటికి 1500 రూపాయలుపెరిగింది. ఇపుడు కిలో వెండి కొనుగోలుకు 78,500 రూపాయలు చెల్లించుకోవాలి. కొన్నిచోట్ల కిలో వెండి 81,500 రూపాయలు చొప్పున కూడా కొనసాగాయి. గురువారం నెలకొన్న ఈ ఆకస్మికధరలు కొనుగోలుదారులను విస్మయానికి గురిచేసాయి.ఫెడ్ వడ్డీరేట్లప్రభావమే బులియన్ మార్కెట్‌పై పడిందని తెలుస్తోంది. ఇపుడు పదిగ్రాముల బంగారం హైదరాబాద్‌లో 61800 కాగా 22 కేరట్ల బంగారంధరలు 67420గా ఉన్నాయి. గడచిన పదిరోజులుగా బంగారంధరలు 22కేరెట్లు ఆరువేలకుపైబడి ఉంటే 24 కేరట్లు 6600కుపైగానే కొనసాగాయి.

### ఇడి కార్యాలయంలో కవితను

### కలిసిన కెటిఆర్, తల్లి శోభమ్మ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 21:** ఢిల్లీ మద్యం కేసులో అరెస్ట్ అయిన దేశ రాజధానిలోని ఈడీ కేంద్ర కార్యాలయంలో ఉన్న బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవితను ఆమె తల్లి శోభమ్మ, సోదరుడు,బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కలిశారు. గురువారం సాయంత్రం ములాఖత్ సమయంలో వీరు కవితను కలిశారు. వీరిద్దరితో పాటు న్యాయవాది మోహిత్‌రావు కూడా ఆమెను కలిశారు. కుటుంబ సభ్యులు రాయర్ దాదాపు 50 నిమిషాలపాటు కవితతో మాట్లాడారు. కాగా, కవితను ఈడీ అధికారులు ఐదు రోజులుగా విచారిస్తున్నారు. శుక్రవారం సాయంత్రం ఆమెను అరెస్ట్ చేసిన ఈడీ శనివారం ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో ప్రవేశపెట్టింది. కోర్టు ఆమెను వారం రోజుల ఈడీ కస్టడీకి అప్పగించింది. కవితను ఈడీ కేంద్ర కార్యాలయంలోనే ఉంచి ఆదివారం నుంచి విచారిస్తున్నారు.

### పదవి నుంచి దిగిన తర్వాత కూడా

## అరెస్టయిన మాజీ సీఎంలున్నారు!



**న్యూఢిల్లీ, మార్చి 21:** మనీలాండరింగ్‌కేసుల విచారణలో పదవిలో ఉండగా అరెస్టు అయిన తొలి సీఎం అరవింద్ కేజ్రీవాల్ కావడం గమనార్హం. గురువారం రాత్రి కేజ్రీవాల్‌ను ఆయననివాసంలోనే లిక్కర్ పాలసీ కేసులో ప్రధాన కుట్రదారుడుగా పేర్కొంటూ ఈడీ అరెస్టులుచేసింది. అలాగే సీఎం పదవినుంచి వైదొలిగిన తర్వాత అరెస్టు అయిన వారి జాబితా కూడా ఉంది. లాలూప్రసాద్‌యాదవ్, యలలిత మొదలు ఓంప్రకాశ్‌చౌతాలా, మధుకోడా, హేమంత్‌సోరెన్‌వంటి నాయకులున్నారు. 1990-1997 మధ్యకాలంలో బీహార్‌ముఖ్యమంత్రిగా లాలూప్రసాద్‌యాదవ్ పనిచేసారు. దాణా కుంభకోణం కేసులో రాష్ట్రీయ జనతాదళ్ అధినేత లాలూతోపాటు మాజీ సీఎం జగన్నాథ్‌మిశ్రాలను 2013లో న్యాయస్థానం దోషిగా తేల్చింది. అనంతరం జైలుకు వెళ్లిన ఆయన బెయిల్‌పై వచ్చారు. 1991-2016 మధ్యకాలంలో పలుపర్యాయాలు తమిళనాడుముఖ్యమంత్రిగాపనిచేసిన జయలలిత కలర్‌టివిల కొనుగోళ్ల వనయవహారంలో అవకతవకలకు సంబంధించిన కేసులో 1996 డిసెంబరు ఏడో తేదీ అరెస్టు అయ్యారు. అప్పుడు నెలరోజులపాటు జైలులో ఉన్నారు. ఆదాయానికి మించిన ఆస్తులకేసులో 2014లో న్యాయస్థానం ఆమెను దోషిగా తేలుస్తూ తీర్పునివ్వడంతో మరోసారి జైలుకువెళ్లారు. 1989-2005 మధ్యకాలంలో హరియాణా ముఖ్యమంత్రిగాపనిచేసిన ఓంప్రకాశ్‌చౌతాలా టీచర్ల నియామకాల్లో అవకతవకలు జరిగాయన్న కేసులో 2013లో ఆయన దోషిగా తేలడంతో పదేళ్ల శిక్షపడింది. అనంతరం అక్రమాస్తులకేసులో 2022లో కోర్టు ఆయనకు మరో నాలుగేళ్ల శిక్ష విధించింది. అలాగే జర్ఖాండ్ సీఎంగాపనిచేసిన మజదుకోడా మైనింగ్‌కేసులో 2009లో అరెస్టు అయ్యారు. ఇక హేమంత్ సోరెన్ 2013-2024 మధ్యకాలంలో జార్ఖండ్ సీఎంగాపనిచేసిన హేమంత్ సోరెన్ భూకుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్‌కేసులో విచారణను ఎదుర్కొంటున్నారు. ఆయన ఈ ఏడాదిజనవరి31నఅరెస్టు అయ్యారు. అంతకుముందే ఆయన సీఎం పదవికి రాజీనామాచేసారు. ఆ స్థానంలో జెంఎంఎం సీనియర్‌నేత చంపై సోరెన్‌ను కొత్తముఖ్యమంత్రిగా ఎన్నుకున్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడిని కూడా ఎపిసిఐడి పోలీసులు అవినీతి, అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై అరెస్టుచేసారు. కొద్దిరోజులు జైలులోఉన్న తర్వాత ఆయన బెయిల్‌పై విడుదలయ్యారు.

## పెన్షనర్ల సమస్యలను పరిష్కరిస్తా

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి తప్పకుండా ఉంటుందని రాష్ట్రముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. గురువారం రాత్రి బడీచౌడీ పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి నేతృత్వంలో, సంఘం బాధ్యులు వెంకటరెడ్డి, ఉపాధ్యక్షుడు సీతారామయ్య, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, టిఎన్జీఓల సంఘం పూర్వ అధ్యక్షుడు రామారావు(ఖమ్మం)లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పెన్షనర్లకు రావాల్సిన డిఎ, ఈహెచ్‌ఎస్ విషయంతో అన్ని విషయాలను ప్రస్తావించారు. వచ్చే నెల మొదటివారంలో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనానికి వస్తానని హామీ ఇచ్చారు. పెన్షనర్ల సమస్యల పరిష్కార విషయంలో రాష్ట్రమంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, వైద్యఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా,సంఘం రాష్ట్ర సెక్రటరీ జనరల్ చంద్రశేఖర్ తదితరులు ఎంతో కృషి చేస్తున్నారని సంఘం పెద్దలు వివరించారు.

## టెన్త్ పేపర్ లీక్ కాలేదు

### సోషల్ మీడియాలో ప్రచారం అవాస్తవం: పాఠశాల విద్య కమిషనర్

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరుగుతున్న 10వ తరగతి పరీక్షల్లో పేపర్ లీకేజ్ కాలేదని అధికారులు ప్రకటించారు. టెన్త్ పేపర్ లీకేజ్ అయిందంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం అవాస్తవమని పాఠశాల విద్య కమిషనర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న ఎస్‌ఎస్‌సీ పరీక్షల్లో 19వతేదిన నిర్వహించిన సెకండ్ లాంగ్వేజ్ పరీక్ష ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని జరిగిన ప్రచారంలో వాస్తవం లేదని.. అదేవిధ:గా 20వ తేదిన జరిగిన పరీక్ష ప్రశ్నా పత్రం బయటకు వచ్చిందని జరిగిన ప్రచారం కూడా అవాస్తవమని కమిషనర్ ప్రకటనలో పేర్కొన్నారు. ఆదిలాబ్ జిల్లా కలెక్టర్ ఈ సంఘటనపై చేసిన విచారణలో ఎలాంటి తప్పిదాలు జరగలేదని తేలిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో 10వ తరగతి పరీక్షలు సజావుగా జరుగుతున్నాయని.. తగు భద్రత ఏర్పాట్లు చేసినట్టు పాఠశాల విద్య కమిషనర్ ప్రకటనలో స్పష్టం చేశారు.

## అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు పరిహారమివ్వాలి

### ప్రభుత్వానికి సిపిఎం విజ్ఞప్తి

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కురిసిన అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంటనే రుణమాఫీని ప్రకటించాలన్నారు. ఈ నెల 18 నుంచి నాలుగురోజులపాటు వీచిన ఈదురుగాలులు, వడగళ్ల వానకు నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, సిరిసిల్ల, కరీంనగర్, నిర్మల్ జిల్లాల్లో 200 వేల ఎకరాలకుపైగా మిరప, పత్తి, మొక్కజొన్న, వరి, జొన్న, పొగాకు, శనగ, మామిడి పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారని.. కోతకోసిన పంటలే కాకుండా మార్కెట్‌కి వచ్చిన ధాన్యం కూడా తడిసి ముద్దయిందన్నారు. తక్షణమే గణాంకాలను సేకరించి నష్టపోయిన రైతులకు ఎకరాకి రూ. 20వేలు పరిహారం చెల్లించాలని, రుణమాఫీని ప్రకటించాలని తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. ఏడాదిలోనే మూడుసార్లు కురిసిన అకాల వర్షాల వల్ల ఇప్పటికే రైతులు తీవ్రంగా నష్టపోయారని.. వానాకాలంలో 12 లక్షల ఎకరాల్లో యాసంగిలో మిఛౌంగ్ తుఫాన్ వల్ల 4.70 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి.

దీంతో అప్పటి ముఖ్యమంత్రి నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 10వేలు నష్టపరిహారమిస్తామని ప్రకటించి, కనీసం గణాంకాలు కూడా ఇప్పటి వరకు సేకరించలేదన్నారు.

## ఇపి సెట్-2024 తేదీల్లో మార్పులు

### సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మారనున్న సెట్స్ తేదీలు

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** దేశంలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో నిర్వహించనున్న కామన్ ఎంట్రన్స్ ఎగ్జామ్స్ తేదిల్లో మార్పులు చోటు చేసుకోనున్నాయి. మే నెల 13న తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ఉన్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో మే 9 నుంచి 12 వరకు నిర్వహించనున్న ఈఏపీ సెట్-2024 తేదిల్లో స్వల్ప మార్పులు జరగనున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఈఏపీ సెట్-2024 తేదిల్లో మార్పులు జరగనున్నాయి. ఇప్పటికే ప్రకటించినట్టుగా మే 9 నుంచి 12 వరకు కాకుండా.. మే 7 నుంచి 11 వరకు నిర్వహించనున్నారు. మే 7 మరియు 9 తేదిల్లో ఇంజనీరింగ్ పరీక్షలను నిర్వహించనుండగా.. 10, 11 తేదిల్లో అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలను నిర్వహించనున్నారు.

ఐసెట్, పీజీ ఈసెట్ తేదిల్లోనూ మార్పులు..

అలాగే జూన్ 4, 5 తేదిల్లో నిర్వహించనున్న ఐ సెట్ పరీక్షను కూడా వాయిదా వేసే అవకాశం ఉంది. జూన్ 4న సార్వత్రిక ఎన్నికల లెక్కింపు ఉన్నందున జూన్ 4న ఐసెట్ నిర్వహించే అవకాశం లేదు. దీంతో ఐసెట్ పరీక్షను జూన్ 5, 6 తేదిల్లో నిర్వహించనుండగా.. జూన్ 6 నుంచి 8 వరకు నిర్వహించనున్న పీజీ ఈసెట్ పరీక్షలను జూన్ 7, 8 తేదిల్లో నిర్వహించనున్నారు. అయితే కామన్ ఎంట్రన్స్ ఎగ్జామ్ తేదిల్లో మార్పులను తెలంగాణ ఉన్నత విద్యా మండలి ప్రభుత్వ అనుమతి కోసం ఇప్పటికే పంపించినట్టు తెలిసింది. మారిన తేదిలకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిన అనంతరం రెండు, మూడు రోజుల్లో మారిన తేదిలను ప్రకటించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

## ప్రైవేటు మార్కెట్‌లో ప్రభుత్వ ఔషధాలు

### రూ.80వేల మందులు స్వాధీనం.. ఇద్దరి అరెస్ట్

**వరంగల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :** ప్రభుత్వ ఔషదాలు ప్రైవేట్ మార్కెట్‌కు తరలించి అక్రమార్జనకు పాల్పడిన నిందితులు పట్టుపడ్డారు. పక్క సమాచారంతో అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. రూ.80వేల విలువ చేసే మందులను, ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. డ్రగ్ కంట్రోల్ ఆఫీసర్స్, టాస్క్‌ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా దాడి చేసి నిందితులను పట్టుకున్నారు. వరంగల్ ప్రాంతీయ నేత్ర వైద్యశాలలో ఫార్మసిస్టు టి. నాగేందర్ ప్రభుత్వానికి సంబందించిన మందులు హైదరాబాద్‌కు చెందిన బలరాం దాసు అనే వ్యక్తికి విక్రయిస్తుండగా పట్టుకున్నారు. ఈ క్రమంలో ఇంటో సోదా చేయగా ప్రభుత్వ మందులు లభ్యమయ్యాయి. డ్రగ్ ఇన్‌స్పెక్టర్ అరవింద్ పంచనామ నిర్వహించి ఆ మందులను స్వాధీనం చేసుకున్నారు. ఇంతేజార్‌గంజ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

## పంటల బీమాకై కసరత్తు

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం తెలంగాణలోని రైతులకు అండగా ఉంటుందని రాష్ట్ర సర్కార్ భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే ఈ పథకంలో తెలంగాణ మళ్లీ చేరుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ పథకాన్ని పగడ్బందీగా అమలు చేసే దిశగా తాజాగా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దీనికి సంబంధించిన విధివిధాలు, మార్గదర్శకాలను రూపొందించే పనిలో వ్యవసాయ శాఖ అధికారులు నిమగ్నమయ్యారు. ముందుగా రైతు కమిషన్‌ను ఏర్పాట్లు చేయాలని ఆలోచన చేస్తున్నారు. అంతేకాకుండా గతంలో ఏర్పాటు చేసిన స్టేట్ లెవల్ కో ఆర్డినేటర్ కమిటీ ఆన్ క్రాప్ ఇన్సురెన్స్‌లో మారుపలు చేసి సలహాలు, సూచలను స్వీకరించేందుకు సిద్ధమవుతున్నారు. పిఎం ఫసల్ బీమా యోజనలో మళ్లీ చేరడంతో ప్రకృతి వైపరీత్యాల సమయంలో పంటలు నష్టపోయినప్పుడు రైతులు బీమా పొందే అవకాశం ఉంటుంది. అయితే పంట నష్టాన్ని ఇప్పటి వరకూ మండలం యూనిట్‌గా తీసుకుని అంచనా వేసేవారు. దీనిపై పలు విమర్శలు, అభ్యంతరాలు రావడంతో ఇప్పుడు గ్రామాన్ని యూనిట్‌గా తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. అలాగే వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి ఒక శాస్త్రవేత్తను ఈ కమిటీలో చేర్చాలనే దిశగా చర్యలు చేపట్టినట్లు తెలిసింది

## హైకోర్టులో ప్రణీత్‌రావుకు చుక్కెదురు

### ఎస్‌ఐబి డిఎస్పీ పిటిషన్‌ను కొట్టేసిన హైకోర్టు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 21:** ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎస్‌ఐబి డిఎస్పీ ప్రవీణ్‌రావుకు తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. తనను పోలీసు కస్టడీకి ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో ఆయన పిటీషన్ దాఖలు చేశారు. దీనిపై బుధవారం విచారణ జరిపిన హైకోర్టు తీర్పును రిజర్వ్‌లో ఉంచింది. గురువారం తీర్పును వెలువరించింది. ప్రణీత్‌రావు పిటిషన్‌ను కొట్టేస్తున్న హైకోర్టు తెలిపింది. ప్రణీత్‌రావు కస్టడీ సరైందేనని చెప్పింది. కింది కోర్టు కస్టడీకి అప్పగించడంపై తాము ఏకీభవిస్తున్నామని తెలిపింది. పోలీసుల తరఫున వాదించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.నాగేశ్వరరావు వాదనలను పరిగణలోకి తీసుకున్న జస్టిస్ జి.రాధారాణి ఈ మేరకు తీర్పు వెలువరించారు. కింది కోర్టు ఉత్తర్వుల ప్రకారమే దర్యాపు కొనసాగుతోందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ హైకోర్టుకు తెలిపారు. దర్యాప్తు అంశాలను మీడియాకు లీక్ చేస్తున్నారని పిటీషనర్ తరఫు న్యాయవాది చెప్పడంలో ఎలాంటి వాస్తవం లేదని అన్నారు. నిందితుడిని ఈనెల 13న అరెస్ట్ చేసిన సమయంలో డీసీపీ ప్రెస్‌నోట్ మాత్రమే విడుదల చేశారని న్యాయస్థానానికి వివరించారు. పోలీస్ స్టేషన్‌లో కనీస వసతులున్నాయని ఆయన ధర్మాసనానికి తెలియజేశారు. ఫిర్యాదుదారైన ఏఎస్పీ రమేశ్ వాంగూల్మం నమోదు సమయంలో తప్ప మిగతా సమయంలో పోలీస్‌స్టేషన్‌కు రావడం లేదని హైకోర్టుకు తెలిపారు. దర్యాప్తులో అతని పాత్ర ఏమీ లేదని చెప్పారు. ఏడు రోజుల కస్టడీలో 4 రోజులు పూర్తయ్యాయని, మిగిలింది మూడు రోజులేనని పేర్కొన్నారు. ఈ వాదనలను పరిగణలోకి తీసుకున్న హైకోర్టు పోలీసులు మిగతా మూడు రోజుల కస్టడీలో భాగంగా నిందితుడు ప్రణీత్‌రావును విచారించవచ్చని వెల్లడించింది. కాగా, పోలీస్ స్టేషన్‌లో పడుకోవడానికి సరైన సౌకర్యం లేదని, కస్టడీకి ఇచ్చేముందు నిర్దిష్ట షరతులను విధించలేదని పిటీషన్‌లో ప్రణీత్‌రావు పేర్కొన్నారు. విచారణ పూర్తయిన తర్వాత తిరిగి జైలుకు తరలించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. దర్యాప్తులోని అంశాలను కూడా మీడియాకు లీక్ చేస్తున్నారని చెప్పారు. రహస్య విచారణ పేరుతో బంజారాహిల్స్ పిఎస్‌లో విచారిస్తున్నారని తెలిపారు. తన బంధువులను,న్యాయవాదిని కూడా అనుమతించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## ధ్వంసమైన అడవులను కంటికి రెప్పలా కాపాడిన దార్శనికుడు కెసిఆర్

### ప్రకృతి ప్రేమికులందరికీ ప్రపంచ అటవీ దినోత్సవ

### శుభాకాంక్షలు: మాజీ మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 21:** దశాబ్దాల పాటు ధ్వంసమైన అడవులను కంటికి రెప్పలా కాపాడిన దార్శనికుడు కెసిఆర్ అని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు తెలిపారు. ప్రకృతి ప్రేమిలందరికీ ప్రపంచ అటవీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కెసిఆర్ హయాంలో రాష్ట్రంలో పచ్చదనం పెంపు కోసం తీసుకున్న చర్యలను ఎక్స్ వేదికగా గుర్తు చేశారు. సమైక్య రాష్ట్రంలో ఆగమైన అడవి సంపద చుట్టూ అందమైన పచ్చని పందిరి అల్లిన ప్రకృతి ప్రేమికుడు కెసిఆర్ అని పేర్కొన్నారు. తెలంగాణలో మహోద్యమంలా సాగిన ఆనాటి హరిహారం. 230 కోట్ల మొక్కలు నాటాలన్న సంకల్పం, ప్రపంచ చరిత్రలోనే మూడో అతిపెద్ద మానవ ప్రయత్నమని కెటిఆర్ వివరించారు. సుమారు 15వేల నర్సరీల పెంపకంతో మహాయజ్ఞంలో సరికొత్త ఆధ్యాయం అన్న కెటిఆర్, 8శాతం పచ్చదనం పెరగడం దేశంలో ఎప్పుడూ లేదని అన్నారు. తెలంగాణ పునర్నిర్మాణం అంటే ప్రజల బతుకు చిత్రాన్ని మార్చడమే కాదన్న ఆయన, చిక్కిశల్యమైన అడవులు,సకల జీవరాశులను సంరక్షించడమని నలుదిశలా చాటి చెప్పిన నాయకత్వం మనది అని పేర్కొన్నారు. బిఆర్‌ఎస్ పదేళ్ల ప్రస్థానం పుడమితల్లికి వెలకట్టలేని ఆభరణం అని పేర్కొన్నారు. నాడు ప్రతిపల్లె పచ్చదనంతో మురిసిందని, ప్రతిపట్నం హరితశోభతో వెల్లి విరిసిందన్నారు. నేడు ఎటు చూసినా క్లౌడ్ బస్టులు,కుండపోతల ప్రమాద ఘంటికలు అని పేర్కొన్నారు. ప్రకృతి విపత్తులను అరికట్టాలన్నా, పర్యావరణ సమతుల్యత సాధించాలన్నా ఆపదలో ఉన్న అటవీ సంపద కాపాడాలన్నా మానవజాతి చేతిలో ఉన్న ఏకైక బ్రహ్మాస్త్రం హరితహారం అని కెటిఆర్ వివరించారు. నాడు,నేడు,ఏనాడైనా బిఆర్‌ఎస్ నమ్మే సిద్ధాంతం ఇదే అన్న ఆయన, అం దుకే జంగిల్ బచావో జంగిల్ బడావో నినాదాన్ని నాటి సిఎం కెసిఆర్ అక్షరాలా నిజం చేశారని పేర్కొన్నారు.

## పిస్తోలుతో బెదరించి ఇద్దరు ఆగంతకులు ఇంట్లోకి చొరబడే యత్నం

### నిందితుల వద్ద దేశీయ తపంచా, కత్తులు, తాళ్లు

### బేగంపేటలో కలకలం.. నిందితుడిని పట్టుకున్న తల్లీకూతుళ్లు.. పోలీసుల అదుపులో నిందితులు

**హైదరాబాద్ (బేగంపేట), మార్చి 21, ప్రభాతవార్త:** పట్టపగలు మిట్టమధ్యాహ్నం సమయంలో భారీ చోరీ చేసేందుకు ఇద్దరు నిందితులు ప్లాన్ బెడిసి కొట్టింది. వారు దేశీయ తుపాకీ, కత్తులతో బెదిరించి ఆ ఇంటిని దోచుకోవాలని వచ్చిన నిందితులిద్దరిని ఇంట్లో ఉన్న తల్లీ కూతుర్లు ధైర్యంగా వారిని ప్రతిఘటించడంతో వారిద్దరు పారిపోయేందుకు ప్రయత్నించడం, ఈ ఘటనలో ఒకరిని పట్టుకుని పోలీసులకు అప్పగించగా మరొక నిందితుడిని కాజీపేట లో పోలీసులు అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి ఒక దేశీయ తపంచాతో పాటు కత్తి, తాళ్లను స్వాధీనం చేసుకున్న సంఘటన బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. రసూల్‌పురా పైగా కాలనీ ప్లాట్ నెంబర్ 5లో ఆర్. కే. జైన్ కుటుంబం నివాసం ఉంటుంది. ఈయనకు జీడిమెట్ల పరిధిలో రబ్బర్ ఇండస్ట్రీ ఉంది. గురువారం మధ్యాహ్నం గం 1.నుంచి 1.15నిల సమయంలో ఆర్ కే జైన్ ఇంట్లో ఆయన భార్య అమీత్ మహౌత్ కుమార్తె,పనిమనిషి ఉన్నారు. ఈ సమయంలో ఇద్దరు వ్యక్తులు ముఖానికి మాస్కు,హెల్మెట్ లు ధరించి నేరుగా ఇంట్లోకి ప్రవేశించారు. ఇది గమనించిన అమీత్ మహౌత్ మొదటి అంతస్తు నుంచి గమనించి ఎవరు మీరు ఇంట్లోకి ఎందుకు వస్తున్నారంటూ ప్రశ్నిస్తున్నా వారు వినకుండా నేరుగా ఇంట్లోకి వచ్చే ప్రయత్నం చేసారన్నారు. దీంతో ఆమె కిందికి వచ్చి ఎవరు మీరు అని గట్టిగా ప్రశ్నించడంతో కొరియర్ నుంచి వచ్చామంటూ వారు సమాధానం ఇచ్చారు. కొరియర్ ఎవరి పేరు అని ప్రశ్నించడంతో ఆర్ కే జైన్ అంటూ చెపుతూనే ఒక వ్యక్తి తాను వీపుకు తగిలించుకున్న బ్యాగు తీసి అందులో నుంచి తపంచా తీసి ఆమెను బెదిరించాడు. అంతటితో ఆగకుండా లోపలికి వెళ్లి ఆమె గడ్డం కింద కత్తి పెట్టి ఇంట్లో ఎంతమంది ఉన్నారు. అంటూ బెదిరించాడన్నారు. అయితే అప్రమత్తంగా ఉన్న అమీత్ మహౌత్ ఆమె కూతురు పనిమనిషి కల్సి వారిని ప్రతి ఘటించడంతో వారి ముఖాలకు ఉన్న మాస్కులు కింద పడిపోవడంతో నిందితులలో ఒకడిని గుర్తించారు. యూపీకి చెందిన ప్రేమ్‌చంద్ 2022లో తమ ఇంట్లో దీపావళి సందర్భంగా క్లీన్ చేసేందుకు ఓంశక్తి బాలజీ హౌస్ క్లీనింగ్ మేనేజర్ రంజిత్ పంపగా వచ్చినట్లు గుర్తించారు. వెంటనే వారిని లోపల ఉంచారు. ఈ క్రమంలో నిందితులలో ఒకడైన సుశీల్‌కుమార్ పారిపోగా అతడిని కాజీపేటలో పోలీసులు పట్టుకున్నారు. మరొక నిందితుడు ప్రేమ్‌చంద్‌ని బేగంపేట పోలీసులు పోలీస్‌స్టేషన్ కు తరలించారు. వారి నుంచి ఒక దేశీయ తపంచాతో పాటు కత్తి, తాడులను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



నిందితుల తెచ్చిన దేశీయ తపంచా

## 'కోడ్' కూసినా బదలీలా?

### ములుగు జిల్లాలో అధికారి తీరుపై కలెక్టర్ ఆగ్రహం!

**ములుగు / వాజేడు మార్చి 21, ప్రభాతవార్త :** ములుగు జిల్లా పంచాయతీ అధికారి తీరు పై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శుల బదిలీల్లో ఓ ఐఏఎస్ అధికారి పేరు చెప్పి డబ్బుల వసూళ్లకు పాల్పడటం పట్ల ఆమె తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఎన్నికల కోడ్ సమయంలో 9 మంది పంచాయతీ కార్యదర్శులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు ఎన్నికల కోడ్ సమయంలో జిల్లా కలెక్టర్ సంతకంతో ములుగు డీపీఓ కార్యాలయం నుండి రావడంతో సదరు ఎంపీడీఓలు పంచాయతీ కార్యదర్శులను ఎలా రిలీవ్ చేయాలో తెలియక సతమతమయ్యారు. ములుగు జిల్లాలో ఎంతో నిబద్ధతతో పనిచేస్తున్న కలెక్టర్ కు ఈ విషయం ఆలస్యంగా తెలువడంతో ఆమె సదరు అధికారిని సమావేశం ఎంతో నిబద్ధతతో పంచాయతీ కార్యదర్శుల బదిలీల ఉత్తర్వులపై సంతకాలు చేసినప్పటికీ సంబంధిత శాఖ అధికారుల నిర్లక్ష్యం వలన బదిలీ ఉత్తర్వులు సకాలంలో అందక ఎన్నికల కోడ్ ఉన్న సమయంలో బదిలీ ఉత్తర్వులు ఆయా మండలాల ఎంపీడీఓలకు అందడంలో వారు ఇదేమిటని ఆశ్చర్యపోతున్నారు. ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ ములుగు డిపిఓ కార్యాలయం నుండి మెయిల్ ద్వారా 9 మంది పంచాయతీ కార్యదర్శులను బదిలీ చేస్తూ ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సంతకం చేసిన ఫైల్ సకాలంలో ఆయా మండలాల ఎంపీడీఓలకు వెళ్లాల్సి ఉండగా ఉత్తర్వులు ఆలస్యంగా అందడంలో అధికారుల తీరుపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఉత్తర్వుల అలస్యానికి కారణం ములుగు డిపీఓ స్వరూప ఐఏఎస్ అధికారి పేరు చెప్పి డబ్బులు వసూలుకు పాల్పడిందని, అందుకే ఉత్తర్వులు జారీ చేయడంలో ఆలస్యం అయినందున ఆమె పై జిల్లా కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తుంది. సమావేశంలోనే అంతర్యం ఏమిటీ సదరు అధికారి డబ్బుల కోసం బదిలీ ఉత్వర్వులు అపినారా అనే సందేహం తలెత్తుతుంది. ఏకంగా వాజేడు మండలంలో త్రాగునీటిపై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అడిషనల్ కలెక్టర్ శ్రీజ తో కలిసి అధికారులతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శుల బదిలీ ఉత్వర్వుల ప్రస్థావన రావడంతో డీపీఓ పై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ సమావేశం నుండి బయటికి వెళ్లమని గద్గద స్వరంతో అన్నట్లు సమాచారం. ములుగు జిల్లాలో పనిచేస్తున్న 9 మంది పంచాయతీ కార్యదర్శుల బదిలీ ఉత్తర్వుల జారీలో పెద్ద ఎత్తున డ్రామా జరిగింది. అసలు ఈ పంచాయతీ కార్యదర్శుల ఉత్తర్వుల జారీ చేయడంలో మొత్తం ముగ్గురు డీపీఓల ప్రమేయం ఉండటంతో అసలు డబ్బుల వసూళ్లకు పాల్పడిందెవరనేది తెలియాల్సి ఉంది.

# మెగాస్టార్ 'విశ్వంభర' హైదరాబాద్ షెడ్యూల్ కంప్లీట్...

మెగాస్టార్ చిరంజీవి తాజా చిత్రం విశ్వంభర.. వశిష్ట దర్శకత్వం వహిస్తున్నఈచిత్రం టైటిల్ గ్లింప్స్ విడుదలయ్యాక అంచనాలు ఆకాశాన్ని తాకాయి.. తాజాగా హైదరాబాద్‌లో ఓ కీలక షెడ్యూల్‌ను యూనిట్ పూర్తిచేసింది.. చిరంజీవి, త్రిష కృష్ణన్ తదితరులు షూటింగ్‌లో పాల్గొన్నారు. ఈ షెడ్యూల్‌లో కొన్ని టాకీ పార్ట్స్, పాట, యాక్షన్ బ్లాక్‌ను చిత్రీకరించారు.. చిరంజీవి నివాసంలో సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణితో సహా మొత్తం బృందంతో పాటు త్రిష కృష్ణన్ కొన్ని



ఫొటోలను సోషల్‌మీడియాలో షేర్ చేశారు. ఇదొక లెజెండరీ, అద్భుతమైన రోజు .విశ్వంభర.. అని ఆమె పోస్ట్‌చేశారు. చిరంజీవి, త్రిష, వశిష్ట, కీరవాణి, విక్రమ్, వంశీ, చోటా కె.నాయుడు, ఎఎస్ ప్రకాష్ కన్పిస్తున్న మరో పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. నీ మెగా ఫాంటసీ అడ్వెంచర్‌ను ప్రముఖ నిర్మాణ సంస్థ యువి క్రియేషన్స్ నిర్మిస్తోంది.. విక్రమ్, వంశీ, ప్రమోద్ ఈ భారీ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఈచిత్రం 2025 సంక్రాంతికి జనవరి 10న విడుదల కానుందని మేకర్స్ తెలిపారు.

# 'నీ దారే నీ కథ' టీజర్

జెవి ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వంశీ జొన్నలగడ్డ నిర్మాతగా, దర్శకుడిగా వ్యవహరిస్తూ తేజేష్ వీర, శైలజ సహనిర్మాతలుగా ప్రియతమ్ అంజన, విజయ్, అనంత్ వేబ్ ముఖ్యపాత్రల్లో నటించిన చిత్రం నీ దారే నీ కథ .. టీజర్ లాంచ్ ఈవెంట్‌ను తెలుగు ఫిలిం జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, సీనియర్‌జర్నలిస్టు ప్రభు, క్రిటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేష్ కొండేటి చేతులమీదుగా ఘనంగా జరిగింది.. మొత్తం కొత్త టీంతోన ఈ ఈవెంట్‌ను నిర్వహించారు. మ్యూజిక్ బ్యాక్‌డ్రాప్‌తోమొత్తం కొత్తవాళ్లతో ఈసినిమా యువతను ఆకట్టుకునేలా ఉంటుంది.. నిర్మాత



తేజేష్ మాట్లాడుతూ, ఎలాంటి బ్యాగ్రౌండ్ లేకుండా కొత్తవాళ్లం అందరూ కొత్త టీంతోనే ఈసినిమాను నిర్మిస్తున్నామని తెలిపారు. ఇది మా మొదటి సినిమా అయినా ఎక్కడా కాంప్రమైజ్ అవ్వకుండా చాలా కొత్తగా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారని తెలిపారు.. నిరానమత శైలజ జొన్నలగడ్డ మాట్లాడుతూ, సినిమా మీద ఉన్న ప్యాషన్‌తో ఈసినిమాను నిర్మించామని తెలిపారు. మంచి టీం దొరికిందని తెలిపారు. కార్యక్రమంలో నిర్మాత, దర్శకుడు వంశీ మాట్లాడుతూ, మ్యూజిక్ ఒక మంచి ఫీల్‌అందిస్తుందని తెలిపారు.

# కారుణ్య శ్రేయాన్స్ కొత్త సినిమా ప్రారంభం

క్రిస్పి, సస్పెన్స్, థ్రిల్లర్ కథతోకారుణ్య శ్రేయాన్స్ ఫిలింస్ బ్యానర్‌పై పోతురాజు నర్సింహారావు, కందిమళ్ల సాయితేజ నిర్మాణంలో ఊర శ్రీనివాస్ దర్శకత్వంలో ప్రొడక్షన్‌నెం1 చిత్రం పూజా కార్యక్రమాలతోప్రారంభమైంది.. అమ్మ న్యూస్ ఛానల్ సిఇఒ కంది రామచంద్రారెడ్డి గౌరవ దర్శకత్వం వహించగా, నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ క్లాప్ ఇచ్చారు.. రచయిత బిక్కి కృష్ణ కెమెరా స్విచ్చాన్‌చేశారు.. ఈసందర్భంగా యూనిట్‌మీడియాతో మాట్లాడింది. కార్యక్రమంలో తుమ్మలపల్లి రామసత్యనారాయణ, లిరిక్ రైటర్‌కళారత్న బిక్కి కృష్ణ, చిత్ర నిర్మాత



పోతురాజునర్సింహారావు, దర్శకుడు ఊర శ్రీనివాస్, మ్యూజిక్ డైరెక్టర్ శ్రీధర్ ఆత్రేయ, హీరోలు యశ్వంత్, సాయితేజ, హీరోయిన్లు ఆరుషి, నిఖిల, మాటల రచయిత దాసరి వెంకట్, కథ రచయిత సుస్మా ప్రియదర్శిని తదితరులుమాట్లాడారు.




# కొత్త అనుభూతిని పంచేలా ఉంటుంది

తెలుగునాట యువతలో కల్ట్ ఫాలోయింగ్ ఉన్న సినిమాల్లో డిజె టిల్లు ఒకటి.. టిల్లుగా స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ పంచిన వినోదాన్ని ప్రేక్షకులుఅంత తేలికగా మర్చిపోలేరు.. ఇపుడు డిజె టిఌ్ల చిత్రానికి సీక్వెల్‌గా టిల్లు స్క్వేర్ రాబోతోంది.. మల్లిక్ రామ్ దర్శకత్వం వహిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు.. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది.. మార్చి 29న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో దర్శకుడు మల్లిక్‌రామ్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే... సిద్ధుతో నాకు ఎప్పటి నుంచో పరిచయం ఉంది. దాదాపు ఇద్దరం ఒకేసారి సినీప్రయాణం స్టార్ట్‌చేశాం.. మేమిద్దరం కలిసి సినిమా చేయాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నాం... నా మొదటి సినిమా నరుడా డోనరుడా.. ఆ తర్వాత అద్భుతం అనే సినిమా చేశాను.. మధ్యలోపెళ్లిగోల అనే వెబ్‌సిరీస్ చేశాను.. అది చాలా పెద్ద హిట్ అయ్యింది.. డిజే టిల్లు అద్భుతం సినిమాలు ఇంచుమించుగా ఒకే సమయంలో వచ్చాయచి..ఆ తర్వాత నేను,సిద్ధు కలిసి



ఒకసినిమా చేయాలని అనుకున్నాం.. అదే సమయంలోన నాగవంశీగారు టిల్లు స్క్వేర్.. చేస్తే బాగుంటుందని చెప్పటం, డిజె టిల్లు దర్శకుడు విమల్ కృష్ణ ఇతర కమిట్‌మెంట్స్‌తో బిజీగా ఉండటంతో నేను ఈ ప్రాజెక్టులోకి వచ్చాను.. మొదట కాస్త సంకోచించాను.. కానీ కథ, బాగా వచ్చేసరికి ఇక వెనుకడుగు వేయలేదు. డిజే టిల్లు, టిల్లు స్క్వేర్‌కు వత్యాసం ఒఉటుంది.. డిజె టిల్లు డెడ్ బాడీ నేపథ్యంలో సాగే బ్లాక్ కామెడీ.. కానీ టిల్లు స్క్వేర్ అలా ఉండదు.. ఒక కమర్షియల్ సినిమాగా ఉంటుంది. టిల్లు పాత్ర తీరు అలాగే ఉంటుంది.. రాధిక పాత్ర ప్రస్తావన ఉంటుంది.. మొదటి భాగాన్ని ముడిపెడుతూ,, కొన్ని సన్నివేశాలు ఉంటాయి.. డిజె టిల్లుని గుర్తుచేస్తూనే, టిల్లు స్క్వేర్ మీకోక కొత్త అనుభూతిని ఇస్తుంది. అనుపమ గొప్ప నటి,, ఈసినిమాలో లిల్లీ పాత్ర ఛాలెంజింగ్ రోల్ ఆ పాత్ర కోసం ఎందరో పేర్లను పరిశీలించాం.. కానీ అనుపమ పర్ఫెక్ట్ ఛాయిస్ అన్పించింది.. అనుపమను బోల్డ్‌గా చూపించాలనే ఉద్దేశ్యంతోతల్లి పాత్రు రాసుకోలేదు.. లిల్లీ పాత్ర తీరే అలా ఉంటుంది. ఆ పాత్రకు ఆమె న్యాయం చేయగలమని నమ్మాం.. ఆమె ఆ పాత్ర నూటికి నూరుశాతం న్యాయం చేసింది. సితార సంస్థ బడ్జెట్ గురించి ఎపుడూ మాట్లాడదు.. కంటెంట్ గురించి , క్వాలిటీ గురించి ఎక్కువ మాట్లాడుతుంది.. యువ ప్రతిభను ప్రోత్సహించటంలో ముందుంటుంది.. సితార బ్యానర్‌లోపనిచేయటం సంతోషంగా ఉంది.

# 'లైన్ మ్యాన్'.. ఎప్పటికీ ప్రత్యేకమే

హీరో త్రిగుణ్...తాజాగా లైన్‌మ్యాన్ చిత్రంతో కన్నడ సినీ ఇండ్రస్టీలో గ్రాండ్‌గా ఎంట్రీ ఇవ్వటానికి సిద్ధమయ్యారు.. వి.రఘుశాస్త్రి దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం కన్నడ, తెలుగు భాషల్లో విడుదలకానుంది.. రాక్ ఎంటర్‌టైనర్స్ పతాకంపై నిర్మితమవుతోంది.. ఈచిత్రానికి ప్రచూర.పి, కాద్రి మణికాంత్, జ్యోతి రఘుశాస్త్రి, భళా స్టూడియో సహనిర్మాతలుగా



వ్యవహరిస్తున్నారు.. మార్చి 22న ఈచిత్రం తెలుగు, కన్నడ భాషల్లో విడుదల కానుంది. ఈసందర్భంగా హీరోన త్రిగుణ్ మీడియాతో మాట్లాడారు.. లైన్ మ్యాన్ సినిమా కథతో పాటు మరో రెండు కథలను కూడ నిర్మాతలు నాకు పంపారని, అయితే ఈమూడింటిలో నాకు లైన్ మ్యాన్ కథ బాగా నచ్చిందన్నారు.ఫన్ ఎంటర్‌టైన్‌మెంట్ గా సినిమా ఉంటూనే మంచి మెసేజ్‌ను ఇస్తుందన్నారు.. అది కూడా మన ప్రకృతికి సంబంధించిన విషయం కావటంతో నాకు కనెక్ట్ అయ్యిందన్నారు. నటుడిగా 23 సినిమాలుచేశానని, లైన్‌మ్యాన్ సినిమా ప్రత్యేకమైన చిత్రంగా

# 'శశివదనే' పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నా: రక్షిత్ అట్లూరి

పలాస 1978 ఫేం రక్షిత్ అట్లూరి, కోమలీ ప్రసాద్ హీరో.హీరోయిన్లుగా నటించిన చిత్రం శశివధనే.. గౌరీనాయుడు సమర్పణలో ఏజీ ఫిల్మ్ కంపెనీ, ఎస్‌విఎస్ స్టూడియోస్ బ్యానర్లపై అహితేజ బెల్లంకొండ, అభిలాష్ రెడ్డి గోడల నిర్మించారు. గోదావరి నేపథ్యంలో లవ్ అండ్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమాకు సాయి మోహన్ ఉబ్బర దర్శకత్వం వహించారు. ఏప్రిల్ 19 ఈచిత్రం రిలీజ్‌కానుంది.. ఈసందర్భంగా యూనిట్‌మీడియాతో మాట్లాడింది.. నిర్మాత మాట్లాడుతూ, అందరూ ఇచ్చిన సపోర్ట్‌తో మార్కెట్‌లో మా సినిమాకు ఓ మార్క్ వచ్చిందన్నారు. ఏప్రిల్ 5న విడుదల చేద్దామని అనుకున్నామని కానీ ఫస్ట్‌కాపీ చూసిన తర్వాత మా డిస్ట్రిబ్యూటర్స్



అందరూ సినిమాను ఏప్రిల్ 19న రిలీజ్ చేస్తే బాగుంటుందని అన్నారని తెలిపారు. వారి కోరిక మేరకు ఏప్రిల్ 19న ఈచిత్రాన్ని రిలీజ్ చేస్తున్నామని తెలిపారు.. సినిమాపై చాలా నమ్మకంతో ఉన్నామని అన్నారు. కార్యక్రమంలో కొరియోగ్రాఫర్ జెడి మాస్టర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ శ్రీపాల్, సినిమాటోగ్రాఫర్ శ్రీసాయికుమార్ దారా, చిత్ర సమర్పకురాలు గౌరీనాయుడు, చిత్ర దర్శకుడు సాయి మోహన్ ఉబ్బర, నిర్మాత అహితేజ్ బెల్లంకొండ, హీరోయిన్ కోమలీ ప్రసాద్, హీరో రక్షిత్ అట్లూరి తదితరులు మాట్లాడారు.

# 'పారిజాత పర్వం' టీజర్ రిలీజ్


చైతన్యరావు, సునీల్ , శ్రద్ధాదాస్, మాళవిక సతీశన్ ప్రధాన పాత్రల్లో వనమాలి క్రియేషన్స్ బ్యానర్‌పై సంతోష్ కంభంపాటి దర్శకత్వంలో మహీధర్‌రెడిన, దినేష్ నిర్మిస్తున్న చిత్రం పారిజాత పర్వం... ఇప్పటికే విడుదలైన ఈచిత్రం ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వస్తోంది.. తాజాగా మేకర్స్ టీజర్‌ను విడుదలచేశారు.. చైతన్యరావు, సునీల్, శ్రద్ధాదాస్ ఇలా సినిమాలోని



ప్రధాన పాత్రలనుపరిచయం చేస్తూ ప్రారంభమైన టీజర్ ఆసక్తికరంగా ఉంది.. యాక్షన్, డ్రామా ఎలిమెంట్స్‌తో టీజర్ ప్రేక్షకులను అలరించింది.. దర్శకుడు సంతోష్ కంభంపాటి హిలేరియస్ క్రైమ్‌కామెడీని ప్రేక్షకులకు అందించబోతున్నారని టీజర్ తెలియజేస్తోంది.. ఏప్రిల్ 19న ఈ చిత్రం ప్రపంచ వ్యాపనతంగా విడుదల కానుంది.

# ధనుష్ ప్రధాన పాత్రలో 'ఇళయరాజా' బయోపిక్

మ్యాస్ట్రో ఇళయరాజా అభిమానులు ఎంతో సంబరపడిపోతున్నారు.. చాలా రోజుల తర్వాత వారు ఇళయరాజా బయోపిక్ ఎపుడు స్టార్ట్ అవుతుందా? అని వెయిట్ చేశారు.. ఎట్టకేలకు మ్యాస్ట్రో బయోపిక్ ఇళయరాజా. పేరుతో తాజాగా చెన్నైలో ప్రారంభమైంది.. ఈ వేడుకకు యూనివరల్స్ హీరో కమల్‌హాసన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోస్టర్‌ను విడుదల చేశారు.. ఇళయరాజా మూర్తీభవించిన రెట్రోన లుక్‌లో ధనుష్ కన్పిస్తున్నారు. కెప్టెన్‌మిల్లర్‌సినిమా ప్రేక్షకులను మెప్పించిన దర్శకుడు అరుణ్ మాదేశ్వరన్ ఈ బయోపిక్‌కు దర్శకత్వం వహిస్తున్నారు. కనెక్ట్ మీడయా , పికె ప్రైమ్ ప్రొడక్షన్ , మెర్క్యురీ మూవీస్ బానర్లపై శ్రీరామ్ భక్తి శరణ్, సికె పద్మకుమారి, వరుణ్ మాథుర్, ఇబంపరితి గజేంద్రన్, సౌరబ్ మిశ్రా



నిర్మిస్తునానరు.. కె.నిరవ్‌షా సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలోన లెజెండ్రీ మ్యూజిక్ డైరెక్టర్ ఇళయరాజా కూడా పాల్గొన్నారు. ఇంకా డైరెక్టర్ వెట్రిమారన్ త్యాగరాజన్ కుమారరాజా, సహా పలువరు సినీ ప్రముఖులు పాల్గొన్నారు. ధనుష్ మాట్లాడుతూ, చిన్నతనం నుంచి ఇళయరాజాగారు అందించిన అద్భుతమైన మెలొడీ పాటలను విన మైమరుచిపోయేవాడిని అని అన్నారు. ఈ ప్రయాణంలో ప్రతి క్షణాన్ని ఆస్వాదించాలని కోరుకుంటున్నానని చెప్పారు. కార్యక్రమంలో యూనివరనసల్ హీరోకమల్‌హాసన్ మాట్లాడుతూ, సినిమాచరిత్రలో ఇదొక అద్భుత ఘట్టమని పేర్కొన్నారు.

# పరిమళంతో జ్ఞాపకం..



అమ్మకిస్తే జాగ్రత్తగా దాస్తుందని, పిల్లలు వస్తువులను మనకిస్తారు. తీరా తిరిగి వాళ్లడినప్పుడే చిక్కంతా. జాగ్రత్తగా దాచిపెట్టామని మాత్రమే గుర్తుంటుంది. అయితే.. ఎంతకూ జ్ఞాపకం రాదు. పని ఒత్తిడి, ఆందోళన, కుంగుబాటు వంటివి ఎదురైనప్పు జ్ఞాపకశక్తి దూరమవుతుంది. అలాగే మెనోపాజ్ సమయంలోనూ ఇది తగ్గుతుంటుంది. దీన్ని తిరిగి తీసుకురావడంలో పరిమళద్రవ్యాలు సహాయపడతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. మెదడులో మరుగున పడే జ్ఞాపకాలను తిరిగి పరిమళద్రవ్యాల వాసనలతో బయటకి తేవొచ్చని పిట్స్ బర్గ్‌స్కూల్ ఆఫ్ మెడిసిన్ పరిశోధన బృందం తాజాగా ఓ అధ్యయనంలో తేల్చింది. జ్ఞాపకం తెచ్చుకోవడం కోసం తీవ్రంగా ఆలోచించేటప్పుడు మెదడు వెంటనే స్పందించాల్సి ఉంటుంది. అయితే తీవ్ర ఒత్తిడివల్ల మెదడులోని అక్కడి భాగం నియంత్రణకు గురవుతుంది. ఈ సమస్య ఉన్న కొందరికి కాఫీ గింజలు, లవంగ మొగ్గలు, నారింజ ఎసెన్షియల్ ఆయిల్ వంటివాటితో చేసిన కొన్నిరకాల పరిమళద్రవ్యాల వాసనలను చూపించారు. దాంతో దూరమైన వారి జ్ఞాపకాలు క్రమేపీ తిరిగి రావడం మొదలయ్యాయి. అలాగే పలు రకాల సమస్యలవల్ల కుంగుబాటుకు గురయ్యేవారి. విషయంలో కూడా కౌన్సెలింగ్‌కన్నా పరిమళద్రవ్యాల ప్రభావం ఎక్కువగా ఉన్నట్లు తేల్చారు.

**.. ఎందుకంటే..** చిన్న చిన్న విషయాలను కూడా ఒత్తిడి మర్చిపోయేలా చేస్తోంది. అందుకే ఉదయం ఇంటిపని మొదలుపెట్టేటప్పుడు లేదా రాత్రి నిద్రపోయే ముందు గదిని సహజసిద్ధమైన పరిమళాలతో నింపితే చాలు. జ్ఞాపకశక్తిని కాపాడుకోవచ్చు. మరిగించిన ముప్పావుకప్పు నీటిలో నాలుగు టేబుల్‌స్పూన్ల తులసి ఆకులు వేసి రెండు నిమిషాలు మరగనిచ్చి చల్లార్చాలి. దీన్ని వడకట్టి స్ప్రే సీసాలో నింపాలి. ఇందులో ముప్పావు కప్పు డిస్టిల్డ్ వాటర్, అయిదు చుక్కల నిమ్మ ఎసెన్షియల్ ఆయిల్ వేసిబాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ఇల్లంతా స్ప్రే చేస్తే చాలు. అలాగే చిన్న గిన్నె లేదా మట్టికుండలో గుప్పెడు నారింజపండు ముక్కలు ఏడెనిమిది లవంగాలు, చిన్నచిన్నగా కట్ చేసిన అయిదారు దాల్చినచెక్క ముక్కలను వేయాలి. ఇవి మునిగేలా నీటిని పోసి బాగామరిగిస్తే చాలు. ఇల్లంతా సువాసనతో నిండుతుంది. కుండీలో విరిసిన గులాబీలు నాలుగింటిని వాజ్‌లో ఉంచి భోజనబల్ల లేదా టీపాయిపై సర్దాలి. గులాబీల పరిమళం జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తూనే ఉల్లాసంగానూ ఉంచుతుంది. ❑

# మురికివాడల పిల్లల కోసం..



**విజయవాడకు చెందిన 50 ఏళ్ల జోన్స్ మానికొండ వెనుక ఏ ఆర్థిక అడాదండా లేదు. కాని ఆమె విజయవాడలో, కృష్ణాజిల్లాలో ఇంకా రాష్ట్రవ్యాప్తంగా మురికివాడల పిల్లల కోసం 60 ట్యూషన్ కేంద్రాలను వాలంటీర్లతో నడుపుతోంది. నిరక్షరాస్యులైన తల్లిదండ్రుల వల్ల స్కూల్ పాఠాల పట్ల భయం ఏర్పడకుండా, స్కూల్ మానేయకుండ ఈ ఈవెనింగ్ ట్యూషన్స్ సాయపడుతున్నాయి.**

మొత్తం 6 వేల మంది పిల్లలు ఇప్పటికి జోన్స్ వల్ల మేలు పొందారు. మామూలు పిల్లల సాయంత్రాలు వేరు. తల్లి వారికి స్నానం చేయించి, తినడానికి ఏదైనా ఇచ్చి, కాసేపు ఆడుకోనిచ్చి, ఆ తర్వాత చదువుకు కూచోబెడుతుంది. చదివిస్తుంది. లేదంటే ట్యూషన్‌కు పంపుతుంది. మరి మురికివాడల్లోనో? ఆ పిల్లలు స్కూల్‌కు వెళ్లడమే కష్టం. ఇంటికొచ్చాక పాఠాలు చదివించాలంటే తల్లికి తీరిక ఉండదు. లేదా ఆమెకు చదువు రాదు. తండ్రికి అసలే పట్టదు. మరుసటి రోజు స్కూల్‌కు వెళితే హోమ్‌వర్క్ చేయలేదని టీచర్ తిడుతుందని భయం,దాని బదులు స్కూల్ ఎగ్గొట్టడమే నయం. ఇలా ఆ పిల్లలు డ్రాపవుట్స్‌గా మారితే? అందుకే జోన్స్ మానికొండ మురికివాడల్లో ట్యూషన్లు నడుపుతుంది. ఆదర్స్ ఎడ్యుకేషన్ సెంటర్స్ పేరుతో ఆమె నడుపుతున్న ట్యూషన్లు ఆంధ్రప్రదేశ్‌లో పిల్లల చదువుకు మేలు చేస్తున్నాయి.

**చదువే గౌరవం...**

విజయవాడలోని పుట్టి పెరిగిన జోన్స్ మానికొండ ఏడుగురు సంతానంలో రెండవది. సోషియాలజీలో పోస్ట్‌గ్రాడ్యుయేషన్ చేశాక ఎం.ఈడి, చేసి, సైకాలజీలో మరో పిజి చేసింది. మా అన్నదమ్ములు, అక్కచెల్లెళ్లు అందరం బాగా చదువుకున్నాం. చదువు మాత్రమే మనిషికి గౌరవం, ఉపాధి ఇవ్వగలదు. కాని నేటికీ చాలా పేదవాడల్లో పిల్లలకు చదువు అందడం లేదు. మురికివాడల్లోని పిల్లల కోసం ఏదైనా చేయాలని నిశ్చయించుకున్నాను. ప్రతి ఒక్కరూ చదువుకునేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం మీదనే కాదు సమాజం మీద కూడా ఉంది. అంటుందామె. సమాజసేవ కోసం అవివాహితగా ఉండాలని నిర్ణయించు కుంది జోన్స్.

**వెనుకబడ్డ సమూహాలు...**

మురికివాడల్లో ఎక్కువగా ఉంటున్నది వెనుకబడ్డ సమూహాలు అని గమనించి ఆ సమూహాల మీద దృష్టి పెట్టింది జోన్స్. యానాది, ఎరుకల, వడ్డెర, జంగం, సుగాలి, కోయ.. ఇలా 19 సమూహాలను గుర్తించి వారి నివాస ప్రాంతాల్లో ట్యూషన్ సెంటర్లను నిర్వహిస్తోంది. మొత్తం కృష్ణాజిల్లాలో 22, విజయవాడలో 13, వైజాగ్ 4, హైదరాబాద్‌లో 3 సెంటర్లు ఆమె అధ్వర్యంలో నడుస్తున్నాయి. 48 టీచర్లు, 13 మంది వాలంటీర్లు మురికివాడల్లో ట్యూషన్లు చెబుతూ పిల్లలు స్కూళ్లకెళ్లి బాగా చదువుకునేలా సహాయం చేస్తున్నారు.

**బంధుమిత్రుల సాయంతో...**

జోన్స్ నిర్వహిస్తున్న ఈవెనింగ్ ట్యూషన్లకు నెలకు దాదాపు 2 లక్షల ఖర్చు అవుతుంది. ఈ ఖర్చులో దాదాపు ఎక్కువ భాగం సౌత్ ఆఫ్రికాలోని ఒక సోదరుడు, సింగపూర్‌లో ఉన్న ఒక సోదరి ఇస్తారు. మరికొంత సాయం స్నేహితుల వల్ల దాతల వల్ల అందుతుంది. కేవలం చదువు మాత్రమే కాదు. ఈ పిల్లలకు పౌష్టికాహారం, పరిశుభ్రమైన బట్టలు కూడా కావాలి. ఆ దిశగా కూడా నా సేవ కొనసాగాలని కోరుకుంటున్నాను. పేదరికం వల్ల పిల్లల్ని పనుల్లో పెట్టే తల్లిదండ్రులను ఒప్పించి ఆ పిల్లలను బడికి పంపేలా చూడటం మాకున్న అతిపెద్ద సవాలు అంటుంది జోన్స్. ❑

# మీకూ మైగ్రెయిన్ ఉందా!



చిన్నా పెద్దా తేడా లేకుండా మనలో చాలామందిని వేధించే సమస్య మైగ్రెయిన్. అయితే దాంతోపాటు రాత్రుళ్లు చెమటలు పట్టే ఇబ్బందితోనూ బాధపడుతున్నారా? అయితే జాగ్రత్తగా ఉండాలంటున్నారు నిపుణులు.

మైగ్రెయిన్, రాత్రుళ్ల విపరీతమైన చెమటలు పట్టడం.. ఈ రెండు సమస్యలు దీర్ఘకాలంగా ఉన్న మహిళల్లో గుండె సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉందట. అంతేకాదు అమ్మాయిల్లో మైగ్రెయిన్ ఉంటే వారిలో మెనోపాజ్ లక్షణాలు త్వరగా కనిపిస్తాయని తాజా పరిశోధనల్లో తేలింది. అయితే అందరిలోనూ ఒకేలా జరగకపోయినా, మనవంతు జాగ్రత్తలు తీసుకోవాలి. కాబట్టి పోషకాహారం తీసుకుంటూ మంచి నిద్ర, వ్యాయామం ఉండేలా చూసుకోవాలి. నిరంతరం బిపి, బ్లడ్ షుగర్, అధిక బరువు, కొలెస్ట్రాల్ స్థాయులను పరీక్షించుకోవాలి. ఇలా చేయటం వల్ల వాటి బారి నుంచి తప్పించుకునే అవకాశం పరిశోధకులు చెబుతున్నారు. ❑

# వంటకు ఏ నూనె మేలు..

ఆరోగ్యంగా ఉండాలని మార్కెట్‌లోకి వచ్చిన అన్ని రకాల నూనెలను వాడేస్తుంటారు. కాని ఏది మేలు చేస్తుంది అనేది తెలియదు. మరి ఏది మంచిదో తెలుసుకుందామా..



- **వేరు శెనగ..** దీంట్లో విటమిన్ ఇ, మోనో శాచురేటెడ్, ఒమేగా 6 యాసిడ్లు ఎక్కువగా ఉంటాయి. కంటిచూపునూ రక్త సరఫరాను మెరుగుపరుస్తుంది.
- **.నువ్వుల నూనె..** ఇతర వాటితో పోలిస్తే ఇది ఆహారం సులువుగా జీర్ణం కావడానికి సాయపడుతుంది. ఇందులో ఫ్యాటీయాసిడ్లు ఎక్కువ. దీనిలోని యాటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు కీళ్ల, వంటి నొప్పులను తగ్గిస్తాయి.
- **సన్ ఫ్లవర్ నూనె ..** దీనిలో శాచురేటెడ్ ఫ్యాటీయాసిడ్లు తక్కువ. మోనోశాచ్యురేటెడ్, పాలీ అన్ శాచురేటెడ్ కొవ్వులు చాలా ఎక్కువ. కాబట్టి ఇది గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. దీంట్లో ఉండే యాసిడ్లు రక్తంలో కొవ్వు తగ్గేందుకు తోడ్పడతాయి.
- **ఆవ నూనె..** ఆరోగ్యకరమైన కొవ్వులు ఎక్కువగా ఉంటాయి. దీంట్లో ఒమేగా 3 ఫ్యాటీయాసిడ్లు ఉంటాయి. కాలేయం చుట్టూ కొవ్వు ఏర్పడకుండా చేస్తుంది. ఇది చర్మాన్ని కాంతిమంతంగా మారుస్తుంది. ❑

# జుట్టు మెరవాలంటే..



కేశాలు ఆరోగ్యంగా ఎదగాలంటే ఆహారం ద్వారా అందించే పోషకాలతో పాటు హెయిర్ మాస్క్‌ల ద్వారా కూడా బయట నుంచి పోషణ అందించాలి. ఇవి అలాంటివే..

**.. స్ట్రాబెర్రీలతో...**

**కావాల్సినవి :** స్ట్రాబెర్రీలు- (జుట్టు పొడవుని బట్టి సరిపడినన్ని) , కొబ్బరినూనె - ఒక చెంచా, తేనె-ఒక చెంచా .

**తయారీ : ...** పైన చెప్పిన పదార్థాలన్నీ ఒక బౌల్‌లో తీసుకుని బాగా మిక్స్ చేయాలి. తర్వాత జుట్టుకి అప్లై చేసి కాసేపు అరనివ్వాలి. గోరువెచ్చగా ఉన్న నీళ్లతో శుభ్రం చేసుకుంటే సరి. నిగనిగలాడే కురులే కాదు. .చక్కటి సువాసన కూడా వస్తుంది.

**పెరుగుతో...**



కావాల్సినవి : తేనె-అరకప్పు, పెరుగు-అరకప్పు, బాదం నూనె- ఒక చెంచా.

**తయారీ :** ఇవన్నీ ఒక బౌల్‌లో తీసుకుని బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకు రాసి ఇరవై నిమిషాలు ఆరనివ్వాలి. తర్వాత తక్కువ గాఢత ఉన్న షాంపూతో తలస్నానం చేయాలి.

**మందారతో...**



కప్పుకి సరిపడా మందార పూల రేకుల్ని తీసుకొని రాత్రంతా నానబెట్టాలి. ఉదయాన్నే ఆ మిశ్రమాన్ని మెత్తగా చేసి దానికి ఆలివ్‌నూనెని జత చేసి మాడుకి రాయాలి. గంట తర్వాత శుభ్రంగా నీటితో కడిగేయాలి. ఇలా చేస్తే కేశాలు మెత్తబడటమే కాక మెరుపును కూడా సంతరించుకుంటాయి. ఇవే కాకుండా ఇతరత్రా వివిధ రకాల హెయిర్‌మాస్క్‌లు ప్రయత్నించవచ్చు. అయితే మనకి ఏది నప్పుతుంది. అనేది సొంతంగా నిర్ణయించేసుకోకుండా సౌందర్య నిపుణుల సలహాలు తీసుకోవడం ఉత్తమం. ❑


# అరటిపండు ఎంత మంచిదో !



ఏడాది పొడవునా దొరికేదీ, అందరికీ అందుబాటులో ఉండేది, ఎంతగానో మేలు చేసేది ఏదంటే.. అది కచ్చితంగా అరటిపండే ఈ పండు తినడం వల్ల ఎన్నెన్ని ప్రయోనాలున్నాయో చూడండి. పొటాషియం, మెగ్నీషియం, మాంగనీస్, రిబోఫ్లేవిన్ ఫొలేట్, కాపర్, పీచు, బి 6, సి-విటమిన్లతో ఇది మంచి పోషకాహారం. తిన్న ఆహారాన్ని త్వరగా జీర్ణం చేస్తుంది రక్తపోటును అదుపులో ఉంచుతుంది. గుండె జబ్బులను రానివ్వదు. మనసుకు ఆహ్లాదం కలిగిస్తుంది. జ్ఞాపకశక్తిని పెంచుతుంది. ఇందులోని యంటీఆక్సిడెంట్స్ నొప్పి, వాపులను తగ్గించి.. మొత్తంగా శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. హార్మోన్లను క్రమబద్ధం చేస్తుంది. అరటిపండు మూత్రపిండాల్లో సమస్యలను నివారిస్తుంది. వ్యాయామం చేసిన తర్వాత ఒక అరటిపండు తినడం అలవాటు చేసుకుంటే నీరసం తగ్గి, తక్షణ శక్తి వస్తుంది. ఇంత మేలు చేసే అరటిపండు ఎంతో రుచిగా కూడా ఉంటుంది. కనుక ఇష్టంగానే తినేయొచ్చు. దీన్ని ఓట్‌మీల్, మిల్క్‌షేక్, స్మూథీ, సలాడ్స్‌లోనూ వేసుకోవచ్చు. స్వీట్లు చేయొచ్చు. ఇన్ని లాభ్యాలున్నప్పటికెఈ అలర్జీలు, ఉబ్బసం, సైనస్ లాంటి ఇబ్బందులేమైనా ఉండి బాధపడుతుంటే మాత్రం అరటిపండుకు దూరంగానే ఉండాలి. ❑

# ఎండలో మొక్కలు జాగ్రత్త..

**ఎండలు మొదల య్యాయి అలా కాసేపు బయటికి వెళ్లొస్తే శరీరం తట్టుకోలేక పోతోంది కదూ. మనకే ఇలా ఉంటే పాపం.. రోజంతా ఎండలో ఉండే పెరటి మొక్కల పరిస్థితేంటి? వాటినీ జాగ్రత్తగా కాపాడుకోవాలి మరి!**



- మొక్కలకు ఈ కాలంలో సహజంగానే ఎక్కువ నీరు అవసరమవుతుంది. అలాగని పని అయిపోతుంది కదా అని ఒక్కసారే ఎక్కువ నీటిని పోసేయొద్దు. మొక్కలు చనిపోతాయి. మొక్కలు తీరును బట్టి నీటిని అందిస్తుండాలి. అలానే కుండీలు మార్చడం, మట్టిని వదులు చేయడం వంటివన్నీ ఇప్పుడు చేయకపోతేనే మేలు. అయితే ప్రూనింగ్ మాత్రం చేయొచ్చు. అంటే బాగా పెరిగిన, ఎండిన కొమ్మలను కత్తిరించడం అన్నమాట. ఇది మొక్క పెరుగుదలను ప్రోత్సహించడమే కాదు. ఎండ వేడిని తట్టుకునే శక్తినీ ఇస్తుంది.
- ఈ కాలంలో మొక్కలకు నీళ్లెన్ని పోసినా త్వరగా ఆవిరైపోతాయి. లేదా తొట్టెకు ఉండే రంధ్రాలు ద్వారా బయటకు వచ్చేస్తాయి. అందుకే ఉదయాన్నే, సూర్యుడి ప్రభావం తగ్గాక రెండు సార్లు నీటిని అందిస్తే మేలు. కుదరదు అనిపిస్తే.. కావాల్సినప్పుడల్లా నీటిని తీసుకునేలా మొక్కల కోసం కొన్ని పరికరాలు వస్తున్నాయి. వాటిని తెచ్చిపెట్టుకున్నా మంచిదే. లేదా చెక్క పొట్టును మొక్క మొదళ్లలో చల్లండి . అధిక వేడిమిని తట్టుకునేలా చేయడంలో ఇది చాలా బాగా సాయపడుతుంది.
- మొక్కలు ఆరోగ్యంగా ఎదగాలంటే తగిన పోషణ తప్పనిసరి. వీలున్నంత వరకూ ఇంటి వృథాని కంపోస్ట్‌గా మార్చి అందిస్తే మంచిది. ఏవైనా సమస్యలు ఎదురైనా ఈ కాలం రసాయన ఎరువుల జోలికి పోకపోవడమే మేలు. బదులుగా సహజ ఎరువులను

# జాజికాయ



జాజికాయ ఎక్కువ మోతాదులో తీసుకుంటే మత్తుమందులా హాని చేస్తుంది. చెవి, ముక్కు నాలుకల ఘ్రాణ శక్తి తగ్గుతుంది. ఉద్వేగాలు పెరుగుతాయి. మానసిక అనారోగ్యం కలుగుతుంది. దానికి బానిసలవుతారు. ఇన్ని ఇబ్బందులున్నాయని తెలిశాక. జాజికాయ వీలైనంత తగ్గించడమో, అసలే మానేయడమో చేస్తే మేలు కదా! ❑

# కరుణించే దైవం వరుణుడు

ఆధ్యాత్మికం



**సకల జీవరాశికీ మేలు చేసేది భగవంతుడు ఒక్కడే. కరువు కాటకాలు సంభవిస్తే దేవుడికే మొర పెట్టుకుంటారు.** చెట్టుకో, పుట్టకో, రాయికో మొక్కుకుంటారు. పూజలు చేస్తారు. విరాటపర్వం చదువుతారు. కష్టాల నుంచి విముక్తి ప్రసాదించమని భక్తిశ్రద్ధలతో ప్రార్థిస్తారు. మన మొర ఆలకించేది, కరువు లేకుండా కరుణించేది వరుణుడే. ఈ లోకాన్ని సదా సంరక్షించే వరుణదేవుడి కరుణ అందరూ పొందాలి. పడమటి దిక్కుకు పాలిస్తూ తెల్లని, చల్లనివాడైన వరుణుడి ప్రస్తావన భారత, విష్ణు ధర్మోత్తర పురాణాలోన కనిపిస్తుంది. ఈ జలాధిదేవత మనల్ని కరుణించాలంటే.. నీళ్లను జాగ్రత్తగా వినియోగిస్తూ జలసంపదను వృద్ధిచేయాలి. జలాన్ని పూజించాలి. మేఘాలు వరుణుడి అధీనంట ఉంటాయి. వరుణుడు వర్షాలు కురిపించంలో సిద్ధహస్తుడే కానీ, నీళ్లను నిర్లక్ష్యంచేస్తే ఆగ్రహిస్తాడని గ్రహించాలి. వరుణుడు శాంతస్వభావం గల దైవం. ఈ స్వామికి నక్షత్రాలు నేత్రాలని, వాటితో విశ్వాన్ని గమనిస్తూ.. ఎక్కడ కరువు సంభవించినా తక్షణం కరుణ చూపిస్తాడని పురాణ కథలు చెబుతున్నాయి. వరుణదేవుడు సముద్రగర్భంలో విశ్వకర్మ నిర్మించిన మణిమయ మందిరంలో కొలువుదీరి ఉంటాడు. ఓం జలబింబాయ విద్మ హే నీల పురుషాయ ధీమహి తన్నో వరుణః ప్రచోదయాత్ అనే మంత్రంతో ఈ జలాధిదేవతను స్మరించాలి. పుష్కరుడు, మనువు.. వరుణుడి సంతానం వరుణ దేవుడు చతుర్భుజాలతో దర్శనమిస్తాడు. భక్తితో ప్రార్థిస్తే ఇట్టే కరిగిపోయే దయామూర్తి. ఆ స్వామి కరుణిస్తే అకాల వర్షాలు రావు. అతివృష్టీ, అనావృష్టీ ఉండవు. సకల సౌభాగ్యాలూ చేకూరతాయి.

-ఎల్ ప్రఫుల్ల చంద్ర

# యుక్త వయసు నుంచీ..



**కొంత మంది పిల్లలు కాలేజీ నుంచి వచ్చిన వేంటనేకనీసం ముఖం కడగరు. ఈ అలవాటు మానుకోమని చెప్పినా వినరు. కానీ యుక్త వయసులో చర్మసంరక్షణపై శ్రద్ధ వహిస్తేనే.. భవిష్యత్తులో అందంగా, ఆరోగ్యంగా ఉండొచ్చు. ఇందుకోసం వారికెలా అవగాహన కల్పించాలంటే..**

◆. ఎదుగుతోన్న పిల్లల్లో హార్మోన్ల హెచ్చు తగ్గులు సహజం. ఈ మార్పునకు చదువుల ఒత్తిడి తోడైతే చర్మం ప్రభావితమవుతుంది. దీంతో మొటిమలు, బ్లాక్, వైట్ హెడ్స్ వంటివి మొదలవుతాయి. ప్రాథమిక దశలోనే వీటిని నిరోధించకపోతే అది శాశ్వత సమస్యగా మారొచ్చు. ఈ ఇబ్బందిని దాటేయాలంటే.. ఒత్తిడి తగ్గించుకోవడం, పరిశుభ్రత పాటించడం, ఆరోగ్యకరమైన ఆహారపుటవాట్లు చేసుకోవడం తప్పనిసరని వారికి వివరించండి. క్రమంగా దాన్ని పాటిస్తారు.

◆స్కూల్, కాలేజీ నుంచి వచ్చిన వెంటనే స్నానం చేయమనాలి. లేదంటే ఉదయం నుంచీ ముఖంపై పేరుకున్న మురికీ, చెమట వల్ల చర్మం ఎలా ప్రభావితమవుతుందో చెప్పాలి. యుక్తవయసుకొచ్చేసరికి వారిది ఎలాంటి చర్మతత్త్వమో అర్థమవుతుంది. దానికి అనుగుణంగా సబ్బు లేదా ఫేస్‌వాష్‌ను ఎంపిక చేసిస్తే సరి. చర్మం ఆరోగ్యకరంగా ఉంటుంది.

◆. ఈ రోజుల్లో రసాయనాల్లేని, గాఢత తక్కువ క్లెన్సర్స్ లభ్యమవుతున్నాయినప్పుడు. ఉదయాన్నే ముఖం మైల్డ్ క్లెన్సర్‌తో శుభ్రపరుచుకోమనండి. ఇవి చర్మరంధ్రాల్లో మురికిని దూరం చేస్తుంది. ముఖం కడిగాక తడిగా ఉన్నప్పుడే మాయిశ్చరైజర్, ఆరాక సన్‌స్క్రీన్ రాయించాలి. ఎండ, దుమ్ము ప్రభావం పడకుండా ఇవి చర్మాన్ని సంరక్షిస్తాయి. రాత్రి నిద్రకు ముందు ముఖం కడిగి మాయిశ్చరైజర్ రాసే అలవాటు చేయాలి.

◆ టీనేజీ వయసులో అమ్మాయిలకు మేకప్‌పై మోజు ఉంటుంది. మితిమీరి ప్రయత్నిస్తే వాటిల్లో రసాయనాలు.. చర్మానికి హాని కలిగిస్తాయన్న విషయం వివరించండి. సేంద్రియ ఉత్పత్తులు ఎంపిక, సహజ పదార్థాల వినియోగం.. తెలిసేలా చేయండి. వారు దాన్ని కొనసాగిస్తారు.

◆ వారానికి రెండు లేదా మూడుసార్లు తలస్నానం చేస్తే చుండ్రు రాదని చెప్పాలి. రోజులో కనీసం రెండు లీటర్ల నీటిని తాగడం, పోషక విలువలున్న ఆహారాన్ని తీసుకోవడం అలవాటు చేస్తే చాలు. వారి ఆరోగ్యంతోపాటు యుక్తవయసులో ఎదురయ్యే చర్మ సమస్యలకూ.. చెక్ పెట్టొచ్చు. ❑



# నేడే హైటెన్షన్ మ్యాచ్

## ఆర్సీబి-సిఎస్‌కె మధ్య తొలి ఉత్కంఠ పోరు

## ఐపిఎల్-2024కు ఏర్పాట్లు పూర్తి


**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** విశ్వవ్యాప్తంగా ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024 సీజను 17 మ్యాచ్‌లో నేడు ప్రారంభం కానున్నాయి. దీనికి సంబంధించి ఇండియన్ ప్రీమియర్ లీగ్ బోర్డు, భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాయి. ప్రపంచంలోనే అతి పెద్ద క్రికెట్ లీగ్ పోటీలుగా గుర్తింపు పొందిన ఐపీఎల్‌కు సంబంధించి ఈ నెల 22వ తేదీ నుండి ఏప్రిల్ 7వ తేదీ వరకూ జరుగుతున్నాయి. తొలి నాలుగు రోజుల్లోనే 10 జట్లు ఒక్కో మ్యాచ్ ఆడనున్నాయి. మొత్తంగా తొలి విడతకు సంబంధించి ఈ 15 రోజుల్లో 21 మ్యాచ్‌లు జరగనున్నాయి. నాలుగు రోజులు మాత్రం డబుల్ హెడర్స్ అంటే ఒక రోజే రెండు మ్యాచ్‌లు ఉండనున్నాయి. డబుల్ హెడర్ ఉన్న రోజుల్లో మధ్యాహ్నం 3.30 గంటలకు మ్యాచ్ ప్రారంభం అవుతుంది. మిగిలిన రోజుల్లో జరిగే మ్యాచ్‌లు రాత్రి 7.30 గంటలకు మొదలవుతాయి. ఈ లీగ్‌లో 10 జట్లు ఒకదానితో ఒకటి రెండు సార్లు తలపడతాయి. ఇందులో మొదటి 4 జట్లు ప్లేఆఫ్‌కు అర్హత సాధిస్తాయి. సీజన్ ప్రారంభం రోజు ఈ నెల 22వ తేదీన చెన్నై చిదంబరం స్టేడియంలో గ్రాండ్ ఓపెనింగ్ సిర్మనీ నిర్వహిస్తోంది. మ్యాచ్ ప్రారంభానికి ముందు అంటే మార్చి 22వ తేదీ సాయంత్రం 6.30 గంటలకు ఈవెంట్ ప్రారంభం కానుంది. ఈ ఈవెంట్‌లో భారీ లైటింగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. అలాగే ఈ ఐపీఎల్ ప్రారంభ కార్యక్రమంలో ప్రముఖ సింగర్, ఆస్కార్ అవార్డు విజేత ఏఆర్ రెహమాన్, సింగర్ సోనూ నిగమ్ పాల్గొననున్నారు. వీరితో పాటు, బాలీవుడ్ స్టార్స్ అక్షయ్ కుమార్, టైగర్ జాకీ ష్రాఫ్ కూడా ఓపెనింగ్ ఈవెంట్‌లో పాల్గొని సందడి చేయనున్నారు. ఈవెంట్ అనంతరం సిఎస్‌కెకు, ఆర్సీబీకి మధ్య మ్యాచ్‌తో ఐపీఎల్ 17వ సీజన్ ప్రారంభం కానుంది. అసలే హై వోల్టేజ్‌గా భావిస్తున్న చెన్నై సూపర్ కింగ్స్ (సిఎస్‌కె)కు రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు (ఆర్సీబీ) మధ్య మ్యాచ్, మామూలుగానే చెన్నై సూపర్ కింగ్స్‌కు రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు (ఆర్సీబీ) మ్యాచ్‌కు ఫ్యాన్స్ ఫీవర్ ఎక్కువ. ఈ నేపథ్యంలో ఇప్పుడు అందరి దృష్టి తొలి మ్యాచ్‌పై పడింది.

# ఐపిఎల్‌లో ఛీర్ లీడర్సే స్పెషల్ అట్రాక్షన్

## వీరి సెలక్షన్ అంత ఈజీ కాదు



**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** ప్రపంచ మంతా ఎప్పుడా ఎప్పుడా అని ఆసక్తికరంగా ఎదురు చూస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ 17వ సీజన్ మ్యాచ్‌లు నేడు ప్రారంభం కాబోతున్నాయి. ఈ నెల 22 నుండి మొదలయ్యే ఈ మ్యాచ్‌ల్లో ఆడే జట్లు తరపున ఛీర్ లీడర్స్ కూడా అందమైన విన్యాసాలతే అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ఇక ప్రపంచంలోనే రిచెస్ట్ స్పోర్ట్స్ లీగ్‌లో (ఐపీఎల్) ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఒకటి. ఐపీఎల్ అనగానే స్టేడియం దాటే సిక్సులు, గాల్లో ఎగిరే వికెట్లు, కళ్లు చెదిరే క్యాచ్‌లే కాకుండా బౌండరీ లైన్ వద్ద అందంగా డ్యాన్స్ చేసి ప్రేక్షకులను ఉత్సాహపరిచే చీర్ లీడర్స్ కూడా ఒక భాగమే. ప్రతీ ఐపీఎల్ సీజనులో ఛీర్ లీడర్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంటారు. తమ జట్టు సాధించిన ప్రతీ బౌండరీ, వికెట్‌ను అదిరిపోయే స్టెప్పులతో సెలబ్రేట్ చేస్తారు. అంతేకాకుండా ఈ అందమైన భామల ఎంపిక, వారికి ఇచ్చే రెమ్యూనరేషన్, ఇతర సౌకర్యాలను గుర్చి తెలుసుకుంటే ఆసక్తికరంగా ఉంటాయి. సాధారణంగా ప్రతీ మ్యాచ్‌లోనూ ప్రేక్షకులను ఉత్సాహపరిచే ఛీర్ లీడర్స్‌గా మారడం అంత సులభం కాదు. వీరి ఎంపిక కూడా మామూలుగా ఉండదు. డ్యాన్సు, మోడలింగ్, ప్రేక్షకుల ముందు పర్ఫార్మ్ చేయడంలో అనుభం ఆధారంగా వీరిని ఎంపిక చేస్తారు. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో పాల్గొనే ఛీర్ లీడర్ రోల్‌కి ఆడిషన్ చేస్తున్నప్పుడు అభ్యర్థులు ప్రిపేర్డ్ పర్ఫార్మెన్స్‌తో సిద్ధంగా ఉండాలి. ఆడిషన్‌లో సెలక్ట్ అయిన తర్వాతనే ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ప్రేక్షకులను అలరించే రోల్ లభిస్తుంది. సాధారణంగా ప్రతీ మ్యాచ్‌లో ఛీర్ లీడర్స్‌కు మంచి రెమ్యూనరేషన్ లభిస్తుంది. ఛీర్ లీడర్‌లు ఒక్కో మ్యాచ్‌కి దాదాపు 14 వేల రూపాయల నుండి 25 వేల రూపాయల వరకూ అందుకుంటారు. అయితే ఈ మొత్తం ఆయా ఫ్రాంచైజీలను బట్టి మారుతూ ఉంటుందని తెలుస్తోంది. అందరూ ఒకే మొత్తాన్ని ఆఫర్ చేయకపోవచ్చని కూడా చెబుతున్నారు. ఇక చెన్నై సూపర్ కింగ్స్, పంజాబ్ కింగ్స్,
సన్‌రైజర్స్ హైదరాబాద్, ఢిల్లీ క్యాపిటల్స్ వంటి జట్లు తమ ఛీర్ లీడర్‌లకు ఒక్కో మ్యాచ్‌కు 12 వేల రూపాయలకు పైగా చెల్లిస్తాయి. ముంబాయి ఇండియన్స్, రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు జట్టు దాదాపు 20 వేల రూపాయలు చొప్పున ఇస్తాయని సమాచారం. అత్యధికంగా కోల్‌కతా నైట్ రైడర్స్ ఫ్రాంచైజీ తమ ఛీర్ లీడర్‌లకు ఒక్కో మ్యాచ్‌కు 24 వేల రూపాయల నుండి 25 వేల రూపాయల మధ్య చెల్లిస్తుంది. చాలా మంది ఛీర్ లీడర్‌లు విదేశాల నుంచే వస్తుంటారు. దీంతో వీరికి రెమ్యూనరేషన్‌తో పాటు, భారత్‌లో ఉన్న సమయంలో విలాసవంతమైన వసతి, రోజువారీ ఆహారం, ఇతర సౌకర్యాలు వంటి ప్రయోజనాలు లభిస్తాయి. ఈ ఖర్చులను ఆయా ఫ్రాంచైజీలే భరిస్తాయి. తమ క్రికెట్ జట్టు బాగా రాణిస్తే ఈ ఆదాయంతో పాటు, ఛీర్ లీడర్‌లకు ప్రత్యేకంగా కొంత బోనస్ అమౌంట్ అందచేస్తారని తెలుస్తోంది. అంతే కాకుండా టోర్నీ గెలిచిన తర్వాత కూడా కొంత డబ్బు ఇచ్చే అవకాశాలు ఉన్నాయని ఫ్రాంచైజీలు చెబుతున్నాయి.




# ఐపిఎల్‌లో కొత్త రూల్స్

## జట్ల మధ్య పోరు రసవత్తరంగా మార్చే యత్నం

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** యావత్ క్రికెట్ ప్రేమికులు ఎప్పుడెప్పుడా అని కళ్లు కాయలు కాచేలా ఎదురు చూస్తున్న ఇండియన్ ప్రీమియరల్ లీగ్ (ఐపీఎల్) సీజను 17 నేటి నుండి ప్రారంభం కానున్నాయి. అయితే ఈ మ్యాచ్‌లను రసవత్తరంగా మార్చేందుకు భారత్ క్రికెట్ కంట్రోల్ ఇండియా (బీసీసీఐ) ప్రయత్నం చేస్తోంది. తొలి మ్యాచ్‌లోనే రెండు జట్ల మధ్య జరిగే భీకర పోరుతో హైటెన్షన్ నెలకొననుంది. ఈ నెల 22న తొలి మ్యాచ్ చెన్నై సూపర్ కింగ్స్ (సిఎస్‌కె), రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు (ఆర్సీబీ) జట్లు తలపడడంతో ఈ మ్యాచ్‌పై భారీ హైప్ నెలకొంది. ఇప్పటికే ఈ మ్యాచ్ కోసం బెంగుళూరు జట్టు చెన్నై చేరుకుంది. మరోవైపు సొంతగడ్డపై చెన్నై చెలరేగడానికి సిద్ధంగా ఉంది. ఈ విధంగా ఐపీఎల్ సీజన్ మొత్తం వివిధ జట్ల మధ్య హాట్ హాట్‌గా పోటీ నెలకొంది. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ఈ సారి ఐపీఎల్ మ్యాచ్‌ల్లో కొత్త నిబంధనలు తెరముందుకు తెచ్చింది. ఈ ఐపీఎల్‌లో బ్యాట్, బాల్ మధ్య పోరు రసవత్తరంగా మార్చే ప్రయత్నం చేసేందుకు ఈ కొత్త రూల్స్‌ను ప్రవేశపెట్టింది. ఒక ఓవర్లో ఫాస్ట్ బౌలర్లకు రెండు బౌన్సర్లు సంధించేందుకు అనుమతించింది. ఇప్పటి వరకూ ఫాస్ట్ బౌలర్లు క్రికెట్‌లో ఒక ఓవర్లో ఒక్క బౌన్సర్ మాత్రమే వేసే రూల్ ఉంది. ఈ ఏడాది జరిగిన సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ప్రయోగాత్మకంగా ప్రతీ ఓవర్‌లో రెండు బౌన్సర్లకు ఛాన్స్ వర్తింప చేసే అవకాశాన్ని ఇచ్చారు. ఈ రూల్ విజయవంతం కావడంతో ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024, సీజన్ 17 నుండి కొనసాగనుందని భారత్ క్రికెట్ కంట్రోల్ ఆఫ్ ఇండియా స్పష్టం చేసింది. అలాగే ఐపీఎల్ 2024 మ్యాచ్‌ల సమయంలో స్టంపింగ్ కోసం రిఫరల్ అభ్యర్థించబడినప్పుడు క్యాచ్‌ను చెక్ చేసే నియమాన్ని కొనసాగించాలని భారత్ క్రికెట్ కంట్రోల్ ఆఫ్ ఇండియా ఎంచుకుంది. ఈ నిర్ణయం అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) నిబంధనలకు లోబడి లేదు. స్టంపింగ్ నిర్ణయాలను ఖరారు చేసే ముందు క్యాచ్‌ల కోసం చెక్‌లను చేర్చడం ద్వారా బిసిసిఐ ఫీల్డింగ్ వైపు నిష్పక్షపాతంగా ఉండేలా చూస్తుంది. ఇక జూన్ నెలలో జరగబోయే టీ20 వరల్డ్ కప్‌కు ఐసిసి మరోసారి స్టాప్ క్లాక్ రూల్‌ను తీసువచ్చింది. అయితే ఈ రూల్ ఇండియన్ ప్రీమియర్ లీగ్‌కు వర్తించదు. ఓవర్‌కు ఓవర్‌కు మధ్య 60 సెకండ్ల కంటే ఎక్కువ గ్యాప్ ఉండకూడదన్న రూల్ తెచ్చింది. బౌలింగ్ టీమ్ ఒక ఓవర్ వేసిన తర్వాత నిముషం లోపు తర్వాతి ఓవర్ స్టార్ట్ చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం స్టాప్ క్లాక్‌ను ఉపయోగిస్తారు. ఒక వేళ ఇన్నింగ్స్‌లో మూడు సార్లు 60 సెకండ్ల రూల్‌ను బ్రేక్ చేస్తే బౌలింగ్ టీమ్‌కు ఐదు రన్స్ పెనాల్టీ విధించి వాటిని బ్యాటింగ్ టీమ్ స్కోరులో జత చేరుస్తారు. వీటితో పాటు, ఇండియన్ ప్రీమియర్ లీగ్ 17వ సీజన్‌లో మరో కొత్త టెక్నాలజీని అమలు చేయనున్నారు. ఎంపైర్లు తీసుకునే నిర్ణయాల్లో మరింత కచ్చితత్వాన్ని, వేగాన్ని పెంచడానికి స్మార్ట్ రీప్లే సిస్టమ్‌ను అమలు చేయనున్నారు.

# వరల్డ్ హాకీ ఫెడరేషన్ ర్యాంకింగ్స్‌లో భారత్‌కు రెండో స్థానం

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** ప్రపంచ హాకీ సమాఖ్య విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో భారత పురుషుల, మహిళల జట్లు రెండో స్థానంలో నిలిచాయి. భారత్ పురుషుల జట్టు ఒమన్, మలేషియాతో పాటు, రెండో స్థానంలో నిలిచింది. మూడు జట్లు 1400 పాయింట్లతో సంయుక్తంగా రెండో స్థానంలో నిలిచాయి. ఇటీవలే ఆసియా చాంపియన్ షిప్‌ని గెలుచుకున్న భారత్ మస్కట్‌లో జరిగిన ప్రపంచ కప్‌లో ఐదో స్థానానికే పరిమతమైంది. మరోవైపు ఒమన్ తొలి ప్రపంచకప్‌లోనే కాంస్య పతాన్ని గెలుచుకుంది. వరల్డ్ కప్‌లో రన్నరప్‌గా నిలిచిన మలేషియా ఆసియా చాంపియన్ షిప్‌లో నాలుగో స్థానానికి పరిమితమైంది. ఇక వరల్డ్ కప్ చాంపియన్ షిప్‌లో విజయం సాధించడమే కాకుండా, యూరోపియన్ చాంపియన్ షిప్ గెలుచుకున్న నెదర్లాండ్స్ తొలి స్థానంలో నిలిచింది. 1750 పాయింట్లతో ర్యాంగింగ్స్‌లో తొలిస్థానానికి ఎగబాకింది. మరోవైపు తలో 1350 పాయింట్లతో పోలాండ్, ఈజిప్ట్ ఐదో స్థానంలో నిలిచాయి. వరల్డ్ చాంపియన్ షిప్‌లో పోలాండ్ కాంస్య పతకాన్ని కోల్పోగా, ఈజిప్ట్ ఆరో స్థానంతో సరిపెట్టుకుంది. 1200 పాయింట్లతో ట్రినిడాడ్, కెన్యా ఏడో స్థానంలో ఉన్నాయి. ప్రపంచ కప్ ఛాలెంజర్ ట్రోఫీని గెలుచుకున్న పాక్ 1150 పాయింట్లతో తొమ్మిదో స్థానంలో, 1100 పాయింట్లతో ఆస్ట్రేలియా టాప్ 10లో చోటు దక్కించుకుంది. మరోవైపు వరల్డ్ కప్, యూరోపియన్ చాంపియన్ షిప్ టైటిల్స్ గెలుచుకున్న నెదర్లాండ్స్ మహిళల జట్టు ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో నిలిచింది. 1750 పాయింట్లతో ఉరుగ్వే, సౌతాఫ్రికా నాలుగో స్థానంలో నిలిచాయి. 1250 పాయింట్లతో మలేషియా ఆరో స్థానంలో ఉంది. చెరో 1200 పాయింట్లతో ఉక్రెయిన్, న్యూజిలాండ్, యూఎస్ ఏడో స్థానంలో ఉన్నాయి. 1150 పాయింట్లతో నమీబియా పదో స్థానానికి పరిమితమైంది.



# 'ఫెడ్' జోష్..సూచీల ర్యాలీ

# వాణిజ్యం

## దమానీ కంపెనీల్లో బుల్లిష్ రేటింగ్

**ముంబై, మార్చి 21:** రాధాకిషన్ దమానీ దేశంలో అవెన్యూ సూపర్ మార్ట్స్ కింద డీమార్ట్ పేరుతో రిటైల్ స్టోర్లను దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. గురువారం మార్కెట్లో పెట్టుబడి దారుల ఫోకస్ ఈ కంపెనీ షేర్లపై ఉంది. ప్రారంభ ట్రేడింగ్‌లో కంపెనీషేర్లు 3శాతం పడిపోయి రూ.4,175.05 వద్ద ట్రేడవుతున్నాయి. రానున్న రోజుల్లో ఈ స్టాక్ మరింత పెరగవచ్చని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. బ్రోకరేజ్ సంస్థ సిఎల్ఎస్ఇ అవెన్యూ సూపర్ మార్ట్స్ లిమిటెడ్ షేర్లపై 'బై' ఇచ్చింది. ఈ క్రమంలో షేర్ టార్గెట్ ధరను రూ.5,107గా నిర్ణయించింది. ఇది ప్రస్తుత మార్కెట్ ధర కంటే దాదాపు 22 శాతం అధికం. రానున్న కాలంలో దేశంలో డీమార్ట్ స్టోర్ల సంఖ్య ప్రస్తుతం ఉన్న 341 నుంచి మూడు రెట్లు పెరుగుతాయని సిఎల్ఎస్ఎ అంచనా వేసింది. కంపెనీ చైన్‌లు కొత్త రాష్ట్రాలతో పాటు ఇప్పటికే ఉన్న రాష్ట్రాల్లోనూ తమ ఉనికిని విస్తరిస్తున్నాయి. అవెన్యూ సూపర్‌మార్ట్స్ స్టాక్‌లో తదుపరి దశ వృద్ధిని ప్రైవేట్ లేబుల్‌లు ముందుకు తీసుకువెళతాయని కూడా సిఎల్ఎస్ఇ ఆశిస్తోంది. స్టాక్‌ను ట్రాక్ చేస్తున్న 26 మంది నిపుణుల్లో, 11 మంది స్టాక్‌పై 'బై' రేటింగ్ అందించారు. ఆరుగురు హోల్డ్ రేటింగ్ ఇవ్వగా మిగిలిన 9మంది షేర్లను విక్రయించాలని సూచిస్తున్నారు. గడచిన యేడాది కాలంలో డీమార్ట్ స్టాక్ దాదాపు 22శాతం ర్యాలీని నమోదు చేసింది. కంపెనీ వ్యాపారం విషయానికి వస్తే, రాధాకిషన్ దమానీ, అతని కుటుం బం మద్దతుతో నడుస్తున్న డీమార్ట్ రిటైల్ స్టోర్స్ ప్రాథమిక గృహ, పర్సనల్ కేర్ ఉత్పత్తులను రిటైల్ చేస్తోంది. కంపెనీ తన స్టోర్లను దేశవ్యాప్తం గా మహారాష్ట్ర, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఎన్‌సిఆర్, తమిళనాడు, పంజాబ్, రాజస్థాన్‌లలో కలిగి ఉంది.




**ముంబై, మార్చి 21:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం భారీ లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో సూచీలు రాణించాయి. కీలక వడ్డీరేట్లను స్థిరంగా కొనసాగిస్తూనే, ఈ యేడాది మూడుసార్లు వడ్డీ రేట్ల తగ్గింపు ఉంటుందని ఫెడ్ చీఫ్ సంకేతాలు ఇవ్వడం సెంటిమెంట్‌ను బలపరించింది. ఉదయం సెన్సెక్స్ 72,507.36 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమై చివరికి లాభాల్లో ముగిసింది. ఇంట్రాడేలో 72,416.03-72,882.46 పాయింట్ల వద్ద చలించిన సూచి చివరికి సెన్సెక్స్ 539.50 పాయింట్లు పెరిగి 72,641.19 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 175.70 పాయింట్లు పెరిగి 22,014.80 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.15గా ఉంది.



భారతీ ఎయిర్‌టెల్, మారుతి సుజుకీ, ఐసిఐసిఐ బ్యాంకు, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు మినహా అన్ని షేర్లూ పుంజుకున్నాయి. ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా మోటార్స్ వంటి షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 85.73 డాలర్ల ఎగువన ట్రేడవుతుండగా, బంగారం గరిష్టస్థాయికి చేరింది. అమెరికా కేంద్ర బ్యాంకు తన ప్రామాణిక వడ్డీరేట్లలో ఎలాంటి మార్పు చేయలేదు. 23యేళ్ల గరిష్టస్థాయి అయిన 5.25-5.50శాతంగానే కొనసాగించింది. అయితే ప్రతికూల పరిస్థితులేవీ లేకపోతే జూన్ నుంచి వడ్డీరేట్లలో కోత ఉంటుందని ఫెడ్ చీఫ్ సంకేతం ఇచ్చారు. దీంతో ఈ యేడాది మూడుసార్లు వడ్డీరేట్లలో కోత ఉండొచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## దేశంలో ఇళ్ల డిమాండ్ పెంచుతున్న ఎన్నికలు : అనరాక్



**న్యూఢిల్లీ, మార్చి 21:** 2024 లోక్‌సభ ఎన్నికలు దేశంలో ఇళ్ల డిమాండ్‌ను పెంచుతాయని ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ సంస్థ అనరాక్ నివేదిక తెలిపింది. ప్రస్తుతం ఉన్నటువంటి సంస్కరణలు కూడా తర్వాత కొనసాగే అవకాశం ఉండడం, ప్రపంచ వ్యాప్తంగా అనేక సంస్థలు ఇండియా ఆర్థిక వ్యవస్థ బలంగా ఉంటుందని, జిడిపి వృద్ధి సానుకూలంగా ఉంటుందని పేర్కొనడంతో దేశంలో ఇళ్ల విక్రయాలు పుంజుకుంటాయని నివేదిక అంచనా వేసింది. గతంలోల 2014, 2019 ఎన్నికల సమయాల్లో ఇళ్ల విక్రయాలు గణనీయంగా పెరిగాయని నివేదిక పేర్కొంది. 2014లో మొదటి ఏడు నగరాలో అమ్మకాలు దాదాపు 3.45లక్షల యూనిట్లకు చేరుకోగా, కొత్త లాంచ్‌లు దాదాపు 5.45 లక్షల యూనిట్లకు చేరుకున్నాయి. అదేవిధంగా 2019లో ఇళ్ల విక్రయాలు దాదాపు 2.61 లక్షల యూనిట్లకు పెరగ్గా, కొత్త లాంచ్‌లు 2.37 లక్షల యూనిట్లకు పెరిగాయి. అలాగే 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో ఇళ్ల విక్రయాలు పెరుగుతాయని అనరాక్ పేర్కొంది. ప్రస్తుతం ఐఎంఎఫ్ వంటి అంతర్జాతీయ సంస్థలు రాబోయే కొన్ని సంవత్సరాల్లో భారత్ బలమైన జిడిపి వృద్ధిని సాధిస్తుందని పేర్కొనడం, ద్రవ్యోల్బణం కూడా బాగా నియంత్రణలో ఉండడంతో ఇళ్ల కొనుగోలుదారుల్లో ఆర్థిక ఆశావాదం, విశ్వాసాన్ని పెంచిందని నివేదిక తెలిపింది. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల ప్రకారం, 2024లో అన్ని సంకేతాలు రెసిడెన్షియల్ మార్కెట్‌కు అనుకూలంగా ఉన్నాయని, ఈ సంవత్సరం ఇళ్ల విక్రయాలు, కొత్త లాంచ్‌లలో మరో గరిష్టస్థాయిని సృష్టించగలదని అనరాక్ గ్రూప్ తెలిపింది.

## 8 నెలల గరిష్టానికి తయారీ రంగం

**న్యూఢిల్లీ, మార్చి 21:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మార్చిలో భారత వ్యాపార కార్యకలాపాలు ఎనిమిది నెలల గరిష్టానికి చేరాయి. ఆర్థికవ్యవస్థ వృద్ధి అత్యంత వేగంగా ఉండడమే దీనికి కారణం. ఎస్అండ్‌పి గ్లోబల్ ఆధ్వర్యంలో రూపొందించిన హెచ్‌ఎస్‌బిసి ఫ్లాష్ ఇండియా కాంపోజిట్ పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ (పిఎంఐ) ఫిబ్రవరిలో 60.6 పాయింట్ల నుంచి ప్రస్తుతం 61.3 పాయింట్లకు పెరిగింది. దేశంలో దాదాపు మూడున్నరేళ్లలోనే బలమైన తయారీ కారణంగా పిఎంఐ సూచి అత్యంత సానుకూలంగా ఉందని హెచ్‌ఎస్‌బిసి చీఫ్ ఇండియా ఎకనమిస్ట్ ప్రంజుల్ భండారి చెప్పారు. సంస్థలకు కొత్త ఆర్డర్లు మునుపటి నెలల కంటే చాలా ఎక్కువగా ఉన్నాయి. దేశీయంగానే కాకుండా ఎగుమతి ఆర్డర్లు రెండూ అధికంగానే ఉన్నాయని ప్రంజుల్ తెలిపారు. కొత్త ఆర్డర్లలో ప్రధానంగా ఫ్యాక్టరీ వస్తువులకు డిమాండ్ ఎక్కువగా ఉంది.



## 5జి డేటా వినియోగం ఎక్కువే..

**ముంబై, మార్చి 21:** భారత్‌లో5జి వినియోగదారులు భారీగా డేటాను వాడేస్తున్నారని ప్రముఖ టెలికం గేర్ తయారీ కంపెనీ నోకియా తన నివేదికలో వెల్లడించింది. 2022 అక్టోబర్‌లో దేశీయంగా 5జి నెట్‌వర్క్ సేవలు ప్రారంభమయ్యాయి. అప్పటి నుంచి 4జి వినియోగదారులతో పోలిస్తే 5జి సబ్‌స్క్రైబర్లు 3.6 రెట్లు ఎక్కువ మొబైల్‌డేటాను వినియోగిస్తున్నారు. 'మొబైల్ బ్రాడ్‌బ్యాండ్ ఇండెక్స్' పేరుతో నోకియా విడుదల చేసిన నివేదికప్రకారం, 2023లో మొత్తండేటా ట్రాఫిక్‌లో 15శాతం 5జిదే కావడం విశేషం. 'గడచిన ఐదేళ్ల కాలంలో వినియోగదారులు యేడాదికి 26శాతం వృద్ధితో నెలకు 17.4 ఎక్సాబైట్‌ల డేటాను వినియోగిస్తున్నారు. ఇది ప్రపంచంలోనే అత్యధిక డేటా వినియోగంలో ఒకటి. సగటున ఒక వ్యక్తి నెలకు 24జిబిల డేటాను వాడుతున్నాడు. ఇది భారత్‌లో డేటా వినియోగం అత్యధికంగా ఉందని సూచిస్తోందని' నోకియా ఇండియా, మార్కెటింగ్, కార్పొరేట్ వ్యవహారాలశాఖ వెల్లడించింది. దేశంలో 5జి ట్రాఫిక్ ఉన్న టెలికం సర్కిళ్లలో అధిక భాగం మెట్రో నగరాలదే. మొత్తం మొబైల్‌డేటా ట్రాఫిక్‌లో 20శాతం వీటిదేనని నివేదిక తెలిపింది. భవిష్యత్తులో 5జిలభ్యత, పనితీరు, పరికరాల ధరలుతగ్గడం, కొత్త డేటాఆధారిత యాప్‌లు, సేవలతో 5జివృద్ధి మరింతవేగవంతం కానుంది.

## ఆదివారం కూడా పనిచేయనున్న బ్యాంకులు!

**న్యూఢిల్లీ, మార్చి 21:** బ్యాంకు ఖాతాదారులకు గుడ్‌న్యూస్. బ్యాంకులకు ఆదివారం సెలవు అని అందరికీ తెలుసు. ప్రతి నెల ఆదివారం, రెండో శనివారం బ్యాంకులకు సెలవు దినాలు. అందువల్ల ఏవైనా ముఖ్యమైన పనులు ఉంటే వర్కింగ్ డేస్‌లో కంప్లీట్ చేసుకుంటారు. కానీ ఈ నెలలో ఆదివారం కూడా బ్యాంకులు పనిచేయనున్నాయి. ఈ యేడాది మార్చి 31 ఆదివారం కానుంది. దీంతో ఈ మేరకు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రకటన విడుదల చేసింది. మార్చి 31 ఆదివారం ప్రభుత్వం రంగ బ్యాంకులన్నీ యథావిధిగా సేవలు అందిస్తాయని ప్రకటించింది. అయితే ఈ యేడాది ఫైనాన్షియల్ ఇయర్ ముగింపు రోజు ఆదివారం కావడంతో ఆర్‌బిఐ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. సాధారణంగా మార్చి 31న ఫైనాన్షియల్ ఇయర్ ముగిసిన తర్వాత ఏప్రిల్ 1న బ్యాంకులకు సెలవుగా పరిగణిస్తారు. బ్యాంకు దస్త్రాల అడిటింగ్ కోసం ఏప్రిల్ 1న లావాదేవీలు నిర్వహించరు. కాబట్టి సెలవు దినమైనా ఆదివారం రోజున దేశవ్యాప్తంగా ప్రభుత్వ లావాదేవీలు నిర్వహించే బ్యాంకుల శాఖలు యధావిధిగా పనిచేయాలని ఆర్‌బిఐ సూచించింది. 2023-24 ఆర్థిక సంవత్సరం ముగింపు సందర్భంగా ప్రభుత్వ లావాదేవీలను, ఖాతాల్లోకి నగదు చెల్లింపులు, జమలను యధావిధిగా కొనసాగించాలని తెలిపింది. ఆర్‌బిఐ ఆదేశాలతో తెలుగు రాష్ట్రాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులు ఆదివారం యధావిధిగా పనిచేయనున్నాయి.




## క్రెడిట్ కార్డులకు కొత్త రూల్స్

**ముంబై, మార్చి 21:** కొత్త ఆర్థిక సంవత్సరంలో క్రెడిట్ కార్డు విషయంలో కొన్ని మార్పులు రాబోతున్నాయి. ఎస్‌బిఐ, ఐసిఐసిఐ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, ఎస్ బ్యాంకు వంటి ప్రధాన బ్యాంకులు లాంజ్ యాక్సెస్, రివార్డ్ పాయింట్ల విషయంలో కీలక మార్పులు తీసుకొస్తున్నాయి. ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంకు ఎస్‌బిఐ క్రెడిట్‌కార్డు రివార్డ్‌పాయింట్ల విధానాల్లో మార్పు చేసింది. ఇప్పటివరకు అద్దె చెల్లింపులపై రివార్డ్ పాయింట్లను అందిస్తున్న బ్యాంకు, ఇకపై ఆ తరహా రివార్డులను నిలిపివేయనుంది. ఏప్రిల్ 1 నుంచి ఈ నిబంధనలు వర్తించనున్నాయి. ఎస్‌బిఐ అందిస్తున్న ఎస్‌బిఐ కార్డ్ ఎలైట్, సింప్లీ క్లిక్ ఎస్‌బిఐ కార్డులు వినియోగిస్తున్న వారిపై ఈ ప్రభావం ఉండనుంది. కాంప్లిమెంటరీ ఎయిర్‌పోర్ట్ లాంజ్ యాక్సెస్ విషయంలో నిబంధనల్ని ఐసిఐసిఐ బ్యాంకు సవరించింది. రానున్న త్రైమాసికంలో ఈ సదుపాయం పొందాలంటే మునుపటి త్రైమాసికంలో కార్డ్ ద్వారా కనీసం రూ.35వేలు ఖర్చు చేయాల్సి ఉంటుంది. కోరల్ క్రెడిట్ కార్డు, మేక్ మై ట్రిప్ ఐసిఐసిఐ బ్యాంకు ప్లాటినం క్రెడిట్ కార్డు సహా వివిధ రకాల కార్డులకు ఈ నిబంధనలు వర్తిస్తాయి. ఐసిఐసిఐబ్యాంకు తరహానే ఎస్‌బ్యాంకు కూడా లాంచ్ యాక్సెస్‌లో నిబంధనల్ని సవరిం చింది. ఏప్రిల్1 నుంచి ఏ త్రైమాసింలో లాంజ్ సదుపాయం పొందాలన్నా అంతకు మునుపటి త్రైమాసికంలో కార్డ్ ద్వారా కనీసం రూ.10వేలు వెచ్చించాల్సి ఉంటుందని పేర్కొంది. ప్రైవేట్ రంగ యాక్సిస్ బ్యాంకు అందిస్తున్న మాగ్నస్ క్రెడిట్‌కార్డ్‌పై రివార్డ్‌పాయింట్లు, లాంజ్‌యాక్సెస్ తో పాటు వార్షిక రుసుముల్లో కీలక మార్పుల్ని తీసుకొచ్చింది. బీమా, గోల్డ్, ఇంధనం కోసం క్రెడిట్ కార్డ్ ద్వారా జరిపే చెల్లింపులపై ఇక నుంచి ఎలాంటి రివార్డ్ పాయింట్లూ ఇవ్వబోమని స్పష్టంచేసింది. ఎయిర్‌పోర్ట్ లాంజ్ యాక్సెస్ పొందాలంటే మూడు నెలల్లో కనీసం రూ.50 వేలు ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఒక కేలండర్ ఇయర్ దేశీయ, అంతర్జాతీయలాంజ్‌ల్లోకి కాంప్లిమెంటరీ గెస్ట్ సందర్శనల సంఖ్యను కూడా యేడాదికి 8 నుంచి 4కు తగ్గించనుంది. ఏప్రిల్ 20నుంచి ఈకొత్త మార్పులుఅమల్లోకి వస్తాయి.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.